

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక



17వ వసంతంలోకి దిగ్విజయంగా..

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 282 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, జనవరి, 16, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## సముద్రపు పొదిలో అత్యాధునిక

# యుద్ధనౌకలు

### జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ!

తెలంగాణ పత్రిక బ్యూరో,జనవరి 15 ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో భారత్ అగ్రగామి కావాలన్న లక్ష్యసాధన దిశగా మరో ముందడుగు పడింది. భారత నావికా దళం మరింత బలాన్ని పుంజుకుంది. నేవీ అమ్ముల పొదిలోకి అధునాతన యుద్ధనౌకలు చేరాయి.ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్షీర్ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ముంబైలోని నేవల్ డాక్యార్డ్లో ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, ఐఎన్ఎస్ వాఘ్ షీర్ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం నేవీ ముంబయి లోని ఖర్ఘర్లోని రాధా మదన్ మోహన్జీ ఆలయాన్ని ఇస్కాన్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు.ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధనౌకల్లో ఐఎన్ఎస్ సూరత్ ఒకటి. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద ఈ యుద్ధనౌకను అభివృద్ధి చేశారు.ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈయుద్ధనౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయ ని నేవీ తెలిపింది. నెట్వర్క్ సెంట్రిక్ సామ ర్థ్యం దీని సొంతం. ఐఎన్ఎస్ నీలగిరి పి17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేశారు. ఐఎన్ఎస్ వాఘ్షీర్ పి75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో ఈ యుద్ధనౌకను అభివృద్ధి చేశారు.భారత నౌకా దళం శక్తిని బలోపేతం చేయడానికి మూడు గొప్ప శక్తులు సిద్ధం అయ్యాయి. ఇది భారతదేశ సముద్ర సరిహద్దును అభేద్యంగా చేస్తుంది. కొత్త సంవత్సరం ప్రారంభం భారత నౌకాదళానికి చారిత్రక ఘట్టాన్ని తీసుకొచ్చింది. ముంబైలోని నేవల్ డాక్ యార్డ్లో ప్రధాని మోదీ ఈ మూడు అత్యాధునాతన యుద్ధనౌకలు భారత నావికాదళానికి అందజేశారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, భారతదేశం మొత్తం ప్రపంచంలో ముఖ్యంగా గ్లోబల్ సౌత్లో నమ్మక మైన, బాధ్యతాయుతమైన భాగస్వామిగా గుర్తింపు పొందిందని అన్నారు. భారతదేశం విస్తరణ స్ఫూర్తితో పనిచేయదు, భారతదేశం అభివృద్ధి స్ఫూర్తితో పనిచేస్తుందని స్పష్టం చేశారు. మూడు ప్రముఖ నౌకాదళ యుద్ధ నౌకలు భారత దేశంలోనే నిర్మించబడటం గర్వించదగ్గ విషయమన్న ప్రధాని మోదీ,నేటి భారత్ ప్రపంచంలోనే ప్రధాన సముద్ర శక్తిగా ఎదుగుతోందన్నారు. డిస్ట్రాయర్, ఫ్రిగేట్, జలాంతర్గామి కలిసి పని చేయడం ఇదే తొలిసారి అని ప్రధాని మోదీ అన్నారు. ఈ మూడూ మేడ్ ఇన్ ఇండియా కావడం గర్వించదగ్గ విషయం.అతిపెద్ద విషయం ఏమిటంటే, ఈ ఫ్రంట్లైన్ ప్లాట్ ఫారమ్లు,మేడ్-ఇన్-ఇండియా ఉత్పత్తులు,కాబట్టి, ఇండియన్ నేవీ,ఇంజనీర్లు, సిబ్బంది మొత్తం దేశాన్ని అభినందించారు ప్రధాని మోదీ.






### తెలంగాణ హైకోర్టుకు

## నలుగురు కొత్త జడ్జిలు

తెలంగాణ పత్రిక బ్యూరో( జనవరి15):
తెలంగాణ హైకోర్టుకు నలు గురు కొత్త న్యాయమూర్తులను నియమి స్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం ప్రకటన విడుదలచేసింది.సీనియర్ న్యాయ వాదులైన జస్టిస్ రేణుక యర, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి,జస్టిస్ మధుసూదన్ రావును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నియమించారు. కొత్తగా నియామకమైన జడ్జిలను పేర్లను ఇటీవల సుప్రీంకోర్టు కొలిజియం సిఫార్సు చేయగా,రాష్ట్రపతి ఆమో ద ముద్రవేశారు. తెలంగాణ హైకోర్టుకు కొత్త జడ్జిల నియమిం చేందుకు సుప్రీంకోర్టు కొలీజియం జనవరి 11న సమావేశంలో ఈ నలుగురి పేర్లను ఫైనల్ చేసింది. అనంతరం కొలీజియం రాష్ట్రపతి సిఫార్సు చేసినట్లు ప్రకటనలో తెలిపింది. తెలంగాణ హైకోర్టు కొత్త న్యాయమూర్తులుగా నియామకం పట్ల,పలువురు జడ్జీలకు శుభాకాంక్షలు తెలిపారు.



## కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం

### కుటుంబ సమేతంగా వచ్చిన రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,జనవరి15 :
ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా హాజరయ్యారు. గురు, శుక్రవారం రెండ్రోజులపాటు ఢిల్లీలోనే ఉంటారు. అనంతరం విదేశీ పర్యటనకు బయలుదేరి వెళతారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలపై వారితో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే పలువురు కేంద్ర మంత్రులను సీఎం కలవనున్నారు.

### 'మహా కుంభమేళా'కు

# పోటెత్తుతున్న భక్తులు

## ప్రయాగ్రాజ్ కుంభమేళాలో.. సందడే సందడి

**పుణ్యస్నానాల కోసం భారీగా తరలివస్తున్న భక్తులు - ఒక్కరోజే మూడున్నర కోట్ల మంది పుణ్యస్నానాలు**



ప్రయాగ్రాజ్,జనవరి15 :
ఉత్తర్ప్రదేశ్లోని ప్రయాగ్రాజ్ వేదికగా ప్రారం భమైన 'మహా కుంభమే ళా' కు భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంతో భక్తులు భారీగా తరలిచ్చారు. మకర సంక్రాంతి పురస్కరించుకుని వివిధ అఖాడాల నుంచి వేలాదిగా వచ్చిన సాధువులు తొలి పుణ్య స్నానాలు ఆచరించారు. తెల్లవారుజా మునే 3 గంటల సమయంలో బ్రహ్మ ముహూర్తంలో పుణ్యస్నానాలు ప్రారంభమయ్యాయి. నేడు ఒక్కరోజే దాదాపు 3.5 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమా నికి తరలివచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళా సమయంలో పుణ్యస్నానాలకు ప్రత్యేక స్థానముంది. పెద్ద సంఖ్యలో వివిధ అఖాడాల నుంచి సాధువులు తరలి వచ్చి సామూహిక స్నానాలుఆచరిస్తారు. కేవలం కుంభమేళా సమయంలోనే వారు దర్శనమిస్తారు. ఈక్రమంలోనే మంగళవారం ఒంటినిండా భస్మాన్ని పూసుకుని ఈటెలు, త్రిశూలాలు చేతపట్టుకుని డమరుక నాదాల నడుమ వేలవంది నాగ సాధువులు ఊరేగింపుగా పుణ్యస్నానాలకు తరలివచ్చారు. తొలుత పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శంభు పంచాయతీ అటల్ అఖాడాకు చెందిన సాధువులు స్నానమాచరించారు.



### కెటిఆర్కు సుప్రీంలో

# చుక్కెదురు

**క్వాష్ పిటిషన్ను కొట్టేసిన ధర్మాసనం**
**మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి**



న్యూఢిల్లీ,జనవరి15:
మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్కు సుప్రీంకోర్టులో చుక్కెదు రైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖ లు చేసిన పిటిషన్ను సర్వోన్నత న్యా యస్థానం కొట్టివేసింది. ఈ విష యంలో తాము జోక్యం చేసుకోలేమ ని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెల ంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది.దీంతో ఈ నెల8న ఆయన స ర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిం చారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వ్లగ్గ÷ ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూ డా ఖాయమని అంటున్నారు.



## దుర్గం చెరువుకు 4 నెలల్లో శాశ్వత పరిష్కారం

హైదరాబాద్, జనవరి 15(తెలంగాణ పత్రిక):
దుర్గం చెరువు ఎఫ్టీఎల్ విషయంలో వివాదాలకు ఆస్కారం లేకుండా 4 నెలల్లో శాశ్వత పరిష్కారం చూపు తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.
అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. హైడ్రా కార్యాలయంలో దుర్గం చెరువు పరిసరవాసులతో ఆయన సమావేశమయ్యారు. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ విషయంలో వివా దాలకు ఆస్కారం లేకుండా చూస్తా మన్నారు. ఎఫ్టీఎల్ నిర్ధారణలో సంబంధిత ప్రభుత్వ శాఖలతో పాటు.. ఐఐటీ, బిట్స్పిలానీ, జేఎన్టీ యూ వంటి విద్యా సంస్థల ఇంజినీ ర్లను కూడా భాగస్వామ్యం చేస్తామని తెలిపారు.

### రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ గూడ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో...

# తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

సిరిసిల్ల జనవరి 15 (తెలంగాణ పత్రిక) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్తో తెలంగాణ పత్రిక సిరిసిల్ల జిల్లా సిబ్బంది బుధవారం క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పత్రిక ప్రేక్షకులకు వారధిగా ప్రభుత్వ వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ గూడ రమేష్ రెడ్డి,ఆర్ సి రిపోర్టర్ వేములవాడ రేగురి లక్ష్మణ్,సిరిసిల్ల



ఆర్ సి రిపోర్టర్ తుపాకుల సంతోష్,బోయిన్పల్లి మండల్ రిపోర్టర్ మహేష్,చందుర్తి రిపోర్టర్ కార్తీక్ ముదిరాజ్,గంభీరావుపేట మండల రిపోర్టర్ సిరిపురం అంజయ్య , కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సురేందర్, గంగాధర్ మండల రిపోర్టర్ రంజిత్,తంగాలపల్లి రిపోర్టర్ శ్రీనాథ్,చిన్నకోడూరు మండల్ రిపోర్టర్ స్వామి ముదిరాజ్, సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 బస్తీ దవాఖానాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాలోని ఖానాపూర్, నాగారం బస్తీదావాఖానా లను బుధవారం జిల్లా వైద్యాధిక శాఖ అధికారిని రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని , ఇతర వైద్యసేవలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ ప్రతి ఆశ కార్యకర్త డ్యూ లిస్టును మెయింటైన్ చేస్తూ ఒకరోజు ముందే టీకాలు ఎవరికి ఇవ్వాలో వారిని బస్తీ దావా ఖానాలకు వచ్చేలా చూడాలన్నారు. వ్యాక్సిన్ క్యారియర్ ఐస్ బాక్సులో కూలింగ్ ఉండేలా చూడాలన్నారు. బస్తీ దావాఖా నాల్లో, ఆరోగ్య కేంద్రాల్లో శుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు. ముఖ్యంగా సమయపాలన పాటిస్తూ ,ప్రతిరోజు ఓపిని చూడాలని, లీవ్స్ రిజిస్టర్ మైంటైన్ చేస్తూ, లీవ్స్ ను డిప్యూటీ డిఎంహెచ్వోల అనుమతి తీసుకోవాలని, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు వారి స్థానంలో ఇతరులను వారికి బదులు నియమించాలని కోరారు. ఖానాపూర్ బస్తీ దావాఖానస్థానిక ముదక్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి, నాగారం బస్తీ దావాఖాన స్థానిక పట్టణా ఆరోగ్య కేంద్రం సీతారాం నగర్ కాలనీ నుండి సరిపడా మందులను తీసుకొవలన్నారు. రికార్డులు మెయింటైన్ చేయాలనీ, క్షేత్రస్థాయిలో గృహ సందర్శన చేసి వ్యాధిగ్రస్తులను బస్తీ దావాఖానాకు తరలించేలా , ఏఎన్ఎం, ఆశలు చూడాలని కోరారు. ఈ ఆకస్మిక తనిఖీలో డిఎంహెచ్ఓ తో పాటు వైద్యాధికారులు , ఏఎన్ఎం లు, ఆశలు పాల్గొన్నారు.

# పటాన్ చేరు మైత్రి గ్రౌండ్ లో యం.డి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కైట్ ఫెస్టివల్





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 15:సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో కైట్ ఫెస్టివల్ ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ ఏడాది కూడా ఫెస్టివల్ 5వ వార్షికోత్సవం సందర్భంగా. యం.డి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజల సమక్షంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయిగాయకుడు కాజిపల్లి భరత్. సమర్పణలో ఈ సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మరింత శోభాయమానం చేయడానికి ప్రముఖ జానపద గాయకులు(ఫోక్ సింగర్) నిర్మల రాథోడ్ మరియు ప్రసిద్ధ ఆర్టిస్ట్ బల్వీర్ సింగ్ వంటి ప్రముఖులు ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రజలు సమష్టిగా పాల్గొన్నారు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కైట్ ఫెస్టివల్‌లో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయిరంగురంగుల గాలిపటాల పోటీలు. తెలంగాణ జానపద కళా ప్రదర్శనలు. పిల్లలు, యువత కోసం ప్రత్యేక ఆటపాటలు. ఈ వేడుక యువతకు, చిన్నారులకు వినోదాన్ని, సంస్కృతి వారసత్వాన్ని గుర్తు చేసేలా రూపొందించబడ్డాయి అని అన్నారు. ఇంతగా ఆదరిస్తున్న ప్రజలకు పృధ్విరాజ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# అనారోగ్యంతో మృతి చెందిన వడ్డే కృష్ణయ్య

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో:కేశంపేట మండలంలోని లింగం ధన గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వడ్డే కృష్ణయ్య మృతి చెందారు.

ఈ విషయంలో స్థానిక నాయకులతో సమాచారం తెలుసుకొని,కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండేల రాజేందర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా, తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి,5000రూపాయలు,బండేల రాజేందర్ రెడ్డి పటిష్టమైన మానవతా సేవగా, 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండేల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "మృతుని కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ తరపున మద్దతు ఉంటుంది. మనమందరం ఈ సమయంలో వారి పక్కన ఉండి, వారికి ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాము."ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు కూడా పాల్గొని మృతుని కుటుంబానికి ఆత్మీయంగా సహాయం అందించారు. మండల ఎస్ సి సెల్ అధ్యక్షుడు భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలయ్య, సీనియర్ నాయకులు బలరాం,పురుషోత్తం నాగిళ్ళ నర్సింలు, గొడుగు రాములు, కొళ గుమ్మడయ్యా,కానుగుల వెంకటయ్య, సప్పిడి చంద్రయ్య,ఎన్ రామకృష్ణ, గండికోట,యాదయ్య,చిన్న నర్సింలు, గండికోట రవి,శివ,నాగిళ్ళ యాదయ్య, శ్రీశైలం, డి రామకృష్ణ, సాయిబాబా, జి యాదయ్య, శివశంకర్,

# శివదీక్షలు అత్యంత పవిత్రమైనవి శివదీక్షలు స్వీకరించండి, శివానుగ్రహం పొందండి

## గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ కమ్మరిభూపాలాచారి



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో షాద్నగర్ నియోజకవర్గంలోని కుందుర్గు మండలంలో వచ్చేనెల జరగబోయే శివదీక్షల గురించి 17వ తేదీన శివదీక్షలు ప్రారంభం కానున్నాయని గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ కమ్మరిభూపాలాచారి తెలియజేశారు. శివదీక్షలు భక్తుల ఆధ్యాత్మిక ప్రయాణంలో ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంటాయని,శివుడు భక్తుల కోర్కెలను తీర్చి, వారికి మోక్షం ప్రసాదిస్తారని ఆయన వివరించారు. శివదీక్షలు స్వీకరించే వారు పాటించాల్సిన నియమాలు:గోధుమ వర్ణం వస్త్రాలు ధరించాలి. రుద్రాక్ష మాల, విభూతి, మరియు చందనం విధిగా ధరించాలి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం త్రికాల స్నానం ఆచరించాలి. నేలపై పరుండుట. వంటిపూట భోజనం చేయుట. ఓం నమః శివాయ అనే శివపంచాక్షరి మంత్రాన్ని ప్రతిరోజూ జపించాలి. దీక్షలు 41 రోజులపాటు (మండలం) కొనసాగాలి. మహాశివరాత్రి పర్వదినాన, శ్రీశైలం శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి వారి పాగా అలంకార దర్శనం అనంతరం దీక్షలు విరమించాలి. శివదీక్షలు స్వీకరించడం ద్వారా శివుడి కృపను పొందడమే కాకుండా, భక్తుల ఆధ్యాత్మిక శ్రేయస్సు సాధ్యమవుతుందని గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ కమ్మరిభూపాలాచారి తెలియజేశారు. "శివదీక్షల ద్వారా భక్తులు తమ మనసు, శరీరాన్ని శివునికి అర్పించి పుణ్యం పొందుతారు" అని ఆయన పేర్కొన్నారు.

# భీంగల్ సిఐ,ఎస్ఐ లపై వేటుకు రంగం సిద్ధం?

## అవినీతి, అక్రమాలపై ఉన్నతాధికారుల విచారణ పూర్తి

## మల్టీ జోన్ 1 ఐజీకి అందిన విచారణ నివేదిక




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 అవినీతి అక్రమాల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ సీఐ,ఎస్ఐపై వేటుకు రంగం సిద్ధమైంది. తాత్కాలికంగా భీంగల్ సిఐ నవీన్ ను ఐజీ ఆఫీస్ కు అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. భీమ్ గల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన వరుస సంఘటనల నేపథ్యంలో భీమ్ గల్ సీ.ఐ పై ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. భార్య, భర్తల అదనపు కట్నం కేసులో బాధితుడి సెల్ఫీ వీడియో విడుదల, ఇద్దరు భార్యలు ఉన్న ఓ నాయకుడు తనపై తన కొడుకు, అల్లుడు దాడికి సీ. ఐ స్వయంగా డబ్బులు తీసుకొని ఉసిగొలిపారన్న ఆరోపణల నేపథ్యం జరిగిన సంఘటన గత కొన్ని రోజులుగా వరుస కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధూ శర్మ సమగ్ర విచారణ జరిపించారు. ఇం దులో భాగంగా ముం దుగా భీంగల్ సీ. ఐ నవీన్ ను ఐ జీ ఆఫీస్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వు లను జారీ చేశారు. సంబందిత విచారణ నివేధికను మల్టీ జోన్ 1 ఐజీకి అందజేశారు.. నివేదిక ఆధారంగా భీంగల్ సీ ఐ నవీన్ పై శాఖ పరమైన చర్యలు చేపట్టారు. దీంతోపాటు అవినీతి ఆరోపణలు ఎదుర్కొం టున్న ఎస్సై మహేష్ పై న విచారణ పూర్తిచేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిసింది. ఈ నివేదిక ఆధారంగా ఎస్సై పై కూడా వేటు వేయడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# ఒక మతిస్థిమితం లేని మహిళపై సామూహిక అత్యాచార కేసును ఛేదించిన పోలీసులు

## సీసీ కెమెరాల ద్వారా ముగ్గురు నిందితులను అరెస్టు

## మీడియా సమావేశంలో వెల్లడించిన సిఐ వెంకట్ రాజ్ గౌడ్



వెల్దుర్తి మండలం జనవరి15 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ వద్ద ఒక మహిళపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సిఐ వెంకట్రాజ గౌడ్ తెలిపారు.. చేగుంట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక కేసు విషయంలో సీసీ కెమెరాలు పరిశీలించగా అందులో అత్యాచారం ఘటన వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఈనెల 8వ తేదీ తెల్లవారుజామున ముగ్గురు నిందితులు చేగుంట నుండి ఒక వ్యాన్లో కోళ్లు తీసుకొని వివిధ ప్రాంతాలలో తరలించి తిరిగి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో రోడ్డుపక్కన కనిపించిన గుర్తుతెలియని మతిస్థిమితం లేని ఒక మహిళపై సామూహిక అత్యాచారం చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు రికార్డు అయినా దృశ్యాల ఆధారంగా సయ్యద్ అఫ్రోజ్, బసవరాజ్, బీహార్ కు చెందిన మహమ్మద్ సాహిల్ అనే నిందితులను ఈరోజు ఉదయం చేగుంటలో పట్టుకుని రిమాండ్ తరలిస్తున్నట్లు సిఐ వెంకటరాజా గౌడ్ తెలిపారు

# వీరశైవ లింగాయత్ అందరూ బసవేశ్వరుడు చూపిన బాటలో నడుచుకోవాలి

## వీరశైవ లింగాయత్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బిజిలిపురం చిన్న వీరప్ప



తెలంగాణ పత్రిక:రేగోడు: వీరశైవ లింగాయత్ లందరూ బసవేశ్వరుని బాట లో నడుచుకోవాలని వీరశైవ లింగాయత్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బిజిలిపురం చిన్న వీరప్ప అన్నారు. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా రేగోడు గ్రామ వీరశైవ లింగాయతులు రేగోడు లోని బసవేశ్వర విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా పూజలు పూజలు నిర్వహించి జెండా ను ఆవిష్కరించారు .వీరశైవ లింగాయతులు పెద్దిరప్ప సంగప్ప, రాచోటి సుభాష్, కోట సంగప్ప, గోపాన్ పల్లి శంకరప్ప, దుద్యాల మల్లికార్జున్, దుద్యాల హనుమంతు, దుద్యాల శివకుమార్, తూర్పు మానేయ్య, సంతోష్ కుమార్, బిజిలిపురం చంద్రమోహన్, సిద్ధప్ప , ఆదర్శ్ కుమార్, వంశీ, దుద్యాల వినయ్ కుమార్, పట్లోళ్ల సతీష్, అంజన్న, బిజిలి పురం శివకుమార్, అశోక్, గోపనపల్లి బసవరాజ్ , అంజప్ప, వడగామా శ్రీకాంత్, మల్లికార్జున్, తిర్లాపురం బసవరాజ్, ఎక్కిల్లి శ్రీకాంత్, పెద్దిరప్ప సంగమేశ్వర్, శేఖర్, సర్దిని వీరన్న, ఆంజనేయులు, సిద్ధులు స్వామి, శివకుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు ముగ్గుల పోటీ నిర్వహించిన సీతానగరం గ్రామ యువకులు



తెలంగాణ పత్రిక:జనవరి 14: ఆళ్లపల్లి మండలం: మండల పరిధిలోని రాఘవపురం గ్రామపంచాయతీ సీతానగరం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి గుండాల ఉమ్మడి మండలాల డిసిసిబి చైర్మన్ గొగ్గల రామయ్య మాట్లాడుతూ గ్రామంలో యువకులు ప్రతి పండుగని ముందుండి నడుపుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు గ్రామంలోని మహిళలు అత్యధికంగా వచ్చి ముగ్గుల పోటీలో పాల్గొని సంబరాలు చేసుకున్నందుకు అభినందించారు మండలంలోని చిన్న గ్రామమైన సనాతన ధర్మాలని ముందుండి నడుపుతున్న ఇప్పటి తరం యువకులు సహకారాన్ని అందించడంలో ముందు ఉంటున్నారని తెలిపారు ముఖ్య అతిథిగా వచ్చిన ఆళ్లపల్లి రైస్ మిల్లు ఓనర్ పాయం వెంకటరత్నం గొప్ప మనసుతో ముగ్గుల పోటీల్లో పాల్గొని గెలిచిన మహిళలకి ప్రథమ బహుమతి గోగ్గల సుమతి,రెండవ బహుమతి కల్తీ మౌనిక,కు బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు మూడో బహుమతి మహిళ సాగబోయిన వినీత,కు డి సి సి బి చైర్మన్ గోగ్గల రామయ్య చేతుల మీదగా అందించారని గోగ్గల వినోద్,తెలిపారు సీతానగరం గ్రామ యువకులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందించి ఆదర్శంగా నిలిచి గ్రామంలోని ప్రజల అభిమానాలని చూద కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, జి రంజిత్, ఎం వీరస్వామి, జి పవన్, కే రవి, జి నరేష్ మహిళలు ప్రజలు యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సోమారం గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేత

## ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి





పాలకుర్తి/తొర్రూరు:(తెలంగాణ పత్రిక) :తొర్రూర్ మండలంలోని సోమారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. గ్రామస్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి



పండుగ ఉత్సాహం ఈ పోటీల ద్వారా సంక్రాంతి పండుగ ప్రత్యేకతను అందరికి చేరువ చేయడం జరిగిందని, ఇది మన సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. ముత్యాల ముగ్గులు మన సంప్రదాయానికి అద్దం పట్టే కళారూపమని, మహిళల సృజనాత్మకతను చాటిచెప్పే మార్గమని అన్నారు.

ఈ పోటీల ద్వారా మహిళలకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి వేదిక కల్పించబడిందని అభినందించారు. గ్రామస్తుల కలిసికట్టుగా పనిచేసి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ప్రజల మధ్య అనుబంధాన్ని పెంచుతుందని, గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. విజేతల ప్రతిభను ప్రశంసించి, వారు మరింతగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,బహుమతుల దాత కాంట్రాక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు సహదేవ్,మాజీ సర్పంచ్ తవడపెల్లి సంపత్,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మునిగేటి గిరిధర్,మరియు మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జిడిపి-జాతీయత

ఉదారవాదులు' ఎప్పుడూ'జాతీయతను వ్యతిరేకిస్తూ ఉంటారు. జాతీయత అనేది ఏకరూప భావన అని, తక్కిన దేశాల పట్ల ఎప్పుడూ శత్రుపూరిత ధోరణితో ఉంటుందని, వారితో సర్దుబాటు చేసుకోడానికి సంసిద్ధత వ్యక్తం చేయదని, వాటితో ఎప్పుడూ తగువులు పడే వైఖరినే అనుసరిస్తుందని ఉదారవాదులు భావిస్తారు. ఐతే ఈ దృక్పథం పూర్తిగా తప్పు. యూరప్ ఖండంలో 17వ శతాబ్దంలో కుదుర్చుకున్న వెస్ట్ ఫాలియన్ శాంతి ఒప్పందాల అనంతర కాలంలో తలెత్తిన జాతీయతా వాదం వేరు. మూడవ ప్రపంచ దేశాల్లో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తలెత్తిన జాతీయతా వాదం వేరు. యూరోపియన్ జాతీయతా వాదం నుండి నేరుగా పుట్టినది హిట్లర్ వాదం. దానికి పూర్తి విరుద్ధమైనదిగా ఉండే జాతీయతా వాదానికి ఉదాహరణ హొచిమిన్ జాతీయతా వాదం. 17వ శతాబ్దపు యూరోపియన్ జాతీయతా వాదానికి, 20వ శతాబ్దంలో మూడవ ప్రపంచ దేశాలలో తలెత్తిన జాతీయతావాదానికి కనీసం మూడు విషయాల్లో తేడా ఉంది. మొదటిది: యూరోపియన్ జాతీయతా వాదం ఆ దేశంలో ఒక అంతర్గత 'శత్రువు' మీద ఎక్కుపెడుతుంది. ఉత్తర యూరప్‌లో కేథలిక్కులను, దక్షిణ యూరప్‌లో ప్రొటెస్టెంట్లను, అన్ని దేశాల్లోనూ యూదులను శత్రువులుగా పరిగణించారు. దానికి పూర్తి భిన్నంగా మూడవ ప్రపంచ దేశాలలోని జాతీయతావాదం తమ తమ దేశ ప్రజలందరినీ ఐక్యపరిచే వైఖరితో ఉంటుంది. సామ్రాజ్యవాద శక్తుల బలం చాలా ఎక్కువ. అటువంటి శత్రువును ఎదుర్కోవాలంటే ఈ విధమైన వైఖరి తీసుకోవడం తప్పనిసరి. రెండవది: యూరోపియన్ జాతీయతావాదం దేశాన్ని ప్రజలకన్నా గొప్పగా పరిగణిస్తుంది. ఆ దేశం కోసం ప్రజలందరూ త్యాగాలు చేయవలసిందే. అదే మూడవ ప్రపంచపు జాతీయతావాదం ఏళ్ళ తరబడి సామ్రాజ్య వాదుల అణచివేతలో నలిగిపోతున్న ప్రజలం దరికీ సేవ చేయడం కోసమే దేశం అన్న వైఖరితో ఉంటుంది. మూడవది: యూరోపియన్ జాతీయతావాదం మొదటి నుంచీ సామ్రాజ్యవాద స్వభావంతో ఉంది. వెస్ట్ ఫాలియన్ శాంతి ఒప్పందం జరిగిన కొద్ది మాసాలకే ఆలివర్ క్రాంవెల్ ఐర్లండ్‌ను ఆక్రమించాడు. యూరోపియన్ దేశాలు అన్నీ తర్వాత కాలంలో అనుసరించిన ఇదే వైఖరికి శ్రీకారం చుట్టాడు. జాతీయతా భావాన్ని ప్రేరేపించి ఆ ప్రాతిపదికన తక్కిన దేశాలను ఆక్రమించుకోవడం ఇక్కడ కనిపిస్తుంది. అదే మూడవ ప్రపంచ దేశాల జాతీయతావా దాన్ని చూస్తే అది కూడా ఒకానొక భౌగోళిక పరిధిలోనే వ్యవహరించినప్పటికీ, తక్కిన మూడవ ప్రపంచ దేశాలతో సౌహార్ద్ర సంబంధాలను పెంపొందించు కోడానికి ప్రయత్నించింది. ఆ దేశాలన్నీ సామ్రాజ్యవాద పెత్తనాన్ని ఎదిరించే పోరాటంలో నిమగ్నమై వుండడమే ఇందుకు కారణం. ఇక అమూర్తమైన ఆదర్శ భావనగా 'జాతి' (లేదా దేశం) అనే దానిని ముందుకు తెచ్చి దానికి దైవత్వాన్ని ఆపాదించి అది ప్రజలకన్నా గొప్పదని చిత్రించడం యూరోపియన్ జాతీయతా వాదపు లక్షణం. దానిని మూడవ ప్రపంచ దేశాల జాతీయతా భావం పూర్తిగా భిన్నం. ఇక్కడ జాతీయత అనేది అమూర్తమైనదేమీ కాదు. అది ప్రజల కోసం రూపొందిన భావం ( దీనినే మార్క్స్ గనుక వర్ణించదలచినట్టైతే అది ప్రజల పక్షాన నిలిచే భావం అని చెప్పి వుండేవాడు). జాతీయత ప్రధాన లక్ష్యం ఇక్కడ ప్రజల జీవితాలను మెరుగుపరచడమే. వలస పాలన నుండి విముక్తి పొందిన దేశాలు వాటి నిర్వహణలో ఎన్ని లోపాలు తలెత్తినప్పటికీ, సామ్రాజ్యవా ద వ్యతిరేక స్వభావం కలిగిన జాతీయతా భావం పట్ల తమ నిబద్ధతను కొనసాగించాయి. ఉదాహరణకు, భారత రాజ్యాంగపు మౌలిక లక్షణాలన్నీ ఆ ప్రాతిపదిక మీదనే రూపొందాయి. రాజ్యాంగ పీఠిక దానికి అద్దం పట్టింది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సోషలిజం వంటివి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అంతర్భాగంగా ఉండి ఆ భావనలన్నీ రాజ్యాంగంలో చోటు చేసుకున్నాయి. అదే విధంగా ప్రైవేటు రంగాన్ని లైసెన్సింగ్ విధానం ద్వారా ప్రభుత్వం అదుపులో ఉంచే ఒక మిశ్రమ ఆర్థిక విధానానికి, సమానత్వం సాధించాలనే లక్ష్యానికి కట్టుబడి పని చేయడం అందులో భాగమే. ఇవేవీ సోషలిస్టు వ్యవస్థ స్థాపన వైపు దేశాన్ని నడిపించేవి కావు. కాని సోషలిజం అనే నినాదాన్ని స్వీకరించడం నుంచి వచ్చినవి. అంటే భారతదేశం ఆనాడు అనుసరించిన "ప్రభుత్వ నియంత్రణతో నడిచే ఆర్థిక వ్యవస్థ" అనేది సోషలిజాన్ని నిర్మిస్తాం అనే ప్రకటిత లక్ష్యం నుండి రూపొందినటువంటిది. ఇది సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావంతో కూడిన జాతీయతతో ముడిపడి వుంది. అయితే నయా ఉదారవాద వ్యవస్థను ప్రవేశపెట్టడంతో మన దేశంలో మార్పు వచ్చింది. ప్రభుత్వం అంటే జాతీయతాభావం చెప్పినదానికి ఇది భిన్నం. "జాతి" ప్రయోజనాల కోసమే నయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెట్టినట్టు చెప్పి సమర్థించుకున్నారు. ఆ విధానాలను అమలు చేసినప్పుడే మన దేశ జిడిపి వేగంగా వృద్ధి చెందుతుందని, దాని ప్రయోజనాలు పైనుంచి కింద ఉండే సామాన్యుల వరకూ క్రమంగా ప్రసరిస్తాయని (ట్రికిల్ డౌన్) అంతేగాక భారత దేశాన్ని ఒక ప్రధాన అగ్ర రాజ్యంగా చేస్తాయని చెప్పారు. నయా ఉదారవాద విధానాలు ఆర్థిక అసమానతలను పెంచుతాయనే వాస్తవాన్ని నయా ఉదారవాద సమర్థకులు ఏనాడూ నిరాకరించలేదు. తమ విధానాలు ఆర్థిక అసమానతలను తగ్గించినట్టు వారు ఎక్కడా చెప్పుకోలేదు. జాతీయోద్యమం ఆశించిన లక్ష్యాలను సాధించడానికి నయా ఉదారవాద విధానాలు మరింత మెరుగ్గా తోడ్పడతాయని వారు చెప్పలేదు. దానికి బదులు ఈ విధానాలు భారత దేశాన్ని ఒక అగ్రరాజ్యంగా మారుస్తాయని వారు చెప్పారు. అంటే ఒక సామ్రాజ్యవాద వ్యతిరేక దేశంగా, ప్రజల మధ్య సమానత్వం సాధించే దిశగా వ్యవహరించే బదులు, ఆ సామ్రాజ్యవాద దేశాలతో పోటీపడి ఒక అగ్ర రాజ్యంగా తయారవ్వాలనే అవగాహనను ముందుకు తెచ్చారు. ఈ అవగాహనలో అంతర్లీనంగా "జాతీయత" అంటే ప్రజల పక్షాన నిలిచేది అనే భావన లేకుండా పోయింది. ప్రజల జీవితాలను అన్ని విధాలా మెరుగుపరచడం కోసం పాటుపడేది అన్న లక్ష్యమే లేకుండా పోయింది. దానికి బదులు ఒక అస్పష్టమైన, అమూర్తమైన, ప్రజలకు అతీతమైన జాతీయత అనే భావన చోటు చేసుకుంది. అటువంటి జాతీయత కోసం ప్రజలందరూ త్యాగాలు చేయాల్సిందేనన్న భావన ముందుకొచ్చింది. అంటే "ప్రజలకోసం దేశం" అనే భావన స్థానంలో "దేశం కోసం ప్రజలు" అనే భావన వచ్చింది. యూరప్ ఖండంలో జాతీయత అంటే ఉండిన భావనను ఇది గుర్తు చేస్తోంది. ఐతే ఇది అచ్చంగా యూరోపియన్ భావన వంటిదే అని అనుకోలేం. ఈ నయా ఉదారవాద వ్యవస్థ అనేది స్వాతంత్ర్యానంతరం నెలకొల్పిన "ప్రభుత్వ నియంత్రణలో నడిచే ఆర్థిక వ్యవస్థ"కు ఉన్న లక్ష్యాలను మరింత మెరుగుగా, వేగంగా సాధించడం కోసం ఏర్పడినది కాదు. ఇది ప్రభుత్వం అనేది ఎవరివైపు ఉండాలి అన్న కీలకమైన విషయాన్నే మార్చివేసింది. ఒక విధంగా చెప్పాలంటే "సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయత" అన్న భావనస్థానంలో "జిడిపి-జాతీయత" అన్నది వచ్చింది. ఆ విధంగా దేశం, జాతీయత వంటి భావనల అర్ధమే మారిపోయింది. ఈ "జిడిపి జాతీయత" అనేది యూరోపియన్ జాతీయత మాదిరిగా ఇతర దేశాలమీద పెత్తనం చేయాలనే సామ్రాజ్యవాద స్వభావం కలిగినటువంటిది కాదు.

# రేవంత్ వరెస్ట్ పాలనలో అరెస్టుల పర్వం..

## -పోలీస్ స్టేషన్లా?, కాంగ్రెస్ కార్యాలయాలా?

### -అక్కడ మోడీది ఈడీ పాలన-ఇక్కడ రేవంత్ ది ఏసీబీ,జేసీబీ పాలన- బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వార్నింగ్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15:హెూం మంత్రిత్వశాఖ ను కూడా నిర్వ హిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వరెస్ట్ పాలనలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారి అరెస్టుల పర్వం కొనసాగుతోందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆరోపించారు. ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నిస్తే అక్రమ నిర్బంధాలా? అని ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ మండిపడ్డారు. పోలీస్ స్టేషన్లా?, కాంగ్రెస్ కార్యాలయాలా?, లేక కాంగ్రెస్, బీజేపీ ల భజన మందిరాలా? అని ఆయన నిలదీశారు. అక్కడ మోడీది ఈడీ పాలన. ఇక్కడ రేవంత్ ది ఏసీబీ,జేసీబీ పాలన. కాంగ్రెస్, బీజేపీ లు ప్రజాకంటకం, ప్రాణసంకటంగా మారాయి. బీఆర్ఎస్ పై కాంగ్రెస్, బీజేపీలువిషం కక్కుతున్నాయి. ఇదేనా మోడీ సుపరిపాలన?. ఇదేనా రేవంత్ రెడ్డి ప్రజా పాలన?అని ఆయన ధ్వజ మెత్తారు. ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలలో ప్రధానమైన తొమ్మిది హామీలు ఏడాది గడిచినా ఒక్కటి కూడా అమలు చేయలేదని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవు తోందన్నారు. రాకేష్ రెడ్డి నిర్వాకంపై రచ్చబండ దగ్గర, టీ దుకాణాల వద్ద ప్రజలు చర్చించుకుంటున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హామీల అమలును ప్రశ్నిస్తూ ఆయన నియోజక వర్గానికి రావద్దని పోస్టర్లు వేశారని పేర్కొన్నారు. ఈ పోస్టర్లతో ఎలాంటి సంబంధం లేకపోయినా నందిపేట్ పోలీసులు బీఆర్ఎస్ నాయకులైన రాము, విజయ్ లతో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు తమ పార్టీ కార్యాకర్తలను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన వెల్లడించారు. ఈ అక్రమ అరెస్టుల గురించి కమిషనర్ ఆఫ్ పోలీసు సింధు శర్మ దృష్టికి తెచ్చి నిరసన వ్యక్తం చేశామని ఆయన తెలిపారు. డీసీపీ బస్వారెడ్డి కాంగ్రెస్, ముఖ్యంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కనుసన్నల్లో పని చేస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ కొమ్ము గాస్తున్న పోలీసుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నాం.వచ్చేది నూటికీ నూరు శాతం కేసీఆర్ ప్రభుత్వమే. అందరి లెక్కలు వడ్డీతో సహా చెల్లిస్తాం. పోలీసుల తీరు మారకుంటే 60లక్షలగులాబీ సైన్యం తిరగ బడుతుంది. కాంగ్రెస్, బీజేపీ కలుపు మొక్కలు పీకిపారేస్తాం. కాంగ్రెస్, బీజేపీ నాయకుల బలుపు తగ్గిస్తాం అని ఆయన హెచ్చరించారు.అరెస్టయిన బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని జీవన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

# మాంజా దారం పై అవగాహన అవసరం




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 15.పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతున్న మోటారు సైకిళ్లకు పతంగులు గాలిపటం ఎగరవేయడానికి వాడుతున్న దారం తగలకుండా ఉండేందుకు వీలుగా, మోటారు సైకిళ్లకు ముందు ఇనుప తీగలను ముందట బిగించుకోవాలని పట్టణ పోలీసులు తెలుపుతున్నారు. అందులో భాగంగా బుధవారం నిజం సాగర్ చౌరస్తాలో కొన్ని వాహనాలకు పోలీసులు స్వయంగా మోటార్ సైకిల్ హ్యాండిల్ లకు బిగించి వాటి అవసరం పై అవగాహన కలిగించారు. తీగలను ముందు బాగానే బిగించుకోవడం వలన గాలిపటం ఎగరవేయడానికి ఉపయోగించే మాంజా గాని, మరేదైన దారము గాని నడిపే వ్యక్తులకు తగలకుండా ఉంటుంది. మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులు మీ మీ మోటార్ సైకిల్ లను నడుపునప్పుడు హెల్మెట్ పెట్టుకొని జాగ్రత్తగా నడపాలని వీలైతే దారం లాంటివి తగలకుండా ఉండేందుకు ఈ విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా వాహనదారులకు సూచిస్తున్నామన్నారు.అంతేగాక పతంగులు ఎగరవేసేవారు ఎట్టి పరిస్థితుల్లో కూడా దారాలను వదిలేయకూడదని, అంతేగాక చైనా మాంజా లాంటి వాటిని వాడకుండా ఉండాలని, ఒకవేళ చైనా మంజా వాడినచో చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడతాయని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# గ్యాంబ్లింగ్ తంబోలా స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసుల దాడి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి గ్యాంబ్లింగ్ తంబోలా ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేశారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 12,980 వేల రూపాయలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన యెల రమే ష్, మహమ్మద్ గౌస్ పాషా, ఎన్ చందు, మంద నరేష్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో, ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదంతో పాటు ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే, లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే ఎవరినైనా వదిలిపెట్టమని కఠినంగా శిక్షిస్తామని వారు హెచ్చరించారు.

# సంక్రాంతి సంబరాలు సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడతాయి

### - గజ్వేల్ లో ఆహ్లాదకరంగా కైట్ ఫెస్టివల్- కైట్ ఎగిరేసి ఫెస్టివల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):సంక్రాంతి సంబరాలు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతున్నాయని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలో కైట్ ఫెస్టివల్ నర్సారెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాలలో చిన్న పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆహ్లాదకరంగా సంతోషాల మధ్య గడుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని నర్సారెడ్డి తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు మూడు రోజులపాటు, భోగి, మకర సంక్రాంతి, కనుమ పండగలు నిర్వహించుకుంటూ, కుటుంబ సభ్యులతో కలిసి ఆట పాటలతో సందడి చేసుకోకుంటారని తెలిపారు. గోదావరి జిల్లాల్లో కోడిపందాలకు పెట్టింది పేరని, అయితే ప్రజలు ఆర్థికంగా నష్టపోతుండడంతో తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వం కోడిపందాలను నిషేధించినట్లు పేర్కొన్నారు. అత్యంత ప్రమాదమైన చైనా మాంజ దారాన్ని వినియోగించి పతంగులను ఎగురవేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని నర్సారెడ్డి సూచించారు. పట్టణంలో జరిగిన కైట్ ఫెస్టివల్ పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, విజయలక్ష్మి సత్యనారాయణ, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హరినాథ్ గుప్త కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, యాదగిరి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ అంక్షా రెడ్డి, ఆయా మండలాల పార్టీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్, రవీందర్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టిరాజు, విజయలక్ష్మి సత్యనారాయణ, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మథిన్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు మహిపాల్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, జహీర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, జగ్గయ్యగారి శేఖర్, సారిక శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, శివులు, అంజా గౌడ్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ.పి బాబును సన్మానించిన బి జె పి అధ్యక్షులు శివ



మఠంపల్లి, జనవరి 15 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి బాబు ను బుధవారం నూతనంగా ఎన్నికైన మఠంపల్లి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంకట శివ ఆధ్వర్యంలో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ శాఖల బిజెపి పార్టీ ముఖ్య నాయకులు శివాజీ నాయక్, రమేష్ నాయక్, తులసియా నాయక్, ఆంజనేయులు, తుంగం వీరయ్య ,మురళీధర్, గుండా కోటేశ్వరరావు ,వినోద్ ,స్వామి నాయక్, నాగు నాయక్, అమరయ్య, బొబ్బ వీరారెడ్డి ,ఏసు పాదం, మూల గుండ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలి..

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 15 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం జిల్లా లోని యాదగిరిగుట్ట ,రాజాపేట ,ఆలేరు మండలాల్లోగల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి,ఇందిరమ్మ ఇండ్ల రికార్డ్ లను మరియు రైతు భరోసా రికార్డ్ లను పరిశీలించారు.అధికారులందరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని, డేటా ఎంట్రీ లో ఎలాంటి తప్పుడు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ రోజు సాయంత్రం వరకు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సై గా పదోన్నతి పొందిన అమరవరపు సైదులు :అభినందించిన జిల్లా ఎస్పీ



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గానికి చెందిన ఎస్ఐ అమరవరపు సైదులు ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో పదోన్నతులు ప్రకటించగా ఏ ఎస్ ఐ గా విధులు నిర్వర్తిస్తున్నా సైదులును ఎస్సైగా పదోన్నతులు కల్పించారు. జిల్లా ఎస్పీ బాధ్యతలు అప్పగిస్తూ అభినందించారు. ఎస్సైగా పదోన్నతి పొందిన అమరవరపు సైదులను బంధువులు స్నేహితులు పోలీస్ శాఖ వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట జనవరి 15( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట నియోజకవర్గం, చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రజలందరు ఆయురారోగ్యాలలలో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా వుండాలని కోరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ .గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . అనంతరం ఆలయ కమిటీ మరియు ఆలయ అర్చకులు స్వామి వారి కండువా కప్పి ఆశీర్వచనం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు, మండల ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, మరియు భారీ ఎత్తున యువకులు పాల్గొనడం జరిగింది.

# యువత సత్ప్రవర్తనతో క్రీడలపై దృష్టి పెట్టాలి

మల్లాపూర్ జనవరి 15 2025 (తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలో పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్న కార్యక్రమములో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. యువత ఎలాంటి చెడు వ్యసనాలకు లోన్ కాకుండా. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా. సత్ప్రవర్తనతో క్రీడలపై దృష్టి పెట్టి రాణించాలని మల్లాపూర్ ఎస్ఐ రాజు పేర్కొన్నాడు. అలాగే మండలంలో జరిగే ఏ క్రీడల కైనా తన వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. వీరి వెంట పద్మశాలి యువజన సంఘం నాయకులు మరియు సభ్యులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



# పూజారి రాజు గౌడ్‌ను పరామర్శించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

### బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



నర్సంపేట జనవరి 15( తెలంగాణ పత్రిక ప్రతినిధి):వరంగల్ జిల్లా నర్సం పేట నియోజకవర్గం దుగ్గొండి మండలం చలపతి గ్రామానికి చెందిన పూజారి రాజు గౌడ్ రోజువారి లాగానే గీత వృత్తిలో భాగంగా దాడి చెట్లు ఎక్కడానికి వెళ్లి తాడిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో ప్రమాద ప్రమాదవశత్తు జారీ కింద పడడంతో పూజారి రాజుకు తీవ్ర గాయాలు కాగా తోటి గౌడ కార్మికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారని తెలపడం జరిగిందని అన్నారు. గాయపడిన పూజారి రాజు గౌడ్ ను బుధవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ... గీత వృత్తిలో భాగంగా అమాదవశత్తు తాడిచెట్టు పైనుంచి పడి గాయపడిన పూజారి రాజు గౌడ్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ అధికారుల ద్వారా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సహాయం చేసి ఆదుకోవాలని నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాలకు చెందిన వారు తమ జీవనాధారం కోసం నిరంతరం కుల వృత్తులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న వారికి అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురైన ప్రతి ఒక్కరికీ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం చేసి ఆదుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు మారపాక రమేష్, గుండు నగేష్, గొడుగు శివకుమార్ లతో పాటు గౌడ సంఘం సభ్యులు పూజారి తిరుమలేష్ గౌడ్. కోల మహేందర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# గజ్వేల్ పట్టణంలో ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి

### లైన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ క్లబ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా లైన్స్ క్లబ్ బాబు గజ్వేల్ స్నేహ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ వద్ద అల్పాహారంతో పాటు కేక్ కటింగ్, హాస్పిటల్లో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. లయన్స్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకొని గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన నాగమణి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భర్త మతిస్థిమితం కోల్పోయి అనాధలైన ముగ్గురు పిల్లల పరిస్థితి అగమ్య గోచరంగా మారిన వారి కుటుంబ పరిస్థితి చూచి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చి యాభై కిలోల బియ్యాన్ని, వెయ్యి రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మల్లేశంగౌడ్, సెక్రటరీ లయన్ అజయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ లయన్ దొంతుల సత్యనారాయణ, డిస్టిక్ క్యాబినెట్ అడిషనల్ సెక్రెటరీ లయన్ పరమేశ్వరచారి, జోన్ చైర్మన్ లయన్ నేతి శ్రీనివాస్ గుప్తా, లయన్ రాము, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఘనంగా ముగ్గల పోటీలు

## పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేత

### పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) :తొర్రూరు మండల కేంద్రంలో (జెడ్ పి హెచ్ ఎస్) పాఠశాలలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యా మిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయన్నారు. ఈ పోటీలలో పాల్గొని విజేతలుగా గెలిచిన వారికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు. సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. ఇది కేవలం సాంస్కృతిక కార్యక్రమమే కాకుండా, మహిళల సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన గజ్వేల్ నియోజకవర్గం


# యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్ ఇర్షాద్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్ ఇర్షాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన గజ్వేల్ లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నేత మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తూముకుంట యాంజాల్ లో నిర్వహించిన సంక్రాంతి ఫెస్టివల్ ఈవెంట్లో మంత్రిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువత ముందుండాలని సూచించినట్లు సమీర్ ఇర్షాద్ తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని గడపగడపలో వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేయనున్నట్లు మంత్రికి హామీ ఇచ్చినట్లు సమీర్ ఇర్షాద్ పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రవిగౌడ్, తాళ్ల రాములు గౌడ్ లు కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నారి సారీ ఫంక్షన్ కు హాజరైన గోపా నాయకులు

నర్సంపేట జనవరి 15( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఖానాపురం మండల కేంద్రంలోని ఆర్విఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వరంగల్ జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి డా. బొమ్మెర కుమారస్వామి గౌడ్ సోదరుడు బొమ్మెర శ్రీ విద్య -మల్లికార్జున్ గౌడ్‌ల ఏకైక పుత్రిక క్షీరజనాగ్ సారీ ఫంక్షన్ బుధవారం జరిగింది. వరంగల్ జిల్లా గోపా కోశాధికారి అనంతుల రమేష్ గౌడ్, అసోసియేటెడ్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, సహాయ కార్యదర్శి తాళపెల్లి ప్రకాష్ గౌడ్,నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మాజీ జెడ్పిటీసీ ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, నాగెల్లి సారంగం గౌడ్, మాచర్ల రమేష్ గౌడ్, పోగాకు రవి గౌడ్, కోటగిరి వంశీ గౌడ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని

# రైతు కూలీలందరికి అమలు చేయాలి

- గుంట భూమీ ఉన్నరైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం శోచనీయం.
- రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్నరైతులు 24,57,000 మంది ఉన్నారు.
- కోతలు లేకుండా రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలి
- గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి.
- గతంలో మంజూరు అయి పూర్తికాని ఇళ్ళకు కూడా నిధులు విడుదల చేయాలి
-మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



నంగునూరు/ సిద్దిపేట, జనవరి 15 (తెలంగాణ పత్రిక):ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు లేకుండా రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ జాబ్ కార్డులపై నమోదై ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్న వారందరికీ వర్తింపజేయాలని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ సమీక్షా సమావేశాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు బుధవారం వర్చువల్ విధానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులపై 1.02 కోట్ల మంది ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్నారని చెప్పారు. వీరంతా కూలి పనికి వెళ్లే నిరుపేదలేనని, వీరిలో ఎస్సీ ఎస్టీ, బీసీ రైతులు ఎక్కువగా ఉంటారని తెలిపారు. గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలు కాదు అని ప్రభుత్వం చెప్పడం దురదృష్టకరం అన్నారు. ఒక్క సెంటు భూమి ఉన్నా కూలి కాదు అని ప్రభుత్వం చెపుతున్నదని వాపోయారు. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు పని దినాలు ఉంటేనే కూలీగా గుర్తింపు అనే నిబంధన సరైనది కాదన్నారు. అనారోగ్యం,ఇతర సమస్యలతో పనికి వెళ్ళని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించక పోవడం దారుణం అన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం మార్చి రైతు కూలీలు అందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు గుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి రైతు భరోసా కింద రూ.1500లు మాత్రమే వస్తాయి. ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద రూ.12000లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద నష్టపోతారని చెప్పారు. తాతల ఆస్తి పంచుకుంటే వచ్చిన ఐదు గుంటలు భూమిలో పంట పండింది లేదు, దానిపై వారు బతికింది లేదు, అయిదు గుంటలు ఉన్నందుకు రూ.12 వేలు ఇవ్వం అని ప్రభుత్వం చెప్పడం శోచనీయమన్నారు. అయిదు గుంటల భూమి కలిగిన వారికి రైతు భరోసా కింద రూ.1,500లు ఇచ్చి రూ.12 వేల రూపాయలకు కోత విధించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24.57లక్షల మంది ఉన్నారనిగుంట, రెండు గుంటలు ఉన్న రైతులు రైతు భరోసా తీసుకోవడం వల్ల రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇచ్చే రూ.12 వేలు నష్టపోతారని వాపోయారు. ఇలాంటి రైతులను రైతు భరోసా పథకం కింద కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులుగా గుర్తించాలని సూచించారు. ఈజీఎస్ పథకంలో కూలీలు 60 సంవత్సరాల వయసు దాటితే జాబ్ కార్డు కోల్పోతారని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఈజీఎస్ నిబంధన విధించకుండా అమలు చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విధివిధానాలు ప్రకటించాలని కోరారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసినట్టు ప్రభుత్వం చెబుతున్నా లబ్ధిదారుల ఎంపికకు విధివిధానాలు విడుదల చేయలేదని తెలిపారు. ఇండ్ల కోసం సిద్దిపేట జిల్లాలో 68 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇంటింటి సర్వేలో మిగిలిన ఇళ్లపై జిల్లా ఇంచార్జి మంత్రి నిర్ణయం తీసుకుంటారని పత్రికల్లో వార్తలు వచ్చాయని, ఇది సరైంది కాదన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే గ్రామసభల ద్వారానే ఎంపిక చేయడం సరైన పద్ధతి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు అయి కొంత మేరకు నిర్మించిన ఇళ్లను పూర్తి చేసుకోడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు. అందుకనుగుణంగా వెంటనే నిధులు విడుదల చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ అత్మీయ భరోసా ఒకే విడతలో చెల్లించాలి.

## - అంబేద్కర్ అభయ హస్తం పథకం వెంటనే అమలు చెయ్యాలి.

### - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

దుబ్బాక ప్రతినిధి, జనవరి15(తెలంగాణ పత్రిక):ఇందిరమ్మ అత్మీయ భరోసా కింద కూలీలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఒకే విడతలో చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. జిఓ 42 ను సవరించి ఒక ఎకరం లోపు ఉన్న ప్రతి కూలీ కుటుంబానికి ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకం కింద ఆర్థిక సహాయం అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నందన రెండు విడతలో చెల్లిస్తే కూలీ కుటుంబాలు ఆరు వేల రూపాయలునష్టపొతున్నందున ఒకే విడతలో 12 వేల రూపాయ ఆర్థిక సహాయం అందజేసి ఎన్నికల హమికి కట్టుబడి వుండాలన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలనిడిమాండ్ చేశారు. దళిత బంద్ స్థానంలో అంబేద్కర్ ఆభయ హస్తం వెంటనే అమలులోకి తీసుకువచ్చి 12 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలన్నా రు. ఈకార్యక్రమంలో డిబిఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న కల్లు గీత కార్మిక సంగం శాలిగౌరారం మండలంలో నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేక్ జానీ. తెలంగాణ పత్రిక : జన వరి 15: తుంగతుర్తి నియోజకవర్గం : శాలిగౌరారం మండలంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున శాలిగౌరారం మండల అధ్యక్షులు బిక్కి రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న కల్లు గీత కార్మిక సంఘం నూతన కమిటీ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్ అధ్యక్షతన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షులు బైరు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు పులుసు నరహరి గౌడ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్, గౌరవ అధ్యక్షురాలు అంజమ్మ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంతుల నవ్య శ్రీ గౌడ్, సంకృతిక విభాగం : రాష్ట్ర చైర్మెన్ గిలకత్తుల రమేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలంపల్లి వినయ్ గౌడ్, గాయకులు జిల్లా పల్లి నరేష్, నల్గొండ జిల్లా : అధ్యక్షులు జలగం రవీందర్ గౌడ్, చిట్యాల మండలం : అధ్యక్షులు పతంగి వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షులు ఉయ్యాల మల్లేష్ గౌడ్, నాకిరెకల్ నియోజకవర్గం : కొంపల్లి శ్రీనివాస్ గౌడ్, వీరందరి సమక్షంలో శాలిగౌరారం మండలం అధ్యక్షులుగా బిక్కి రాజశేఖర్ గౌడ్ ను మండల ఉపాధ్యక్షులుగా నాగరాజు గౌడ్ ను ప్రధాన కార్యదర్శులుగా గడ్డం వీరయ్య గౌడ్ ను కోశాధికారిగా బండారి యాదగిరి గౌడ్ ను కార్యదర్శి బండారి ధనుంజయ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింది. మూడుజిల్లాల గౌడ అన్నలు అందరు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ట్రాఫిక్ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలి

### గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి గ్రామంలో గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని,మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్,డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

## - రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ గూడ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో



వేములవాడ జనవరి 15 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు వేములవాడ సిఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ ఐ సముద్రాల రాజు, మరియు వేములవాడ గుడి ఈ ఓ వినోద్, వేములవాడ ఆర్య వైశ్య వాసవి నిత్యన్నా సత్రం ఫుడ్ కమిటీ చైర్మన్ బుస్సా దశరథమ్ అద్వర్యం లో సత్రం కోశాధికారి కటకం కిషన్, అడిట్ కమిటీ చైర్మన్ నల్ల ప్రభాకర్, ఫుడ్ కమిటీ కమిటీ డైరెక్టర్ దైత సతీష్ కుమార్ తెలంగాణ పత్రిక సిరిసిల్ల జిల్లా సిబ్బంది బుధవారం రోజున క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పత్రిక ప్రేక్షకులకు వారధిగా ప్రభుత్వ వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ గూడ రమేష్ రెడ్డి , ఆర్ సి రిపోర్టర్ వేములవాడ రేగురి లక్ష్మణ్ , సిరిసిల్ల ఆర్ సి రిపోర్టర్ తుపాకుల సంతోష్ , బోయిన్పల్లి మండల్ రిపోర్టర్ మహేష్ , చందుర్తి రిపోర్టర్ కార్తీక్ ముదిరాజ్ , గంభీరావుపేట మండల రిపోర్టర్ సిరిపురం అంజయ్య , కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సురేందర్ , గంగాధర్ మండల రిపోర్టర్ రంజిత్ , తంగాలపల్లి రిపోర్టర్ శ్రీనాథ్ , చిన్నకోడూరు మండల్ రిపోర్టర్ స్వామి ముదిరాజ్ , సంజీవ్ , తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం.జనవరి 15. రుద్రంగి,చందుర్తి పోలీస్ స్టేషన్‌ల లో తెలంగాణ దిన పత్రిక ప్రింట్ మీడియా ను గౌరవిస్తూ 2025 సంవత్సరానికి గాను ప్రత్యేక "క్యాలెండర్" ను రుద్రంగి ఎస్ ఐ సిరిసిల్ల అశోక్, మరియు చందుర్తి ఎస్ ఐ అంజయ్య లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విజన్ మా విజన్ నినాదంతో తెలంగాణ దిన పత్రిక విజయవంతంగా 17 సంవత్సరాలనుండి ప్రజల గొంతుకను వినిపిస్తుందని, ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ, ప్రజల మన్ననలు పొందుతున తెలంగాణ దినపత్రిక 2025 ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరణ చేస్తున్నామని తెలిపారు.

# బోగి ముగ్గుల పోటీలు..మెమెంటోల ప్రధానం





మల్లాపూర్: జనవరి 15 2025 (తెలంగాణ పత్రిక) భోగి పండుగ సందర్భంగా గుర్రపు రాజా గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించినారు. మంగళవారం రాత్రి విజేతలకు బహుమతితో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెమెంటో ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామానికి చెందిన ఉదిగిరి మనోజ్ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు , ముగ్గుల పోటీలో వారందరికీ ఒక్కొక్కరికి గులాబీ మొక్కను ఇచ్చినారు. ఈకార్యక్రమంలో గుర్రపు రాజా గౌడ్ తో పాటు మాజీ సర్పంచ్ వర్దినేని ప్రభాకర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గొల్లపల్లి రామా గౌడ్,ధారవేని జీవన్, తేలు లక్ష్మారెడ్డి, మండలోజి విజయ్ కుమార్, లైసెట్టి శంకర్, పల్లికొండ శ్రీనివాస్, మండలోజి విజయ్ కుమార్, సుద్దాల ఆశన్న, సామల్ల శ్రీధర్, బాల్కొండ వెంకటగిరి, పడిగల రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా కలెక్టర్ను ఎస్పీ ను కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి జనవరి 15 (తెలంగాణ పత్రిక) సంక్రాంతి పర్వదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్ , సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్.అడిషనల్ కలెక్టర్.డి. వేణుగోపాల్.లను.రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు. మర్యాదపూర్వకంగా కలిసి వారికి బొకే ఇచ్చి.భోగి, సంక్రాంతి. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, ఉండేటి దనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పసుపు బోర్డు ప్రారంభం...

## - ప్రధాని మోదీకి బిజెపి పాలాభిషేకం..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 15: రైతుల కల నిజం చేస్తూ రాష్ట్రం లో పసుపు బోర్డు ప్రారంభించడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు బిజెపి మండల అధ్యక్షుడు చందు రాజు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గుగులోతు మదన్లాల్ మాట్లాడుతూ.. రైతులకిచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ప్రధాని మోదీ బిజెపి ఎప్పుడూ ముందుంటుందన్నారు. ప్రధాని మోడీకి, ఎంపీ అరవిందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చందు రాజు,పాపా రావు,భవాని ప్రసాద్,యుగేందర్,రాస రాకిరెడ్డి,తోట రమేష్ ,యాకి రెడ్డి,హరికృష్ణ,యాకయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాతవాకిళ్ళ గ్రామఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



కుర్రి శ్రీనివాస్ అధ్యక్షులు



మఠంపల్లి, జనవరి 14,(తెలంగాణ పత్రిక) ఎమ్మార్పీఎస్ మఠంపల్లి మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభుమాదిగ అధ్యక్షతన బుధవారం మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కుర్రి శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులు కాస్తల సైదులు మాదిగ, ఉపాధ్యక్షులుయాసారపు శ్రీకాంత్ మాదిగ అధికార ప్రతినిధిబుడిగ అశోక్ మాదిగ,కార్యదర్శిపగిడిమర్రి మహేష్ మాదిగ, సంస్కృతిక కార్యదర్శిఅమరావరపు బాలజోజి మాదిగ,సహాయ కార్యదర్శిపాతకోటి క్రిస్తురాజు మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టలఫోరమ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ, యన్ ఎస్ యు ఐ జిల్లా నాయకుడు కుక్కల వెంకన్న మాదిగ,బుడిగ నరేష్ అడ్వొకైట్ పగిడిమర్రి నాగేశ్వరావు వెంకటేష్ బాబు యాసారపు సైదులు బుడిగసైదులు కుక్కల శ్రీను బాలరాజు పీటర్ మరియు తదితరులు పాల్గొన్నారు.ఫిబ్రవరి 7 న జరిగే హైదరాబాదులో లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక పూజలు..



పాలకుర్తి జనవరి 15(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామ శివారు ఎల్లమ్మ గడ్డలో ఆలేటి ఎల్లవ్వ జాతరలో ఎల్లవ్వ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడ్యా మంజుల భాస్కర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్‌కి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన దీవిలాల్ నాయక్



కొత్తగూడెం ఆర్ సి జనవరి 15 (తెలంగాణ పత్రిక)ఎదురిగడ్డ గ్రామపంచాయతీ లక్ష్మీదేవి పల్లి మండలం ఎమ్మెల్యే నివాసంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో బంజారా ముద్దు బిడ్డ వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గణేష్ నాయక్, కోటి నాయక్, బలరాం నాయక్. ఈసందర్భంగా వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ వారిని ఆశీర్వదించి తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో మెలగాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రతన్ నాయక్, అభి నాయక్, అరుణ్ నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు

# బిఎస్పి అధినేత్రి మాయావతి జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ...



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:15( తెలంగాణ దినపత్రిక )ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం,బిఎస్పి అధినేత్రి,జాతీయ అధ్యక్షురాలు బేహెంజీ కుమారి మాయావతి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా జరిపారు.మండల కేంద్రమైన కౌడిపల్లిలోని 'ప్రాథమిక ఆరోగ్య కేంద్రం'లో రోగులకు మాయావతి జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఎస్పి రాష్ట్ర ఈసీ మెంబర్,జిల్లా ఇంచార్జ్ కుతాడి నరసింహులు,నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నెలకొల్పిన అనాది కాలంలోనే జాతీయ స్థాయికి తీసుకెళ్లిన భారతీయ రాజకీయవేత,భారతీ'శానికి చెందిన రాజకీయ నాయకురాలు,దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేశారని పేర్కొన్నారు.ఆమె ఆశయ సాధన కోసం కృషి చేస్తూ,ఈ బహుజన సమాజ్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని,గ్రామ గ్రామానా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి నమ్మకాన్ని కలిగించే విధంగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు.కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాణెయ్య,జిల్లా కార్యదర్శి శాంత కుమార్,వెల్దుర్తి మండల నాయకులు బిక్షపతి,మానేపల్లి గ్రామ అధ్యక్షుడుకిరణ్,యాదగిరి,పద్మారావు,చంద్రయ్య,నర్సింలు,భూషణం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్మీ డే వేడుకలు : రేషవేణి శ్రీనివాస్



భీమారం జనవరి 15(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రంలో ఆర్మీ డే ను ఎల్ ఐ సి అడ్వాజర్ రేషవేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్మీ లో దాదాపుగా 14 మంది భీమారం నుండి సేవలు అందిస్తున్నారు. అందులో భాగంగా సైనికులను సత్కరించడం జరిగింది. దేశానికి సేవ చేసే వారిని కాపాడుకొంటేనే మనం ప్రశాంతంగా ఉండగలుగుతామని దేశ సేవ చేయడం చాలా గొప్ప విషయమని యువత కూడా చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా దేశ సేవలో పాల్గొనాలని అలాగే దేశం కోసం పనిచేసిన వాళ్ళ సేవలకు విలువ కట్టలేము అని అన్నారు. మాజీ ఆర్మీ ఉద్యోగి కొమ్ము రాజన్న యాదవ్ , ఆవుల మహేష్ యాదవ్ లను ఘనంగా శాలువాలతో సత్కరించారు.మరియు పారామిలిటరీ లో ఉద్యోగానికి ఎంపిక అయినా రామల్ల సాగర్ ని ఈ సందర్భంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో కొమ్ము రాజన్న,మాజీ పారామిలిటరీ ఉద్యోగులు కొక్కుల శ్రీనివాస్ , మొహ్మద్ ఫిరోజ్ లు , స్థానిక యువకులు కొమ్ము సురేందర్ , మెండే మల్లేష్ , కేశవేణి సతీష్ , సంతోష్ , నరేష్ , ప్రవీణ్ లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 48 వేల రూపాయలు,అందజేత

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 15. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామానికి చెందిన వల్లపు మహేష్ తండ్రి నర్సింహకు. వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 48 వేల రూపాయలు లను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంక బుడ్డి శ్రీను మరియు మాజీ సర్పంచి రాచకొండ బచ్చయ్య సమక్షంలో అందజేసినారు. సంకబుడ్డి శీను మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కుఅనేది, నీరుపేదలకు ఒక వరం లాంటిదని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు, రాచకొండ నవీను మల్ల మహేష్ పాక మహేష్ సంకబుడ్డి మహేష్ సంక బుడ్డి రాజు నరాల వెంకటేశం రాచకొండ సాలయ్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతే రాజు అనే ఆలోచన తో వేసిన ముగ్గును వెయ్యడం అభినందించదగ్గ విషయం



- కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( జనవరి 15 )కమలాపూర్ మండల కేంద్రంలోని పనగట్ల ప్రాంతంలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో దాదాపు 70 మంది మహిళలు పాల్గొన్నారు. మహిళలు విద్యార్థులు వేసినటువంటి ముగ్గులలో రైతే రాజు అనే ముగ్గు వేసిన చిత్రాన్ని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ ఆసక్తిగా చూశారు. ప్రపంచానికి అన్నం పెట్టే వ్యక్తిగా రైతు ఉండడం గొప్పతనమని అలాంటి ముగ్గు వేసినటువంటి మహిళలకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్, గౌరవ సలహాదారులు కొలె దామోదర్ రావు, జిల్లా కార్యదర్శి జూపాక విక్రం, మండల సంయుక్త కార్యదర్శి పుల్ల సందీప్ మరియు సభ్యులు ఎర్రం రంజిత్ పెర్క కళ్యాణ్, బూర్గుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ యూత్ నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు...

- వయస్సు తో సంబంధం లేకుండా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వృద్దులు
- ముఖ్య అతిథిగా ఓడితెల ప్రణవ్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( జనవరి 15 ) మహిళల్లో ఉత్సాహం నింపడం కోసమే యువత ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఓడితెల ప్రణవ్ అన్నారు. కమలాపూర్ కేంద్రం లోని పనగట్ల ప్రాంతం లో స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న కలను బయటికి తీసే ప్రయత్నం చేసిన స్టార్ యూత్ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీలు, మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మగవారికి చాలా రకాలుగా ఆటలు ఉంటాయని కానీ మహిళలల్లో ఉత్సాహాన్ని నింపి పండగ వాతావరణం నెలకొల్పే విధంగా ముగ్గుల పోటీ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వృద్ధులు విద్యార్థినులు, చిన్న పిల్లలు వేసిన ముగ్గులను చూసి ఆయన చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించాలని ఆయన స్టార్ యూత్ కి



సూచించారు. అనంతరం ముగ్గుల పోటిల్లో గెలుపొందిన వారు మొదటి బహుమతి బైరి వైష్ణవి ( డ్రెస్సింగ్ టేబుల్ ) ద్వితీయ బహుమతి చెనుమల్ల నవ్య శ్రీ (కూలర్ ) తృతీయ బహుమతి కొంతం ప్రత్యుష ( డిన్నర్ సెట్ ) ప్రణవ్ బాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ , మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా,, మౌటం కుమారస్వామీ, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ వాసాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పుల్లూరి శ్రీనివాస్ రావు,పోడేటి బిక్షపతి,బొల్లం రాజిరెడ్డి, రాం చందర్ మాజీ సర్పంచ్ లు , మాట్ల రవీందర్, కేత్తే రవి, స్టార్ యూత్ అధ్యక్షులు కొంతం క్రాంతి కుమార్, మరియు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకర్ విద్యార్థి కీ.శే.శేనగా రాంపోవర్ ఫోటో కు ఘనమైన నివాళ్లు



- మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ:: మోదుగు జోగారావు.

కొత్తగూడెం ఆర్ సి జనవరి 15 తెలంగాణ పత్రిక) చుంచుపల్లి.విద్యానగర్ కాలనీ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,విద్యానగర్ కాలనీకి చెందిన శేనగా లక్ష్మణ్ కుమారుడు స్థానిక నలంద జూ.కాలేజీలో చదువుతూ మొదటి సంత్సరం స్టేట్ ర్యాంక్ సాధించినాడు.రెండవ సంత్సరం చదువుతుండగా కాలేజీ యాజమాన్యం పెట్టె ఇబ్బందులకు ఇటీవలా ఆత్మహత్య చేసుకొన్న విషయం తెలిసిందే.ఈ రోజు కీ.శే.శేనగా రాంపోవర్ దశ,దిన కర్మకు హాజరు అయ్యి,విద్యార్థి ఫొటోకు, శ్రద్ధాంజలి ఘటించి, ఘనమైన నివాళ్లు అర్పించి,వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాదిగ జే.ఏ.సి.స్టేట్ జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తుంబూరి శివ,యస్.సి.యస్.టి.ఉద్యగుల సంఘం కల్చరర్ అసోసియేషన్ కన్వీనర్ మేదర వెంకటముత్యం,వివిధ సంఘాల నాయకులు బానోత్ బిక్కు లాల్ తదితరులు పాలుగోన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి సంభానీ చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

- కొత్తగూడెం నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు:రాయల శాంతయ్య
- గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు,బ్రెడ్ పంచిన:శాంతయ్య
- రాజకీయ దురంధరుడు,మంచికి మారు పేరు, సంభాని:శాంతయ్యలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 15 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు మాజీ మంత్రి సంభానీ చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కొత్తగూడెం నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్యలి ఇట్టి కార్యక్రమములో శాంతయ్య ముందుగా నాయకులు కార్యకర్తల నడుమ కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం హాస్పిటల్ నందు గల రోగులకు పండ్లు,బ్రెడ్



పంపిణీ చేశారు కార్యక్రమాన్ని ఉద్దేశించి శాంతయ్య మాట్లాడుతూ సంభానీ చంద్రశేఖర్ మంచికి మారు పేరు,నీతి నిజాయితీ పరుడు,నిస్వార్థ పరుడు,స్నేహశీలి,మృదుస్వభావి,రాజకీయ దురంధరుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడే అనేక కీలక మంత్రి పదవులు చేసి ఉమ్మడి రాష్ట్రాలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత సంభానీ కి దక్కాయి అదే విధంగా తను యం.ఎల్.ఏ గా సుమారు ఐదు పర్యాయాలు చేసి నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత కూడా ఆయనదే కార్యకర్తలకు ఎల్లా వేళలా అందుబాటులో ఉండేవారు వారికి ఏ కష్టం వచ్చిన వెంటనే వారి ముందు ఉండే నైజాం తనది,అదే విధంగా నాయకులకు భరోసా ఇస్తూ నడిపించేవారు, సంభానీ చంద్రశేఖర్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నానీ శాంతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో:వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు,ముద్దంగుల రామకృష్ణ,పల్లపుబాలరాజు,మహ్మద్ఇఫ్తకర్,సంతోష్,రాకేష్,మధు,వం శీక్రిష్ణ, సతీష్,కోటేశ్,పండు,గణేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది ధర్మమైనది...

- సంపూర్ణ మద్దతు ప్రకటించిన పలు సంఘాలు.

కొత్తగూడెం ఆర్సి జనవరి 15 (తెలంగాణ పత్రిక)ప్రముఖ విద్యావేత్త, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి అధ్యక్షతన.రామవరం మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొన్న ప్రజాస్వామ్యిక, అభ్యుదయ, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోరుతూ దండోరా పేరుతో ముప్పై ఏండ్లుగా, చేస్తున్న ఉద్యమం, న్యాయమైన, ధర్మమైన, రాజ్యాంగ బద్ద, శాంతియుత పోరాటం అని, ఇది పలు కుల సంఘాల ఏర్పాటు తో పాటు ఆయా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిందని, అంతే కాకుండా గుండెజబ్బుల పిల్లల కోసం, వికలాంగుల హక్కుల కోసం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట పునరుద్ధరణ కోసం, సమాజంలో ఉన్న పలు బహుజనుల హితం కోసం ఎన్నో పోరాటాలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలతో పాటు అందరి హృదయాలను కదిలించిందని, అందుకే అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చామని, విషయంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని ఈ ఉద్యమానికి ముగింపు పలకాలని అభిప్రాయ పడుతూ, ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో తలపెట్టిన వేల గొంతులు – లక్ష డప్పుల సాంస్కృతిక కార్యక్రమానికి మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంఘాల జాతీయ నాయకులు తూముల శ్రీనివాస్, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు, యువ న్యాయవాది బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సంకుబాపన అనుదీప్ , మైనారిటీ నాయకులు షబ్బీర్, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దూడల బుచ్చయ్య, గిరిజన సంఘం నాయకులు బాణోత్ బిక్కులాల్, మాదిగ సంక్షేమ సంఘం కార్యదర్శి కొయడ వెంకటేశ్వర్లు, తొలి తరం దండోరా ఉద్యమ రథసారధి చాట్ల హనుమంతరావు, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మోదుగు జోగారావు, మాదిగ ఐక్య వేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్, తెలంగాణ ఉద్యమకారులు, మాదిగ కళా మండలి రాష్ట్ర కార్యదర్శి సిద్దెల హుస్సేన్, గాయకులు చర్ల నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమ నేత గూడెల్లి యాకయ్య, మాల సంఘం నాయకులు బాలకృష్ణ, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్, సలిగంటి బాబు, రామవరం పరిరక్షణ సభ్యులు ముస్తఫా, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డప్పు కుమార్, సామర్ల



సమ్మయ్య, సావటి స్వామి, కొత్తూరు మదనయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొప్పుల రమేష్, బొంకూరి పోశం, శనిగారపు కుమార్, చాట్ల రామారావు, సమ్మన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజశేఖర్, హరిబాబు, మిరియాల వెంకటేశ్వర్లు, డప్పు కళాకారులు చర్ల కుమార్, శంకర్ , ఇల్లందుల పోశం, దాసరపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా పాటలకు స్టెప్పులు వేసిన టిపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 15సంక్రాంతి సంబరాల్లో భాగంగా సంగారెడ్డి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ,మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పథంగులు ఎగుర వేసి కార్యకర్తలను ఉత్సాహ పరిచారు.జగ్గారెడ్డి తన స్టైలే వేరు అంటూ అందరి దృష్టిని ఆకర్షించేలా ఉంటారు. మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక రామ్ మందిర్ భక్త మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అందరితో కలిసి సరదాగా పతంగులను ఎగురవేశారు. అనంతరం కార్యకర్తలతో సినిమా పాటలకు స్టెప్పులు వేసి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తమ స్వంత నిధులు 30 లక్షల రూపాయలతో యజ్ఞశాల నిర్మించుటకు సంకల్పించి శిలాన్యాసము చేయడం జరిగింది

నర్సాపూర్ ప్రతినిధి జనవరి:15( తెలంగాణ దినపత్రిక ) శివంపేట మండలంలో శ్రీబగలాంబాయైనమః బుధవారం నాడు శివంపేటలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో గురువుగారు శ్రీశాస్త్రుల లక్ష్మీవేంకటేశ్వరశర్మ దంపతులు అమ్మవారిఅనుగ్రహాశీస్సులతో శృంగేరీ ఉభయ జగద్గురువుల అనుగ్రహాశీస్సులతో తమ స్వంత నిధులు 30 లక్షల రూపాయలతో యజ్ఞశాల నిర్మించుటకు సంకల్పించి శిలాన్యాసము చేయడము జరిగింది. మరియు ఈ రోజు దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మించుటకు ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ పురోహితులు శాస్త్రులపురుషోత్తమ శర్మ, ముసునూరి రమ్యాఅయ్యప్ప దంపతులు, స్థలదాత పబ్బారమేశ్ గుప్త, తాజామాజీ జెడ్పిటిసిపబ్బామహేశ్ గుప్త, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొడకంచి సుదర్శన్ గౌడ్ , శక్తిపీఠం కార్యనిర్వాహకులు, శ్రీసూర్యకుమార్ గౌడ్ ,శిల్పిశ్రీవాణీ బాలసుబ్రహ్మణ్యం, తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్, బాసంపల్లి పోచ గౌడ్, పంబాల సంతోష్, మరియు గ్రామస్తులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, హరి శంకర్





గౌడ్, దొడ్ల అశోక్, పంబాల విట్టల్, వంజరి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకబట్టి కార్మికురాలి ఆత్మహత్య...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 పురుగుల మందు తాగి ఇటుకబట్టి కార్మికురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆర్మూర్ మండలంలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్సపల్లి గ్రామ శివారులోని ఇటుకబట్టీలో పనిచేసే కార్మికురాలు చల్ల సీనమ్మ(45), భర్త మధ్య గొడవ కాగా.. మనస్థాపానికి గురైన ఆమె మంగళవారం రాత్రి పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

# కోడూరులో ఘనంగా సంక్రాంతి సంబరాలు



## - హాజరైన ఎస్సై దంపతులు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 15 పుల్కల్.మండల పరిధిలోని కోడూరు గ్రామంలో సంక్రాంతి సంబరాలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చిన్నారులకు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందులో మూడు విభాగాలు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ దంపతులు హాజరై పండగ విశిష్టత గురించి,జాగ్రత్తల గురించి వివరించారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ రాష్ట్ర నాయకులు సుభాష్ చందర్ గ్రామ మాజీ సర్పంచ్ భూమిరెడ్డి, గ్రామ పెద్దలు శ్యామయ్య, యువకులు శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత పై అవగాహన సదస్సు



తెలంగాణ పత్రిక జనవరి 15 దండేపల్లి మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్టీవో ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆటపాట కార్యక్రమం దండేపల్లి మండలం తాళ్లపేట సంతలో ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది వాహనదారులందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని వేగాన్ని అదుపులో ఉంచి బండి నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని ప్రజలంతా సురక్షితమైన గమ్యాన్ని చేరుకోవాలని ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తాళ్లపేట ప్రజలు సారధి కళాకారులు ముల్కల మురళి బీర్పూర్ శ్రీనివాస్ వెల్తురు పోషన్న వరకపురం రవికుమార్ వావిలాల నాగలక్ష్మి చేగుంట నిరోషా పాల్గొన్నారు,,

# గండి శ్రీనివాస్ జన్మదిన వేడుకలలో మార్కెట్ చైర్మన్ గంట



కేసముద్రం ప్రతినిధి, జనవరి 15( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండల కల్వల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి పాల్గొని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల పిచ్చయ్య గంట అశోక్ రెడ్డి సింగంశెట్టి ఏకాంతం బొగ్గుల శరత్ తదితరులు శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు

ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. పాక్ ఐఎస్ఐ మద్దతుతో ఖలిస్థానీ సానుభూతిపరులు ఆయనపై దాడి చేసేందుకు కుట్ర పన్నారని ఢిల్లీ పోలీసులను నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా తెలుస్తోంది. దీంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. భద్రతను సమీక్షించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు ఉందని వస్తున్న వార్తలపై కేజ్రీవాల్ స్పందించారు. దేవుడిపై తనకు ఉన్న విశ్వాసమే తన ప్రాణాలను కాపాడుతుందన్నారు.

# ఈనెల18న ములుగు జిల్లాలో జరగబోయే మహా సదస్సు విజయవంతం చేయండి

## - ఎంఎస్పి మండల ఇన్చార్జి వాయిలాల స్వామి మాదిగ

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి. 15 ములుగు జిల్లా వాజేడు మండలం చింతూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా. ఈనెల 18. న. ములుగు జిల్లాలో జరగబోయే మహాసదస్సును విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ పిలుపునిచ్చారు. అనంతరం మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7 న. జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతులతో హైదరాబాదులో జరగబోయే మహాసభను విజయవంతం చేయండి. ములుగు జిల్లా కేంద్రంలో సన్నాహ క సమావేశానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా వాజేడు మండలం చింతూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన



సమావేశానికి ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 7 న. జరగబోయే వేయి గొంతుల లక్ష డబ్బుల తో హైదరాబాదులో జరగబోయే షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని మహా ప్రదర్శన కోసం పాల్గొనేందుకు మండలంలోని ఉన్న అన్ని గ్రామాలకు సంబంధించిన మాదిగలు మరియు మాదిగ ఉపకులాలు హాజరై మన వాటను మనం దక్కించుకోవాలని విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో నష్టపోతున్నామని గత 30 సంవత్సరాల నుంచి జరుగుతున్న పోరాటం లో భాగంగా షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ పోరాటం అంతిమ దశకు చేరుకుందని హైదరాబాదులో జరగబోయే మహాసభ కార్యక్రమానికి వేలాదిగా హాజరుకావాలని ఆయన మాదిగలకు మరియు ఉప కులాలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిట్యాల రాకేష్ మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శిలేగల రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులుచిట్యాల బక్కయ్య మాదిగ,ఆవు నూరి సమ్మయ్య మాదిగ, తిప్పనపల్లి తరుణ్ మాదిగ ,ములకల సావిత్రి,మేడిచర్ల సుగుణ, ములకల రజిని మాదిగ, మరియు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ తరలిస్తున్న గంజాయి పట్టివేత

కేసముద్రం ప్రతినిధి, జనవరి 15( తెలంగాణ పత్రిక) మంగళవారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ తన సిబ్బంది తో కోరుకొండపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనికీచేయుచుండగా అనుమానస్పదంగా ఒక తెల్లని ఎర్టిగా( టి ఎస్ 0754)కారులో ఇద్దరు ఎండు గంజాయి రవాణా చేస్తుండగా1 పఠాన్ అస్లాం ఖాన్ %ం/శీ% అశ్రఫ్ ఖాన్ 28 , ముస్లిం, ఆటో డ్రైవర్ నూజివీడు, మరియు 2.వెదుల ప్రదీప్ కుమార్ తండ్రి, శ్రీనివాస మూర్తి, 32 బ్రాహ్మణ, క్యాబ్ డ్రైవర్ చల్లపల్లి, వైజాగ్ అను వ్యక్తులు అక్రమంగా వైజాగ్ దగ్గర గల సీలేరు నుండి హైదరాబాద్ ఎండు గంజాయి రవాణా చేయుచు%శీ%డగా వారిని అదుపులోనికి తీసుకొని వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో 05 కిలోల గంజాయిని ( విలువ రూ. 125000 /-) మరియు రవాణా చేస్తున్నటువంటి కారును, రెండు మొబైల్ ఫోన్ లను సీజ్ చేసి, నేరస్తులను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం




జరిగిందని సీఐ తెలిపారు. ఇట్టి విషయంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్యను కేసముద్రం ఎస్సై మురళీధర్ ను మరియు సిబ్బంది కానిస్టేబుళ్లు పి.రాజ , కె.రామకృష్ణ డి.మహేందర్ , బి.వెంకన్న కె,మధు ను, జిల్లా ఎస్పీ అభినందించారని తెలిపారు.

# బుజిరంపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:15( తెలంగాణ దినపత్రిక )సంక్రాంతి పండుగ సందర్భంగా గత మూడు రోజులుగా గ్రామ యువకులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో నాలుగు టీం లు పాల్గొనగా విన్నర్ గా కౌడిపల్లి గోపాల్ టీం, రన్నర్ గా వంగపల్లి వెంకటేశం టీం నిలిచారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ లో విన్నర్ మరియు రన్నర్ లకు రఘువీరా రెడ్డి, వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ సర్పంచ్ లు యాదాగౌడ్, లక్ష్మణ్ లు , పట్లోల సిద్ధి రాములుల చేతుల మీదుగా బహుమతుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రఘువీరా రెడ్డి, వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, మాజీ సర్పంచ్ లు యాదాగౌడ్, లక్ష్మణ్, పట్లోల సిద్ధి రాములు , మంగలి మధు, గాజుల నర్సింలు, ముక్క అనిల్, తునికి రమేష్, ముక్క పెంటయ్య, కౌడిపల్లి గోపాల్, వంగపల్లి వెంకటేశం, మహిపాల్, మహేందర్, కమ్మరి కృష్ణ, నెల్లి రమేష్ బుజిరం పేట, వెంకటాపూర్ , పీర్యా తాండా యువకులులిపాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సామల నరసయ్య... సమ్మయ్య గౌడ్





కేసముద్రం ప్రతినిధి, జనవరి 15( తెలంగాణ పత్రిక) మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని,మంగళవారం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ ని కలిసి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంపన్నులు కావాలని కోరుకుంటూ వారికి మిఠాయి అందజేసి సంక్రాతి, మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.కేసముద్రం మాజీ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నర్సయ్య, సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, వీరి వెంట కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 20 లోపు క్షేత్రస్థాయి సర్వే పూర్తి కావాలి



## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 15 మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తీర్ణాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే పై దిశా నిర్దేశం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిందించి అర్హత లేని వాటిని తొలగించే విధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలక్టర్ ఆదేశించారు. రైతు భరోసా పై సర్వే చేసేందుకు మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయాధికారి ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారన్నారు.ప్రతి గ్రామానికి రెవిన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తీర్ణాధికారి ఒక జట్టుగా వ్యవహరించి రెవెన్యూ గ్రామం ఆధారంగా జట్టు సభ్యులు అన్ని సర్వే నెంబర్లను సందర్శించి, వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని సూచించారు. ఇళ్ళు, రోడ్లు, పరిశ్రమలు నిర్మించుకున్న స్థలాలను వ్యవసాయ యోగ్యం లేని స్థలాలుగా గుర్తించాలని సూచించారు.లే అవుట్లు, భూసేకరణ చేసిన భూములను గుర్తించి వ్యవసాయ యోగ్యత లేని భూమిగ గుర్తించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే సందర్భంగా పంచాయతీ సెక్రటరీ, రెవెన్యూ సిబ్బంది భూమి లేని కూలీలు ఎవరైతే 2023-24 సంవత్సరంలో కనీసం 25 రోజులు పనిచేసి ఉన్నారో అలాంటి వారిని గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులు పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. రూపొందించిన జాబితాను జనవరి 21 నుండి 24 వరకు జరిగే గ్రామ సభలో పెట్టీ తీర్మానం చేయాల్సి ఉంటుంది.ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో గుర్తించిన 36206 కుటుంబాలను సందర్శించి నిబంధనలకు అనుగుణంగా, వాస్తవంగా అర్హత కలిగిన పేద కుటుంబాలను మాత్రమే గుర్తించి జాబితా రూపొందించాలని సూచించారు. కొత్త రేషన్ కార్డుల విషయంలో తుది జాబితాలో చోటు లభించిన 6647 కుటుంబాలను సందర్శించి వాస్తవికంగా అర్హత ఉన్నదా లేదా అనేది గుర్తించి అర్హత కలిగిన వారి జాబితా రూపొందించాల్సి ఉంటుందని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనేది నిబంధనలకు అనుగుణంగా చాలా పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు.సర్వే పూర్తి అయిన అనంతరం జనవరి 21 నుండి 24 వరకు సర్వేలో రూపొందించిన జాబితాను గ్రామ సభలో పెట్టీ ఆమోద తీర్మానం అందంతరం ఆన్లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పి సీఈఓ యాదయ్య, పి.డి గ్రామీణాభివృద్ధి శాఖ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.పి.ఒ సురేష్, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు, ఏ. ఈ. ఒ లు, మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ సెక్రటరీలు, సర్వే జట్టు సభ్యులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# ఢిల్లీలో రేవంత్ రెడ్డి సహా తెలంగాణ కాంగ్రెస్ నేతల కీలక సమావేశం

## - కేసీ వేణుగోపాల్ నివాసంలో సమావేశమైన ముఖ్య నేతలు
## - కేసీ వేణుగోపాల్‌తో వివిధ అంశాలపై చర్చించిన నేతలు
## - ఫిబ్రవరిలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని టీపీసీసీ చీఫ్ వెల్లడి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఇతర నేతలు ఢిల్లీలో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్య నేతల కీలక సమావేశం జరిగింది. సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ తదితరులు హాజరయ్యారు.దాదాపు గంటన్నర పాటు వీరు సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి వివిధ అంశాలపై వారు కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. మంత్రివర్గ విస్తరణ సహా ఇతర అంశాలపై వారు చర్చించారని తెలుస్తోంది.ఫిబ్రవరిలో తెలంగాణలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు



మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ సభ సూర్యాపేట లేదా ఖమ్మంలో ఉండే అవకాశం ఉందన్నారు. జనవరి చివరి నాటికి నామినేటెడ్, కార్పోరేషన్ చైర్మన్ల పోస్టులను భర్తీ చేస్తామన్నారు. మంత్రి వర్గ విస్తరణపై సీఎం, పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చించినట్లు చెప్పారు. ప్రజల్లో ఉండేవారికే డీసీసీ అధ్యక్ష పదవులు ఇస్తామని తెలిపారు.

# నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు





### - పర్చువల్ గా ప్రారంభించిన కేంద్రమంత్రి పీయూష్ గోయల్.
### - తెలంగాణ పసుపు రైతులకు నరేంద్ర మోడీ సంక్రాంతి గిఫ్ట్: కేంద్రమంత్రి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 నిజామాబాద్ జిల్లా కేంద్రంగా పసుపు బోర్డ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని నిఖిల్ సాయి హెూటల్లో పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఢిల్లీ నుండి పర్చువల్ గా జాతీయస్థాయి పసుపు బోర్డ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పసుపు బోర్డ్ చైర్మన్ పల్లె గంగారెడ్డి, పసుపు బోర్డు జాతీయ కార్యదర్శి పి.హేమలత, కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి కే సాంగ్ యంగ్ జోమ్ శేర్ప, జాతీయ పసుపు బోర్ డైరెక్టర్ రేమ శ్రీ, నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిల తో పాటు భారీగా పసుపు రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తెలంగాణ పసుపు రైతులకు ప్రధానమంత్రి మోడీ సంక్రాంతి గిఫ్ట్ గా పసుపు బోర్డు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని మోడీ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు 20 రాష్ట్రాలలో పసుపు పంట పండుతుందన్నారు. దేశవ్యాప్తంగా 30 రకాల పసుపు పంట సాగు అవుతుందని, పసుపు రైతులకు మేలు జరిగే విధంగా పసుపు బోర్డు ఏర్పాటు కావడం శుభసూచకమన్నారు. పసుపు బోర్డ్ చైర్మన్ గా గురుతర బాధ్యత మోపడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీ అరవింద్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెరవేర్చారని, పసుపు రైతుల తీరకాల వాంఛ నెరవేర్చి నరేంద్ర మోడీకి పాదాభివందనం చేశారు.పసుపు బోర్డ్ చైర్మన్ గా నియమితులైన పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ, దేశంలో బిజెపి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ ప్రాంతంగా పసుపు అత్యధికంగా సాగుతుందని, గత ఎన్నికల్లో ఇచ్చినా మీ మేరకు పసుపు బోర్డ్ ఏర్పాటు కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. తనపై ఉంచిన బాధ్యతను పసుపు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటానన్నారు.ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డిని పలువురు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఆలేటి ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



పాలకుర్తి జనవరి 15(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామ శివారు ఎల్లమ్మగడ్డలోని ఆలేటి ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, కుటుంబ సభ్యులు... అనంతరం ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ కార్యవర్గం.

## వాలీబాల్ టోర్నీలో పెంబట్ల జెట్టు గణ విజయం



సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జనవరి 14ఈ రోజు అర్పపల్లి గ్రామం లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది..టోర్నీ లో పెంబట్ల, లక్షమీదేవిపల్లె ఇరు జట్ల మధ్యలో ఫోటా పోటీ హెూరా హెూరీగా కొనసాగింది చివరికి విన్నర్స్ గా పెంబట్ల టీం నిలిచారు ,ఈ కార్యక్రమానికి పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా చూడాలి

### - మంత్రి కొండా సురేఖ





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 15ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్చి మంత్రి. కొండా సురేఖ. కలెక్టర్లను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని. మంత్రి కొండా సురేఖ. సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి 2025 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను. ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి కొండ సురేఖ, సంగారెడ్డి,మెదక్ సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు వల్లూరి క్రాంతి, రాహుల్ రాజ్,మిక్కిలినేని మను చౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల పై మంత్రి కొండా సురేఖ. కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ భారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వుంటుందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి కొండా సురేఖ. కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పనిచేసినవారు లబ్దిదారులుగా గుర్తించబడతారని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి మార్గదర్శకాల అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఆయా జిల్లాల్లోని జాబ్ కార్డుల వివరాలను మంత్రి కొండ సురేఖ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన పై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరీ 26 నాటికి లబ్దిదారుల జాబితాను వెల్లడించే విధంగా సన్నద్ధంగా వుండాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలతో సంప్రదించి. లబ్దిదారులు ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు. గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు 'వన్ రేషన్ %-% వన్ స్టేట్' గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు కావాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. కొత్తగా అమలు చేయనున్న పథకాలకు సంబంధించి ఎమ్మెల్యేలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాధానమిచ్చారు. పథకాలు అమలు నిరంతర ప్రక్రియని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు దక్కుతాయని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. నూతన పథకాల అమలుకు సంబంధించి. మండల స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను తీర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నియోజకవర్గాల స్థాయిలో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి, తనను చేర్చాలని, దీంతో పథకాల అమలు తీరును తెలుసుకోవడానికి తనకు అవకాశముంటుందని మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులకు కోరారు. సర్వసన్నద్ధంగా వుండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ హెచ్చరించారు. అతి త్వరలో మరో మీటింగ్ ద్వారా నూతన పథకాల అమలు పై కూలకషంగా చర్చిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో, ఉమ్మడి మెదక్ జిల్లా పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు. రెవేన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ





సిరిసిల్ల, జనవరి15,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా లో జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జనవరి 26 నుంచి 4 నూతన పథకాల అమలు వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తింపు 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జనవరి 26 నుంచి నూతనంగా 4 ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు సంబంధించి పాటించాల్సిన విధానాల పై సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్ఫరెన్స్ లో తీసుకున్న నిర్ణయాలు, ప్రభుత్వం జారీ చేసిన గైడ్ లైన్స్ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రైతు భరోసా కు సంబంధించి అధికారులు వ్యవసాయ యోగ్యమైన భూమో కాదా అని మాత్రమే పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబల కుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలించాలని అన్నారు. సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములను చెరువులు, కుంటలలో ఉన్న భూములను డి మార్కింగ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి, పరిశ్రమల అధికారి, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు సర్వే నెంబర్ల వారీగా అవ్వది భూములను డి మార్కింగ్ చేయాలని, పట్టణాలకు సమీపంలో పరిశ్రమలకు భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్ టెక్స్టైల్ పార్క్ ఆహార శుద్ధి పరిశ్రమ), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. రోడ్ల నిర్మాణానికి జరిగిన భూసేకరణ భూములు, మైనింగ్ కోసం అందించిన భూముల వివరాలను రైతు భరోసా నుంచి మినహాయించాలని, అర్హులైన ఏ ఒక్కరికి పథకం అందకుండా ఉండవద్దని, అదే సమయంలో అనర్హులకు ఎవరికి ప్రభుత్వ సహాయం ఆందవద్దని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన సిరిసిల్ల జిల్లాలో 9వేల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు లేదని తేలిందని, మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రొసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు కొన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్క్రూటినీ నిర్వహించి 13.93 లక్షల దరఖాస్తులను మొదటి విడతలో పరిశీలనకు జిల్లాలకు అందిస్తున్నారని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలకు వచ్చిన దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని, గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొని జిల్లా ఇంఛార్జి మంత్రి ఆమోదంతో ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేసే జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డి.ఆర్.డి.ఓ. శేషాద్రి, డి.ఏ.ఓ. అఫ్జలి బేగం, మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు తహసిల్దార్లు, వ్యవసాయ ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేనొక్కడిని చాలు.. ఒక్కొక్కడిని తరిమి కొడతా

తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీ వద్ద ఈరోజు హైడ్రామా చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. యూనివర్శిటీలోకి వెళ్లేందుకు వచ్చిన మనోజ్ ను పోలీసులు అడ్డుకున్నారు. కోర్టు ఆర్డర్స్ కారణంగా లోపలకు అనుమతించబోమని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మోహన్ బాబు బౌన్సర్లకు, మంచు మనోజ్ బౌన్సర్లకు మధ్య గొడవ జరిగింది. ఇరువర్గాలు ఒకరినొకరు కొట్టుకుంటూ, రాళ్ల దాడులు చేసుకున్నాయి. ఈ సందర్భంగా మీడియాతో మనోజ్ మాట్లాడుతూ... తాను గొడవ పడటానికి ఇక్కడకు రాలేదని... తాత, నానమ్మ సమాధులకు దండం పెట్టుకునేందుకు వచ్చానని తెలిపారు. విద్యార్థుల కోసం ప్రశ్నించినందుకు తనను ఇంట్లోకి కూడా రానివ్వకుండా అడ్డుకున్నారని విమర్శించారు. తన తల్లికి బ్రెయిన్ వాష్ చేశారని... పేపర్ల మీద మ్యాటర్ రాసి ఆమెతో సంతకం చేయించారని మనోజ్ తెలిపారు. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతారని... ఆమెకు ఏమీ తెలియదని చెప్పారు. తాము వస్తున్నామని తెలిసి ఢిల్లీ నుంచి బౌన్సర్లను తీసుకొచ్చారని మండిపడ్డారు. తానొక్కడిని చాలని... ఒక్కొక్కరిని తరిమి కొడతానని అన్నారు.మరోవైపు, ఈ సాయంత్రం యూనివర్శిటీలోకి మనోజ్ ను పోలీసులు అనుమతించారు. తన భార్య మౌనికతో కలిసి తాత, నానమ్మ సమాధులకు ఆయన దండం పెట్టుకున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## పసుపు బోర్డు ఏర్పాటుపై వినూత్నంగా కృతజ్ఞతలు...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 జిల్లాలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు కావడంలో విశేష కృషి చేసిన ఎంపీ అర్వింద్‌కు ఓ యువతి వినూత్నంగా కృతజ్ఞతలు తెలిపింది. నగరంలోని బోర్గాం(పి)కి చెందిన ఫొటోగ్రాఫర్ మల్లేశ్ కుమార్తె చిన్నకరి భవాని కోటగల్లీలోని జూనియర్ కళాశాలలో సెకండియర్ చదువుతోంది. పసుపు బోర్డు జిల్లాకు వచ్చిన సందర్భంగా అర్వింద్‌కు అభినందనలు తెలుపుతూ ముగ్గు వేసింది. అలాగే జాతీయ పసుపు బోర్డుకు జిల్లాకు చెందిన రైతు పల్లె గంగారెడ్డిని ఛైర్మన్‌గా నియమించడంపై ముగ్గులో హర్షం వ్యక్తం చేసింది. ఈ ముగ్గును స్థానిక బీజేపీ నాయకుడు యాదాల నరేశ్ ఇంట్లో వేయగా ఎంపీ అర్వింద్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి





**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత**

సిరిసిల్ల, జనవరి15, (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పిలుపు నిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన కూనవేణి నర్సయ్య గ్రామ సర్వే నెంబర్ 464/4లో గల 5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బుస్స లింగం గ్రామ సర్వే నెంబర్ 365/అ/2లో ఎకరం ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ వివరించారు.జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ...

**-రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ గూడ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో**

సిరిసిల్ల జనవరి 15 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో తెలంగాణ పత్రిక సిరిసిల్ల జిల్లా సిబ్బంది బుధవారం రోజున క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పత్రిక ప్రేక్షకులకు వారధిగా ప్రభుత్వ వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ గూడ రమేష్ రెడ్డి , ఆర్ సి రిపోర్టర్ వేములవాడ రేగురి లక్ష్మణ్ , సిరిసిల్ల ఆర్ సి రిపోర్టర్ తుపాకుల సంతోష్ , బోయిన్పల్లి మండల్ రిపోర్టర్ మహేష్ , చందుర్తి రిపోర్టర్ కార్తీక్ ముదిరాజ్ ,



గంభీరావుపేట మండల రిపోర్టర్ సిరిపురం అంజయ్య , కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సురేందర్ , గంగాధర్ మండల రిపోర్టర్ రంజిత్ , తంగాలపల్లి రిపోర్టర్ శ్రీనాథ్ , చిన్నకోదూరు మండల్ రిపోర్టర్ స్వామి ముదిరాజ్ , సంజీవ్ , తదితరులు పాల్గొన్నారు.

# సత్తయ్యను ప్రమర్శించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరిశెట్టి తిరుపతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 15రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజేసింగావరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొండ్ల సత్తయ్య అనారోగ్యంతో కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరిశెట్టి తిరుపతి వారినీ పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం సత్తయ్య కు 5000 అందించారు వీరితో పాటు మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ అంజిరెడ్డి 2000 ప్యాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి 2000 లను అందించారు అనంతరం డాక్టర్ కలిసి మెరిగల చికిత్స అందించాలని కోరారు వీరి వెంట మాజీ సర్పంచ్ పూజం భూమరాజు ఉన్నారు



# సంక్రాంతి పర్వదినాన బస్టాండ్ లో ముగ్గుల పోటీలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని %u+టా=జ% కొత్త బస్టాండ్ ఆవరణలో బస్టాండ్ కంట్రోలర్ తోడేటి చంద్రయ్య అధ్యక్షతన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ముఖ్య అతిథులుగా సిరిసిల్ల డిపో మేనేజర్ %టా% ప్రకాష్ రావు మాట్లాడుతూ మీ అందరి సహకారం తో బస్టాండు అభివృద్ధి కి కృషి చేస్తాను అన్నారు పోలీస్ శాఖ నుండి ఏఎస్ఐ వీరయ్య కలసి తో మహిళలు వేసిన ముగ్గులను పర్యవేక్షించి 1 బహుమతి మల్యాల ప్రియాంక మద్దెల నవిత 2 బహుమతి జంగ టిన జీడి కావేరి టేకుమళ్ళ పావని 3 నల్ల బృందావని రెడ్డిమల్ల కీర్తన టేకుమల్లభరణి కన్సోలేషన్ బహుమతిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి దాసరి గురు సాయి మరియు గ్రూప్ యువకులకు పోటీలో పాల్గొన్న మహిళలకు నగదు బహుమతులు అందజేసినారుఅనంతరం వచ్చిన అతిథులకు దోసల గూడెం కు చెందిన 5 సంఘుల అధ్యక్షులకు శాలువాలు




పూలమాలలతో సత్కరిస్తు మెమోంటోలు బహుమతులు అందజేశారుఈ కార్యక్రమంలో సంఘుల అధ్యక్షులు దోసాల ఉపేంద్ర టేకుమల్ల బాలయ్య బొంబాయి మల్లేశం గాదం శంకర్ తోడేటి సుదర్శన్ తోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నంది అవార్డు గ్రహీత నర్సయ్య గౌడ్ కు సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 15రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవా



కార్యకర్త తెలుగు వెలుగు నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ కు మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమంలో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు ఈ సన్మాన కార్యక్రమంలో నర్మాల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు రాజుపేట మాజి సర్పంచ్ అల్లే సత్యం గంభీరావుపేట మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎగదండి స్వామి సామాజిక సేవా కార్యకర్త బొంగు మల్లేశం యాదవ్ బరిగల శ్రీనివాస్ పిట్ల శ్రీధర్ జి నాగరాజు పిట్ల లక్ష్మణ్ సతీష్ భాస్కర్ గణేష్ వెంకటేష్ తదితరులు ఉన్నారు

# మాజీ కార్పొరేటర్ బి ఆర్ ఎస్ నాయకుడు 14 డివిజన్ కార్పొరేటర్ లంక రవి మృతి..

కరీంనగర్ తెలంగాణ పత్రిక జనవరి 15కరీంనగర్ పరిధిలో బిఆర్ఎస్ నాయకుడు 14వ డివిజన్ కార్పొరేటర్ గా ఐదు సంవత్సరాలు సేవలందించిన లంకరవీందర్ ఆకస్మిక మృతి చెందడం జరిగినది అతని పార్థివ దేహానికి కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్ సరల్ల ప్రసాద్ మరియు బి ఆర్ ఎస్ నాయకులు బత్తుల శ్రీధర్ టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి నివాళులు అర్పించడం జరిగినదిఈ సందర్భంగా డివిజన్ ప్రజలు లంక రవీందర్ అందించిన సేవలను



గుర్తు చేసుకున్నారు ఇందిరానగర్ కూరగాయల మార్కెట్ ఏర్పాటు కొరకు మరియు పార్కు కొరకు ఎనలేని సేవలందించి వాటిని ఏర్పాటు చేయడం జరిగినదని గుర్తు చేసుకున్నారుడివిజన్ లో కూడా ఎన్నో అభివృద్ధి పనులను చేసి ప్రజల మన్నలను పొందిన వ్యక్తిగా రవి నిలిచాడని తెలిపారువారి కుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసారు

# వడాయిగూడెం గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు..





**-ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేత**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 15యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో బుధవారం రోజు దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ నేతృత్వంలో గ్రామ బొడ్రాయి సెంటర్ లో ఘనంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామ మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన ఎరుకల ప్రవళిక మొదటి బహుమతిగా 9 వేల రూపాయలు గెలుపొందగా , రెండవ బహుమతిగా 6 వేల రూపాయలను కోట సత్యమ్మ , మూడవ బహుమతిగా కావ్య రంజిత్ 3 వేల రూపాయలను బహుమతులను టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు సుమారు 500 రూపాయల విలువగల చీరలను అందజేశారు.గ్రామ బొడ్రాయి సెంటర్లో గంగిరెద్దులతో డోడు బసవన్నలు సయ్యాటలాడారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ వడాయిగూడెం గ్రామంలో గత పది సంవత్సరాలుగా దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని , పోటీలలో గెలుపొందిన వారికి మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను ఈ సంవత్సరం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మరియు కౌన్సులేషన్ బహుమతుల క్రింద 10 మందికి ప్రెషర్ కుక్కర్లను అందజేశారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామంలో అనేక కార్యక్రమాలతో పాటు బొడ్రాయి సెంటర్లో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. గ్రామ మహిళలు ఇంతే ఆదరణతో భవిష్యత్తులో దుర్గామాత ఉత్సవ కమిటీ నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ గౌడ్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బబ్బురి సురేష్ , దుర్గామాత ఉచ్చ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్, గ్రామ మాజీ సర్పంచ్ కోట పెద్ద స్వామి,ఎమ్మార్పీఎస్ నాయకులు , నోముల నరసింహ (సీఈవో) , గ్రామ మాజీ వార్డు సభ్యులు , మాజీ కోఆప్షన్ సభ్యులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపేటలో అడువాల మల్లారెడ్డి ని పరామర్శించిన డాక్టర్ పేట భాస్కర్

మల్లాపూర్: జనవరి 15 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామంలో మున్నునుకాపు సంఘ నేత అడువాల మల్లారెడ్డి తండ్రి రాజన్న ఈమధ్యనే మృతి చెందగా తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పరామర్శించారు.బుధవారం రాఘవ పేట లోని తన నివాసంలో రాజన్న మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్న పేట భాస్కర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మున్నునుకాపు సంఘం రైతు విబాగం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్,రాము తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 25న జరిగే భారీ బహిరంగ సభ ప్రదర్శనలో పాల్గొనండి...

**-సిపిఎం బహిరంగ సభ పోస్టర్ విడుదల**
**-సిపిఎం ఎర్రజెండా మహాసభలకు ముమ్మర ఏర్పాట్లు.ఈనెల 17న జిల్లా వ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు**
**-జనవరి 25న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ రాకా**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 15సంగారెడ్డి పట్టణంలో తొలిసారిగా జరుగుతున్న సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మసభలను జయప్రదం చేయాలని, ఈ సందర్భంగా జనవరి 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభ- ప్రదర్శనలో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సిపిఎం ప్రతినిధి బృందంతో కలిసి బహిరంగ సభ పోస్టర్ను కేవల్ కిషన్ భవన్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఈ నెల 17న జిల్లావ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 25న సంగారెడ్డి ఐ బి నుండి జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభ లో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు తో పాటు




సిపిఎం జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో సిపిఎం బలమైన కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలు నిర్వహించి ప్రజల మద్దతు పొందిందన్నారు. ఇప్పటికే సిపిఐ(ఎం) విధానాలు, పోరాటాలు, ఎర్రజెండా గొప్పదనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి మహాసభల ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎర్రజెండా మహాసభలకు సహకరిస్తున్నారని తెలిపారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో సిపిఎం పని చేస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరం మల్లేశం, మానిక్, సాయిలు, నర్సింలు, నాయకులు కృష్ణ, భూషణం, కొండల్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామగిరి గ్రామస్తుల ఔదర్యం...

**-రావిరాల వరద బాధితులకు దుప్పట్లు వితరణ..**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 15: మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన 150 మంది వరద బాధితులకు శ్రీరామగిరి గ్రామస్తులు సంక్రాంతి పురస్కరించుకొని మంగళవారం దుప్పట్లు వితరణ చేశారు.మాజీ పట్వారి జనార్ధన రావు మనవడు శ్రీనాథ్ కుమారుడు శ్రీకేతన్ సైతం అమెరికాలో ఉంటూ శ్రీరామగిరికిచెందిన15మందితోకలిసితనవంతువిరాళమందించాడు. గతంలోనూ ఇదే గ్రామానికి చెందిన ఉషాకర్ నిర్మాణ సంస్థ సహకారంతో 350 మందికి నిత్యావసర సరుకులు అందజేశారు.ప్రజా వైద్యులు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డా.ఆదూరి కళాధర్ రాజు,వివేకానంద సాంస్కృతిక సమితి



అధ్యక్షులుఅభ్యుదయకవిబొమ్మిడివినోద్రెడ్డిమాట్లాడుతూ..భవిష్యత్తులో మరింతసహాయంఅందించనున్నట్లుతెలిపారు.కార్యక్రమంలో సమితి ప్రతినిధులు జి నరేష్, రాములు,డి మనోజ్ఞదితరులు పాల్గొన్నారు.

# వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్ 9 ద్విచక్ర వాహనాలు రికవరీ...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 వరుస వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తున్ని అరెస్టు చేసినట్లు వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు.దొంగతనాలు చేసి జైలు కి వెళ్లి న తన ప్రవర్తన మార్చుకోకుండా, మళ్ళీ హైదరాబాద్, నవీపేట్, బోధన్, నిజామాబాద్ ల లో మోటార్ సైకిల్స్ దొంగతనాలు చేస్తున్న జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కు చెందిన షేక్ ఆదిల్ అనే వ్యక్తి ని బుధవారం నిజామాబాదు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకొని విచారించగా అతను చేసిన దొంగతనాలు ఒప్పుకొని, దొంగతనం చేసిన మోటార్ సైకిల్స్ ని చూపించగా, (9)



బైక్ లను రికవరీ చేసి నేరస్తున్ని కోర్టు లో హాజరు పరిచినట్లు వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు..

# గట్టుబుత్కూరు, తాడిజెర్రి మీదుగా గర్షకుర్తి గ్రామానికి వచ్చే రోడ్డు గుంతలు వల్ల ప్రజల కు ఇబ్బందులు

**-దూలం కళ్యాణ్**

గంగాధర తెలంగాణ పత్రిక జనవరి 15: గంగాధర పరిధిలో దూలం కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి విషయం తెలుపగా ప్రజలకు ఇబ్బంది అవుతుంది అంటే సమస్య కచ్చితంగా పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది మరియు నూతనంగా ఎన్నికైన బూత్ అధ్యక్షులకు అన్న గారి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీపతి చంద్రశేఖర్ శక్తి కేంద్రం ఇన్చార్జులు ఆంజనేయులు దాసరి సర్వు శ్రీనివాస్ మహేష్ జాతరగొండ బూత్ అధ్యక్షులు కత్తి లక్ష్మణ్, శ్రీశైలం, రాపాల సుభాష్,గుండ రాజు నాయకులు సిరిమల్లె వెంకటేష్,పడితపల్లి



# పొరండ్ల రాజేష్ సన్మానించిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు మిత్ర బృందం


(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 15) వాసన్ %వఎవ% కేర్ హాస్పటల్లో చిరు ఉద్యోగిగా జాయిన్ అయి అంచలంచలుగా ప్రస్తుతం ఇప్పుడు బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తున్న శ్రీ రాజేష్ గారు చర్ల మండలంలో ఒక కు గ్రామం లో జన్మించిన శ్రీ రాజేష్ ఖమ్మం పట్టణం నందు విద్యాభ్యాసం పూర్తి చేసి ఒక చిరు ఉద్యోగిగా జాయిన్ అయిన శ్రీ రాజేష్ తర్వాత కాలక్రమంలో తన మంచితనంతో తన యొక్క విజ్ఞతతో అంచలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అని లక్కరాజు ఫణి కుమార్ రాజేష్ శ్రీ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి చేత జరిగిన సన్మాన సమయమునందున కొనియాడారు బీరెల్లి జానకి



రెడ్డి ,సునీత , శ్రీనివాస్ మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు , శ్రీ రాజేష్ ఇంకా ఎంతో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది ఇట్లు మిత్రబృందం

# మహా కుంభమేళాకు ఇందూరు యువకుడి పాదయాత్ర

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళ.. 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ సంరంభానికి ప్రతి ఒక్కరికి వెళ్లాలని ఉంటుంది. అయితే జిల్లాకు చెందిన గోపి కుమార్ అందరికంటే ప్రత్యేకంగా వెళ్లాలని భావించాడు. అనుకున్నదే తడువుగా నిజామాబాద్ నుంచి ప్రయాగ్ రాజ్ వరకు పాదయాత్రగా వెళ్లాడు. కుంభమేళా కొనసాగే 45 రోజులపాటు అక్కడే ఉండి సేవ చేయనున్నాడు.నిజామాబాద్ లోని ఇంద్రాపూర్ కి చెందిన లక్ష్మి, గంగాధర్ దంపతుల కుమారుడు గోపి కుమార్. చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో కుటుంబ బాధ్యతలను భుజాన ఎత్తుకున్నాడు. టిఫిన్ సెంటర్ ను నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శివుడి భక్తుడైన గోపి నడుచుకుంటూ మహా కుంభమేళాకు వెళ్లాలని భావించాడు. కుటుంబ సభ్యులు మేనమామ ప్రోత్సాహంతో పాదయాత్ర ప్రారంభించాడు. నిత్యం 60 కి. మీ. నడక.గోపి కుమార్ డిసెంబర్ 13న పాదయాత్ర ప్రారంభించాడు. ప్రతిరోజూ 50 నుంచి 60 కిలోమీటర్లు నడిచాడు. మొత్తం 22 రోజుల్లో ప్రయాగ్ రాజ్ చేరుకున్నాడు. అలాగే మధ్యలో అయోధ్య,



కాశీ, చిత్రకూట్ ఆలయాలను దర్శించుకున్నాడు. నిజామాబాద్ నుంచి సుమారు 1100 కిలోమీటర్లు నడిచి, తన పాదయాత్రను జనవరి 3న పూర్తి చేశాడు.45 రోజుల సేవమహా కుంభమేళాకు పది రోజుల ముందే ప్రయాగ్ రాజ్ చేరుకున్నాడు. కుంభమేళా ప్రారంభమైన రోజు అక్కడి ఆధ్యాత్మిక వాతావరణం చూసి 45 రోజులపాటు సేవ చేయాలని భావించాడు. దీంతో అఖాడాలకు, ఆర్మీ అధికారులకు కేటాయించిన టెంట్లో ఉండడానికి అనుమతి పొందాడు. అక్కడే ఉంటూ అన్నదాన కార్యక్రమాలకు సాయం చేయడం, వచ్చే భక్తులకు సలహాలు సూచనలు ఇవ్వడం, నది వద్ద ప్రమాద హెచ్చరికలు చెబుతూ వాలంటీర్ గా కొనసాగుతున్నాడు.దేవుడి అనుగ్రహం తోనే నడిచా..–గోపి, నిజామాబాద్భగవంతుడి అనుగ్రహంతో 1100 కిలోమీటర్లు పాదయాత్ర చేశాను. మధ్యలో ఎందరో కలిశారు. చాలామంది నాకు సాయం చేశారు. ముస్లింలు కూడా ఆహారాన్ని అందజేశారు. మహా కుంభమేళా ఒక అద్భుతం, చూడడానికి రెండు కళ్లు సరిపోవు. 45 రోజులపాటు ఇక్కడే ఉంటూ సేవ చేయాలని అనుకున్నాను.

# ఎస్సారెస్పీ కాల్వకు మళ్లీ గండి....





(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 15: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం శివారు మీట్యా తండా సమీపంలోని మర్రికుంట తండా దగ్గర శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చెందిన డిబిఎం 48 కెనాల్ కు చెందిన 10 ఆర్ 1 కాలువ కు గతంలో తెగినపక్కనేమంగళవారంమళ్లీగండిపడింది.అధికారులకు సమాచారం ఇవ్వడంతో నీరు రాకుండా ఆపి చేశారు. ఇప్పటికే గండి మూలంగా వేసంగి సాగు కోసం రైతులు రమ స్సింగ్, మాన్సింగ్ ఇటీవలే వేసిన వరి నాటు కొట్టుకుపోయింది.దీంతో వారు కన్నీటి పర్యంతమయ్యారు.మకర సంక్రాంతి రైతులు సంతోషంగా కుటుంబాలతో గ డుదామనుకుంటే కాలువ తెగిపోవడంతో ఆందోళనకు గురయ్యారు.మధ్యాహ్నం సమయంలో కాలువ తెగడంతో రైతులు గుర్తించారు అదే రాత్రి సమయంలో అయితే భారీగా నష్టం జరిగేదని ఆవేదన వ్యక్తం చేశారు. కా గా గత 4 మాసాల క్రితం వర్షాలకు గండిపడిన పక్కనే ప్రస్తుతం కాలువ తెగిపోగా ఇటీవలే మట్టితో పూడ్చి మరమ్మతు చేశారు.ఇంకా దానికి సిమెంట్ పనిచేయలేదు. వెంటనే గండిని పూడ్చి మరమ్మతులు పూర్తిస్థాయిలో చేసి వేసంగి పంటలకు నీరందించాలని రైతులు కోరుతున్నారు.

# ఆదివాసీ యూత్ కమ్మిటి మండల స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రధమ బహుమతి సాధించిన రామన్నగూడెం జట్టు...


ఏటూరునాగారం జనవరి15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:సంక్రాంతి పండుగ సందర్భంగా ఏటూరునాగారం మండలంలోని శివాపురం గ్రామంలో ఆదివాసీ యూత్ కమిటీ నిర్వహించిన ఏటూరునాగారం,వాజేడు మండల కబడ్డీ ఆటల పోటీల్లో సత్తా చాటిన రామన్నగూడెం కబడ్డీ జట్టు ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. రెండు మండలాల నుండి పోటీలకు వచ్చిన పలు జట్టులు తలపడగా మొదటి నుండి ఫైనల్ వరకు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ క్యాప్టెన్ చైతన్య ఆధ్వర్యంలో ఏకతాటిగా ఆడుతూ ఫైనల్లో శివాపురం, రామన్నగూడెం జట్లు తలపడగా శివాపురం జట్టు మీద రామన్నగూడెం జట్టు పోరాడి ఉత్తమ ప్రతిభతో ప్రధమ బహుమతితో పాటు 10000 వేల రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకొని కూతతో ఈలలు వెపించింది.7 గురు టీమ్ సభ్యులు అద్భుతమైన పాయింట్లను సాధించినట్లు క్యాప్టెన్ చైతన్య తెలిపారు.



గ్రామ స్థాయి నుండి మండల,జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి గ్రామ యువతకు,గ్రామనికి మంచి పేరు తీసుకొచ్చి మంచి స్థానంలో స్థిరపడాలని గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఈ కబడ్డీ జట్టులోపాల్గొన్నక్రీడాకారులుచైతన్య,రాజు,ప్రసాద్,శ్రీకాంత్,దుర్గాప్రసాద్,రాకేష్,నరేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిపై పోస్టర్ల కలకలం...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిపై పోస్టర్లు వెలిసిన ఘటన ఆర్మూర్ నియోజకవర్గంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్‌లో బుధవారం 'ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి మా నియోజకవర్గానికి రావొద్దు' అంటూ పోస్టర్లు అతికించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదంటూ పోస్టర్లలో వివరాలు పేర్కొంటూ ఏర్పాటు చేశారు. కాగా.. వీటిని బీజేపీ నాయకులు తొలగించారు.



# ముగిసిన జిల్లా స్థాయి షటిల్ పోటీలు..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 15: సంక్రాంతి పురస్కరించుకొని మండలంలోని కోమటిపల్లి గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ పోటీలు మంగళవారం రాత్రి ముగిశాయి.ప్రథమ-ద్వితీయ స్థానాలను కేసముద్రం మండలం కల్వల గ్రామం కైవసం చేసుకోండి.ఫస్ట్ ప్రైజ్ కేశవ్ పటేల్-శ్రీకాంత్ లు,సెకండ్ ప్రైజ్ బొగ్గుల రాజేష్-గండి సాయిచంద్ లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ రావుల మల్లేశం నుంచి అందుకున్నారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్..





**-చిన్నారులకు కైట్స్, దారాల పంపిణీ**

హుజురాబాద్ జనవరి 15 (తెలంగాణ పత్రిక)తెలుగు వారి అతి పెద్ద పండుగ అయిన సంక్రాంతిని పురస్కరించుకొని జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు గాలిపటాలను, దారాలను ఉచితంగా పంపిణీ చేశారు. సంక్రాంతి పర్వదినాన సంతోషంగా పిల్లలు, పెద్దలు హాయిగా పండుగ జరుపుకునేందుకు పిల్లల్లో ఉత్సాహం నింపేందుకు వాసవి క్లబ్ వారు కైట్ ఫెస్టివల్ నిర్వహించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. పండుగలు ప్రతి ఒక్కరిలో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని, బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు అందరితో కలిసి హాయిగా సమయం గడిపేందుకు చక్కటి అవకాశం లభిస్తుందని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు. చిన్నారులతో పాటు పెద్దలు, జమ్మికుంట పట్టణ స్థానికులు, ఇతర గ్రామాల నుంచి పలువురు ఈ ఫెస్టివల్‌లో పాల్గొనడంతో పాటు తిలకించేందుకు ఆసక్తి కనబరిచారు. కైట్ ఫెస్టివల్ నిర్వహించిన వాసవి క్లబ్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కనుమ పండుగ సందర్భంగా సమీపంలోని గోషాలకు వెళ్లి గోవులకు ఆహారాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షుడు , కార్యదర్శి, కోశాధికారి, వాసవి క్లబ్ జిల్లా బాధ్యులు, సభ్యులు అందరూ కైట్ ఫెస్టివల్‌కు హాజరై విజయవంతం చేసినందుకు క్లబ్ తరఫున సభ్యులు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# రైతు శ్రీకాంత్ రెడ్డి దీక్ష విరమణ....

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 15.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎదుట మాస్టర్ ప్లాన్ లోని ఇండస్ట్రియల్,గ్రీన్ జోన్ లను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ రైతు శ్రీకాంత్ రెడ్డి చేపట్టిన అమరన నిరాహార దీక్ష ను మూడో రోజు రైతుల అభిప్రాయం మేరకు రైతు శ్రీకాంత్ రెడ్డి దీక్షను విరమించారు. ఈ సందర్భంగా రైతు శ్రీకాంత్ రెడ్డి కి రైతులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈనెల 19 న అడ్లూర్ ఎల్లారెడ్డి లో రైతు కార్యచరణ కమిటీ 8 గ్రామాల రైతులం సమావేశమై మొదటగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డిలను కలిసి జీవో రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, రద్దు చేసిన జీవో కాపీనీ తమకు అందజేయాలని కోరనున్నట్లు రైతులు



తెలిపారు. వినతి పత్రాలు ఇచ్చిన వారు స్పందించకపోతే రోజుకో గ్రామంలో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు రైతులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలివ్వాలి..

**-ఎమ్మెల్యే మురళీ నాయక్ కు వినతి.**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 15: ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగాలివ్వాలని కోరుతూ ఎమ్మెల్యే మురళి నాయక్ కు బుధవారం జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కళాకారులు చెప్పారు. అనంతరం రేపు(శుక్రవారం) హనుమకొండ నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో జరిగే పాటల పల్లకి ప్రోగ్రాం పోస్టర్ను ఆవిష్కరించారు.కార్యక్రమంలోసంఘం అధ్యక్ష కార్యదర్శులు కేదాస్ రమేష్,పగిడి పాల వెంకటరావు, పంజాల బుచ్చి రాములు మెరుగు



భద్రయ్య పసునూరి జంపయ్య గాడుదు ల వీరన్న ఉప్పలయ్య స్వప్న శ్రీనివాస్ హరిత భాగ్యలక్ష్మి రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# నంది అవార్డు గ్రహీతకు సన్మానం..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో తెలుగు వెలుగు లో నంది అవార్డు గ్రహీత మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ ను పలువురు శాలువాలతో జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన మల్లుగారి నర్సయ్య గౌడ్ గత 46 సంవత్సరాలుగా విశిష్ట సేవలను అందించిన సేవలను గుర్తించిన తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ నంది అవార్డుతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి జర్నలిస్ట్ ధ్యాన బోయిన శ్రీరామ్ గణపురం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస చారి సామాజిక సేవా కార్యకర్త బొంగు మల్లేశం



యాదవ్ కిష్టయ్య తదితరులు ఉన్నారు.

# సెలవుల్లో ఎడపల్లి ఎస్సై.. మళ్లీ రాక అనుమానమే!

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 కమిషనరేట్‌లోని ఎడపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై వంశీకృష్ణ లాంగ్ లీవ్ పెట్టి వెళ్లారు. రెండ్రోజుల నుంచి ఆయన విధులకు హాజరు కావట్లేదు. అనారోగ్య కారణాలతో నెల రోజుల పాటు సెలవులపై వెళ్తున్నట్లు ఉన్నతాధికారులకు తెలిపినట్లు సమాచారం. తిరిగి ఆయన విధుల్లో చేరకపోవచ్చని సమాచారం.



# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గా ఎన్నికైన సుద్దు అమృత సురేందర్ కు ఘన సన్మానం

మల్లాపూర్: జనవరి 15 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామానికి చెందిన సుద్దు అమృత సురేందర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మున్నునుకాపు సంఘ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు.బుధవారం రాఘవ పేటలో అమృత నివాసంలో అమృత సురేందర్ లను కలిసిన పేట భాస్కర్, మున్నునుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు విబాగం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి దెశెట్టి రాజరెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నత్తి రాము,ఎదులపురం రమేష్



లు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ సుద్దు అమృత సురేందర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులకు ఎదగాలని అశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# గంభీరావుపేటలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 15 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఉదయం నుండి ఆడపడుచులు ఇంటి ముందు అందమైన ముగ్గులు వేస్తూ గొబ్బెమ్మలు పూలతో సంక్రాంతికి ఆహ్వానం పలికారు మండలంలోని ప్రతి గ్రామంలో ఎక్కడ చూసిన బసవన్న సన్నాయి భాజాలతో గడపలను తట్టుతూ పాటలు కనిపించాయి సంక్రాంతి రోజున బసవన్న ఆశీర్వాదాలు తీసుకున్నారు సంక్రాంతికి ప్రత్యేకంగా చెప్పుకునే పతంగులను ఎగరవేస్తూ ప్రతి ఒక్కరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు పలు ఆలయాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు



# ముత్యం పేటలో ముగ్గుల పోటీ బహుమతులు అందజేత

మల్లాపూర్ జనవరి 15 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలంలోని ముత్యంపేటలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తెడ్డు ఆనంద్ సురక్ష న్యాయవాద దంపతులు ముగ్గుల పోటీల నిర్వహించినారు. 104 మంది ముగ్గుల పోటీలలో పాల్గొన్న రు. నలుగురు విజేతలు ఎంపిక చేసి వారికి బహుమతులు చేసినారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల రాజారెడ్డి, ఎలేటి వెంకటేశ్వర్ రెడ్డి, మారు ఆనంద రెడ్డి,ఏలేటి నరేందర్ రెడ్డి, దౌడే గంగ నరసయ్య, తేలు సాయికుమార్, వాకిటి వేణుగోపాల్, కొమ్ముల రాజు, గడ్డం భూమారెడ్డి, బూస చిన్న రాజంతోపాటు పలువురు పాల్గొన్నారు.



# సలీమ'ఆపరేషన్ కు"ఎన్జిఎఫ్"రూ.1లక్ష వితరణ.

**-లివర్ మార్పిడి ఆపరేషన్ కు హెల్ప్ చేయండి.**

**- ఎన్జిఎఫ్ అధ్యక్షులు యాకాంతంగా గౌడ్.**

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 15: లివర్ డ్యామేజీతో బాధపడుతున్న ఎండి సలీమాకు ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కు తోచిన విధంగా ఆర్థిక సహకారమందిద్దామని ఎన్ జి ఎఫ్ అధ్యక్షులు యాకాంతం గౌడ్ దాతలకు వినమ్రతాపూర్వక పిలుపునిచ్చారు.మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి న్యూ జనరేషన్ ఆఫ్ ఫెడరేషన్ సంస్థ 32 మంది సభ్యులు బుధవారం అందజేసిన రూ.1,00000 నగదు సలీమకు అందజేశారు.ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. ఉన్న ఊరు కన్నతల్లి నినాదంతో ఏర్పాటు చేసుకున్న ఎంజిఎఫ్ 32 మందితో కొనసాగుతోందని,సలీమ కుమారుడు షరీఫ్ తో సహా తామందరం ఆపదలో ఉన్న ఎందరికో అండగా నిలిచామన్నారు. సలీమకు లివర్ ఆపరేషన్ కోసం రూ.30 లక్షలు ఖర్చు అవుతాయని వైద్యులు



చెప్పడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు.దాతలు సహాయమందించి ప్రాణదాతలుగా కావాలని కోరారు.కార్యక్రమంలో ఎన్ జి ఎఫ్ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి శ్రీనివాసాచారి,దిలీప్ కుమార్,చిర్ర వెంకట్,చందు,బొల్లు అశోక్ కుమార్,పెరుమాండ్ల సుమన్,అజయ్,అజీమ్, ఉమేష్,శ్రీపాల్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన జీజీహెచ్ సూపరింటెండెంట్.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15 నగరంలోని జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా పి శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పిడియాట్రిక్ హెచ్‌వోడీగా ఉన్న శ్రీనివాస్‌ను ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనను ఆస్పత్రి సిబ్బంది సన్మానించారు.



# జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఇందూర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు...





నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 15 జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఇందూర్,జేసిఐ అలుమ్ని క్లబ్ ఆద్వర్యంలో మంగళవారం నిజామాబాదు నగరంలోని ఇంద్రాపూర్ లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జేసిఐ ఇందూర్ అధ్యక్షురాలు పెందోటి గౌతమి,కార్యదర్శి కె.జైపాల్,ప్రోగ్రామ్ చైర్మెన్ కోడూరు శ్రీనివాస్,జోన్ ఆఫీసర్ నయన్,జేఏసి ఉపాధ్యక్షులు జిల్కర్ విజయానంద్,పూర్వాధ్యక్షులువిజయానంద్,వీరబ్రహ్మం,పి.చంద్రశేఖర్,గంగాదాస్,లావణ్య,మనోజ్,సభ్యులునాగేందర్,నాగరాజు,నిపున్,స్వరూప్ పాల్గొన్నారు

# అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ.

**-జనవరి 26 నుంచి నాలుగు**
**-నూతన పథకాల అమలు.**
**-16 నుండి 20 వరకు గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించాలి.**
**జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మొద్దు.**
**-కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.**
**-నెంబర్ 1800 425 7109 ని**
**-సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.**
**-జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జనవరి15 తెలంగాణ పత్రిక జిల్లా స్టాపర్:అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ, 16 నుండి 20 వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున ండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, జనవరి 16 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలండర్ ఆవిష్కరణ

కరీంనగర్ జిల్లా తెలంగాణ పత్రిక జనవరి 15:కరీంనగర్ కేంద్రంలోఈ రోజు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా కాలమానిని శ్రీ కుందరపు మహేశ్వర్, ఆర్డిఓ కరీంనగర్ చేతుల మీదుగా క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని పద్మశాలీల సంక్షేమం కొరకు ఏర్పాటు చేసుకున్న ఈ సంఘంను ప్రతి ఒక్క పద్మశాలి కుల బాంధవులు ఉపయోగించుకోగలరని మరియు దీనిద్వారా ఉద్యోగులకు మరియు పద్మశాలీలకు చాలా ఉపయోగకరమైన కార్యక్రమాలు చేస్తున్నాము అని, రాష్ట్ర స్థాయిలో కూడా చాలా మంది దీని ద్వారా లబ్ది పొందుతున్నారు మరియు ప్రతి సంవత్సరం విద్యార్థులకు పురస్కారాలు, ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు, పేదవారిని ఆదుకోవటం లాంటి కార్యక్రమాలులతో పాటుగా అన్ని జిల్లాలలో మ్యారేజ్ బ్యూరో లు నిర్వహిస్తున్నాము అని మరియు సేవా కార్యక్రమాలు అన్ని కూడా ఉద్యోగులు సహాయ సహకారాలతో వారు నిర్వహిస్తున్నాము అని, ఇట్టి రాష్ట్ర పద్మశాలి సంఘానికి స్వంత కార్యాలయ భవనం కూడా హైదరాబాద్ లో కలిగి వున్నది అని వారు తెలిపారు.కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ బింగి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి శ్రీ చిందం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంఘం ద్వారా పేద విద్యార్థులను ఆదుకోవటం తో పాటుగా త్వరలో వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసి వివాహ సంబంధాలను కూడా ఎలాంటి లాభాపేక్ష లేకుండా , ఇట్టి వివాహ పరిచయ వేదికలో ఒక్కసారి పేరు నమోదు చేసుకున్నచో వారికి వివాహం కుదిరేవరకు ఎన్ని ప్రొఫైల్స్ అయినా అన్ లిమిటెడ్



గా చూసుకోవచ్చు అని తదుపరిఎటువంటి కమీషన్లు గానీ బహుమతులు గానీ స్వీకరించబడవు అని పద్మశాలీల అభివృద్ధికై కృషి చేస్తున్నాము అని వారు తెలిపారు. అలాగే ప్రతి ఆదివారం ఈ సంఘ కార్యాలయంలో వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నాము అని, ఆన్లైన్ ద్వారా కూడా ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు అని వారు తెలిపారు. అతి త్వరలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభ చేయడం జరగుతుంది ఇట్టి సంఘం లో ప్రతి పద్మశాలి ఉద్యోగి సభ్యత్వం నమోదు చేసుకోగలరు అని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో అసోసియేట్ అధ్యక్షులు శ్రీ ఆడేపు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వంగా రవీందర్, మిట్టపల్లి రాజేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రటరీ దాసరి రాజమల్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తడక సంతోష్,బసబత్తిని కుమార స్వామి, పబ్లిసిటీ సెక్రటరీ దూస రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు దూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు పాలాభిషేకం

మల్లాపూర్ జనవరి 15 2025 (తెలంగాణ పత్రిక)మండల కేంద్రంలో భరతమాత కూడలి వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, నాయకులు ప్రధాని మోదీ, ఎంపీ అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు..కేంద్ర ప్రభుత్వం హామీ మేరకు నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు, బోర్డు చైర్మన్ గా పల్లె గంగిరెడ్డి ని నియామకం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.. బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.



# తెలంగాణ గ్రామదేవతల నేపథ్యంలో..



తెలంగాణ సంస్కృతి, బంధాలు, భావోద్వేగాల నడుమ సాగే బలమైన కథతో 'బలగం' తీసి, భారీ హిట్‌ను అందుకున్న దర్శకుడు వేణు యెల్దండి.. త్వరలో 'ఎల్లమ్మ' కథతో రానున్నారు. దిల్‌రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నితిన్ కథానాయకుడు. కథానాయికగా సాయిపల్లవి దాదాపు ఖరారైనట్లు తెలుస్తున్నది. ఇటీవలే ఆమె కథ కూడా విన్నదట. 'బలగం' కథను మించిన ఎమోషన్స్ 'ఎల్లమ్మ'లో ఉంటాయని తెలుస్తున్నది. తెలంగాణ సంస్కృతిలో గ్రామ దేవతల ఆరాధన ఎక్కువగా కనిపిస్తుంది. ఇక్కడ ఎల్లమ్మ, పెద్దమ్మ, మైసమ్మ, పోశమ్మ.. ఇలా విభిన్నమైన నామాలతో గ్రామదేవతలు దర్శనమిస్తారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోనూ గంగానమ్మ, పోలేరమ్మ, అంకాళమ్మ.. ఇలా రకరకాల రూపాల్లో గ్రామదేవతలు పూజలందుకుంటున్నారు. ఈ గ్రామదేవతల నేపథ్యాన్ని తీసుకొని, వారిచుట్టూ తెలంగాణ నేపథ్యంలో దర్శకుడు వేణు యల్దండి ఈ కథ అల్లారని వినికిడి. అయితే.. ఇదేం భక్తిరసచిత్రం కాదు. 'బలగం'లా ఇదికూడా భావోద్వేగాల ప్రయాణమే. సాయిపల్లవి ఓ సినిమా ఒప్పుకుందంటే కచ్చితంగా అది గొప్పదై ఉంటుందనేది పలువురి అభిప్రాయం. మరి 'ఎల్లమ్మ' కథ ఎలా ఉంటుందో చూడాలి. ప్రస్తుతం స్క్రిప్ట్ పనుల్లో 'ఎల్లమ్మ' టీమ్ బిజీగా ఉంది. ఫిబ్రవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టనున్నారట. ఈ చిత్రానికి సాయిమాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తున్నారు.

# చిరంజీవి, శ్రీకాంత్ ఓదెల మూవీకి నాని 200 కోట్లు పెట్టగలడా..?



ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు వాళ్ళకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకుంటూ ముందుకు సాగుతున్నారు. మరి ఇదిలా ఉంటే స్టార్ హీరోలుగా గుర్తింపు సంపాదించుకుంటూ ముందుకు సాగుతున్న చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ లాంటి నటులు ఇప్పటికే వాళ్ళ స్టార్ డమ్ ను పెంచుకుంటూ ముందుకు సాగుతున్నారు.. వాళ్లను వాళ్ళు స్టార్లుగా ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి అహర్నిశలు ప్రయత్నమైతే చేస్తున్నారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న దర్శకులందరు వాళ్ళ ఎంటైర్ కెరియర్ లో ఒక్కసారైనా మెగాస్టార్ చిరంజీవితో సినిమా చేయాలని అనుకుంటారు. కానీ కొందరికి మాత్రమే అలాంటి అవకాశం అయితే దక్కుతుంది. మిగతా వాళ్ళకి అవకాశం దక్కకపోవచ్చు. ఎందుకంటే చిరంజీవి ఇప్పుడు ఆచితూచి ముందుకు వెళ్తున్నారు. కాబట్టి ఆయన చేస్తున్న సినిమాల విషయంలో చాలా జాగ్రత్తలు వహిస్తూ ముందుకు సాగుతున్నారు. మరి ఏది ఏమైనా కూడా ఆయన చేయబోతున్న సినిమాల విషయంలో చాలా వరకు కేర్‌ఫుల్‌గాఉంటారు. ఇక ఇదిలా ఉంటే 'దసర ' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఆయన ఒక సినిమా చేయడానికి సిద్ధమయ్యాడు. అయితే ఈ సినిమాకి నాని ప్రొడ్యూసర్ గా వ్యవహరించబోతున్నాడనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. మరి ఏది ఏమైనా కూడా ఈ సినిమాని మొదట 100కోట్ల బడ్జెట్ లో కంప్లీట్ చేయాలని అనుకున్నారు. కానీ ఇప్పుడు ఈ సినిమా బడ్జెట్ దాదాపు 200 కోట్ల వరకు అవుతున్నట్టుగా తెలుస్తోంది. మరి నాని ప్రొడ్యూసర్ గా ఉన్నప్పటికి తను కేవలం 100 కోట్లు వరకు మాత్రమే అయితే సినిమాని ప్రొడ్యూస్ చేయగలనని అనుకున్నాడట. సినిమా అయ్యే ఇంకో వంద కోట్ల పరిస్థితి ఎలా అంటూ ఒకడైలమాలో అయితే నాని ఉన్నారట. ఇక ఇప్పుడు అందుతున్న సమాచారం ప్రకారం శ్రీకాంత్ ఓదెల జోక్యం చేసుకొని ఎక్కడో అక్కడ డబ్బులు తీసుకొచ్చి పెట్టండి సినిమా మంచి విజయాన్ని సాధిస్తుంది. ఆ తర్వాత మీకు మంచి ప్రాఫిట్స్ వస్తాయని నానికి ధైర్యం చెబుతున్నట్టుగా తెలుస్తోంది.మరి ఏది ఏమైనా కూడా నాని దగ్గర అంత భారీ మొత్తంలో అమౌంట్ ఉందా? మరి ఆయన ఈ సినిమాని ఫుల్ గా ప్రొడ్యూస్ చేయగలడా లేదంటే మరొక ప్రొడ్యూసర్ సహాయం తీసుకోబోతున్నాడా? అనే వార్తలైతే ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.. ఇక ఈ సినిమా కోసం చిరంజీవి దాదాపు 75 కోట్ల వరకు రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్టుగా తెలుస్తోంది. మరి ఏది ఏమైనా కూడా మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు కూడా తన స్టామినా ఏంటో చూపిస్తూ భారీ రేంజ్ లో రెమ్యూనరేషన్ ని తీసుకోవడం అనేది నిజంగా చాలా గొప్ప విషయమనే చెప్పాలి.. ఇక వాల్తేరు వీరయ్య సినిమాతో200కోట్ల వరకు కలెక్షన్లు రాబట్టాడు. కాబట్టి చిరంజీవికి 200 కోట్లకు పైన మార్కెట్ అయితే ఉందని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు...

# అనతి కాలంలోనే అగ్ర కథానాయికగా..



2014లో 'ఒక లైలా కోసం' మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది అందా ల తార పూజా హెగ్డే. తొలి సినిమాతోనే తనదైన అందం, అభినయంతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది బ్యూటీ. ఆ తర్వాత అనతి కాలంలోనే అగ్ర కథానాయికగా పేరు సంపాదించుకుంది. వరుసగా బడా సినిమాల్లో నటించే అవకాశం కొట్టేసింది. దాదాపు అందరు స్టార్ హీరోల సరసన నటించే లక్కీ ఛాన్స్ కొట్టేసింది బ్యూటీ. అయితే గత కొన్ని రోజులుగా ఈ బ్యూటీ టైం బాగా లేదు. పూజా నటించిన సినిమా ల పరిస్థితి చూస్తే ఇది నిజమే అనిపిస్తోంది. 'అల వైకుంఠపురం' తర్వాత మళ్లీ ఆ స్థా యిలో విజయాన్ని అందుకోలేదు. వరుసగా పరాజయాలు ఎదురయ్యాయి. దీంతో అవకాశాలు కూడా తగ్గాయి. హిందీపా టు దక్షిణాదిలోనూ ఆఫర్స్ రాలేదు. అయితే ఇప్పుడిప్పుడే పూజా మళ్లీ బిజీ అవుతోంది. ఇప్పటికే సూర్య 44వ చిత్రంలో పూజా హెగ్డే నటించనున్నట్లు వార్తలు వచ్చాయి. అలాగే దళపతి విజయ్ హీరోగా వస్తున్న 69వ చిత్రంలో కూడా పూజా హెగ్డే నటించే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. దీంతోపాటు బాలీవుడ్‌లోనూ వరుణ్‌ధావన్ హీరోగా తెరకెక్కు తోన్న ఓ కామెడీ ఎంటర్‌టైనర్‌లో నటించబోతు న్నట్లు తెలుస్తోంది. ఇలా వరుస ఆఫర్లు సొంతం చేసుకుంటున్న తరుణంలో పూజా హెగ్డే తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది.

# తలైవా తేదీపై కన్నేసిన సూర్య.. సాలిడ్ పోస్టర్‌తో రెట్రో రిలీజ్ డేట్ లాక్



అభిమానులకు వినోదాన్ని అందించేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ఈ స్టార్ యాక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం లో నటిస్తోన్న చిత్రం రెట్రో. సూర్య 44గా వస్తోన్న ఈ మూవీ టైటిల్ టీజర్ అభిమాను లు, మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోం ది.తాజాగా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. యాక్షన్ మూడ్‌లో ఉన్న సూర్య ఆయుధం చేత బట్టిన లుక్‌తో ఈ సినిమాను మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడు దల చేస్తున్నట్టు ప్రకటించారు. రజినీకాంత్ టైటిల్ రోల్ పోషిస్తున్న కూలీ మే 1న రావా ల్సి ఉండగా.. రిలీజ్ వాయిదా పడనున్నట్టు ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నా యి. ఇక ఇదే తేదీని సూర్య టీం ఎంపిక చేసుకుని సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. హీరోహీరోయిన్లు ఇద్దరూ ఓ ఆలయం మెట్లపై కూర్చుని ఉన్న సీన్లతో టైటిల్ టీజర్ లాంచ్ కాగా.. సూర్యకు తాయిత్తు కడుతుంది పూజా హెగ్డే.ఇది (తాయిత్తు)నా కోపాన్ని కంట్రోల్ చేస్తే.. నా తండ్రితో కలిసి పనిచేయడం ఆపేస్తా.. హింస,రౌడీయిజం లాంటి వాటిని ఈ క్షణం నుంచి వదిలిపెడతానంటున్నాడు సూర్య. కంట్రోల్ చేస్తుందా.. ? అనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన టీజర్ సిని మాపై అంచనాలు పెంచేస్తుంది. ఈ మూ వీలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రా నికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌం డ్ స్కోర్ అందిస్తున్నాడు. సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మిస్తున్న ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమా టోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేస్తున్నాడు.

# శ్రీలీలకు బాలీవుడ్ నుంచి మరో ఆఫర్..!




'పుష్ప-2'లోని 'కిస్సిక్..' పాటతో బాలీవుడ్‌లోనూ అభిమానుల్ని సంపాదించుకున్నది అందాలభామ శ్రీలీల. అక్కడి నిర్మాతల కన్ను ఇప్పుడు ఈ తెలుగందంపై పడింది. ఇప్పటికే అక్కడ రెండు సినిమాలకు ఓకే చేసింది. త్వరలో మరో సినిమా చేయనున్నట్టు తెలుస్తున్నది.ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్ ఆఫీస్‌లో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్‌తో శ్రీలీల మీడియాకు కనిపించిందట. దాంతో వీరిద్దరి కాంబినేషన్‌లో త్వరలోనే సినిమా రానున్నదని బీటౌన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కనున్నదని, దర్శకుడు, ఇతర వివరాలు తెలియాల్సివుందని వార్తలు వండేస్తున్నది బాలీవుడ్ మీడియా.

# జనవరిలో 'తండేల్'..!

నాగచైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'తండేల్' చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి కథానాయిక. సరికొత్త కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌పై దర్శకుడు అప్‌డేట్ ఇచ్చారు. 'షూటింగ్ దాదాపు పూర్తయింది. జనవరికి సిద్ధంగా ఉన్నాం. ఇంకా 10 రోజుల చిత్రీకరణ మాత్రమే ఉంది. సంక్రాంతికి రామ్‌చరణ్, వెంకటేశ్ సినిమాలు వస్తే.. ఈ సినిమా కొంచెం వాయిదా పడుతుంది. జనవరి 26న విడుదల చేద్దామంటే అది ఆదివారం కాబట్టి చేయలేకపోతున్నాం. సంక్రాంతి కంటే ముందు విడుదల చేయాలంటే సినిమా కంప్లీట్ కాదు. ఇక ఈ సినిమాలో ఎన్నో భావోద్వేగాలు ఉన్నాయి. కచ్చితంగా అందరూ ఈ చిత్రాన్ని ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు. దీంతో వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అల్లు అరవింద్ సమర్పిస్తున్న 'తండేల్' దేశభక్తి అంశాలతో నిండిన రా రస్టిక్ ప్రేమకథతో తెరకెక్కుతోంది. నాగ చైతన్య ఇందులో రాజు అనే మత్స్యకారుడిగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ పూర్తయింది. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.40 కోట్లకు ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ మూవీ రైట్స్‌ను దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇంతకుముందెప్పుడూ చేయని సరికొత్త పాత్రలో చైతూ.. సాయిపల్లవి డీగ్లామర్ లుక్స్‌లో కనిపిం చనుం డడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. కొన్ని రోజుల కిందట హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో నాగచైతన్యపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించారు. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్న సంగతి తెలిసిందే.






Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## పారదర్శకంగా అర్హులైన నిరుపేద కుటుంబా లబ్ధిదారులకు

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు పకడ్బందీగా అందించాలి

**- సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి-జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలి-లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ-మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం-జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి-ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలి-ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేయాలి-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





తెలంగాణ పత్రిక జనవరి 15 మెదక్ జిల్లా ప్రతినిధిబుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, డిపిఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, హౌసింగ్ పీడీ మాణిక్యం తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్ లు, ఎంపిడిఓ లు, ఎంపీఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న లినాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) విధివిధానాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16(రేపటి) నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్లఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో ఈ భూముల వివరాలను సేకరించాలని, 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక



బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కొత్త రేషన్ కార్డులు

కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు. గ్రామీణంలో వార్షిక ఆదాయం రూ. 1.50 ఉండాలని, అర్బన్ లో రూ. రెండు లక్షలుగా ఉండాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లాలోని, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్ లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ రాజన్న ఆలయంలో హుండీ లెక్కింపు

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జనవరి 15:సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి దేవస్థానం పెంబట్ల హుండీ లెక్కింపు కార్యక్రమం తేది 20-1-2025 సోమవారం రోజున ఉదయం గం॥10:00 దేవాదాయ - ధర్మధాయశాఖా అధికారుల పర్యవేక్షణలో ,హాజరు సభ్యుల సమీక్షములో దేవాలయ కార్యనివాహణాధికారిచే దేవస్థాన కార్యాలయమునందు హుండీ లెక్కింపు నిర్వహించబడును.

## ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలోని అర్అండ్అర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో ఏఎంసి డైరెక్టర్ నరసింహారెడ్డి, గ్రామ యువత ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏఎంసి డైరెక్టర్ నర్సింహారెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గ్రామ యువతులు పాల్గొని సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని స్పష్టం చేశారు. కార్యక్రమం నిర్వహించిన సమీర్, గ్రామ యువత నాయకులు చెప్యాల రాజశేఖర్ రెడ్డి, కూరాకుల రమేష్, లాస్కరి సత్తయ్య, ప్రమోద్, కిష్టాగౌడ్ లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం రమేష్ గౌడ్, కర్ణకర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, దప్పు గణేష్, రమేష్ గ్రామ యువకులు తదితరులు పాలొగొన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన మొదటి, రెండవ, మూడవ విజేతలకు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వ్యక్తిగతంగా వేయి రూపాయల చొప్పున నగదు బహుమతి అంద చేశారు.



## సామాజిక కార్యకర్త సమ్మయ్య కు

# సారయ్య సంక్రాంతి సహాయం



నర్సంపేట జనవరి 15( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామం లోని తొలి మహిళ మాజీ సర్పంచ్ పరకాల సుగుణమ్మ సారయ్య వారి ఇంటి ఆవరణలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో వారి చేతుల మీదుగా పండ్ల మొక్కలు పూల మొక్కలు నాటి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలాధారం కనుక ఆరోగ్యమే మహాభాగ్యం పర్యావరణం పరిరక్షణకు మొక్కలు నాటడం అలవాటు చేసుకొని చెట్లను పెంచడం వల్ల మంచి గాలి నీడ ఫలములు అందిస్తాయ న్నారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు నిండు నూరేళ్ల కలిగి చిన్నారులు విద్యను అభ్యసించి విద్యావంతులై సుఖ సంతోషాలతో కలకల్లాడుతూ మెదలాలని సమ్మయ్య భగవంతునీ వేడుకున్నారు. పర్యావరణం పరిరక్షణకు పాటుపడుతున్న సామాజిక సేవను గుర్తించి అభినందించి మాజీ సర్పంచ్ పరకాల సారయ్య నల్లగొండ సమ్మయ్యకు ఆర్థిక సహాయం అందించినందుకు వారికి వన ప్రేమికుడు సమ్మయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వారి కొడుకులు కోడళ్ళు పరకాల జీవన, రాజు వారి పిల్లలు మనోజ్ఞ, కావ్య. పరకాల సులోచన రాము వారి పిల్లలు జాస్నవి, జస్మిత ప్రియ. అల్లుడు కూతురు కర్నూరపు రాధిక, రాంబాబు వారి పిల్లలు దాక్షాయిని, లోకేశ్వర్ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కుర్రి శ్రీనివాస్

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 15 మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యాతవాకిళ్ల ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కుర్రి శ్రీనివాస్ కస్తాల సైదులు ఉపాధ్యక్షులు బుడిగ హరీష్ ఉపాధ్యక్షులు యాసారపు శ్రీకాంత్ అధికార ప్రతినిధి బుడిగ అశోక్ ప్రధాన కార్యదర్శి కుక్కల నవీన్ కార్యదర్శి పగిడిమర్రి మహేష్ కార్యదర్శిపాతకోటి గోపి సంస్కృతిక కార్యదర్శి అమరావరపు బాలజోజి సహాయ కార్యదర్శి పాతకోటి క్రిస్తురాజ్ ప్రధాన కార్యదర్శి బుడిగ నరేందర్ ప్రధాన కార్యదర్శి లుగా ఎన్నుకోవడం జరిగింది జర్నలిస్టులఫోరమ్ సూర్యా పేట జిల్లా అధికార ప్రతినిధి బాబు కుక్కల వెంకన్న ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బుడిగ నరేష్ అడ్వొకైట్ పగిడిమర్రినాగేశ్వరావు వెంకటేష్ బాబు యాసారపు సైదులు బుడిగసైదులు కుక్కల శ్రీను బాలరాజు పీటర్ మరియు పాల్గొనడం జరిగింది. మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు గ్రామశాఖ అధ్యక్షులు కుర్రి శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగ జాతి కొరకు నిరంతరం హక్కులకై ఉద్యమిస్తానని నాపై నమ్మకం ఉంచి బాధ్యత లు అప్పగించిన మండల బాధ్యులకు గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## ఆలయ పునర్నిర్మాణానికి రూ.11,111ల విరాళం



నంగునూరు, జనవరి 15 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి మహంకాళి రెడ్డి యువజన సంఘం సభ్యులు రూ.11,111ల విరాళం అందజేశారు. మహంకాళి రెడ్డి యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాజి రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు బుధవారం దేవాలయం వద్ద అభయాంజనేయ స్వామి పునర్నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో మహంకాళి రెడ్డి యువజన సంఘం భాగస్వామ్యం కావడం గొప్ప అవకాశం అన్నారు. తమవంతుగా రూ.11,111ల విరాళాన్ని ఆలయ నిర్మాణానికి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెతుకు హనుమంత రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రజనీకర్ రెడ్డి, తుపాకుల నరేశ్, శివ గౌడ్, వేణు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. ఐదు వేలు విరాళం అందజేత



నంగునూరు, జనవరి 15 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి నంగునూరు కు చెందిన గోటూరి రాజి రెడ్డి తన వంతు విరాళంగా రూ.5వేలు అందించారు. ఈ మేరకు బుధవారం
అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెతుకు హనుమంత రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రజనీకర్ రెడ్డి, తుపాకుల నరేశ్, శివ గౌడ్, వేణు, ప్రకాశ్, నంగునూరు మహంకాళి రెడ్డి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### సంస్కృతి,సంప్రదాయా లకు

# ప్రతీక ముగ్గుల పోటీలు...

**- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగవాణి...36 సంవత్సరాలుగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం..ఎస్ ఐ మురళీధర్ రాజ్..**



కేసముద్రపు ప్రతినిధి, జనవరి 15( తెలంగాణ పత్రిక) తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లుల అల్లికలు అని మహబూబాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగవాణి అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని నటరాజ్ కళానికేతన్ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం స్టేషన్ లో పట్టణ స్థాయి 'సంక్రాంతి ముగ్గుల పోటీలు' ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీ విజేతలకు మంగళ వారం సాయంత్రం స్థానిక రామ మందిరంలో నటరాజ్ కళానికేతన్ అధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ నాగవాణి మాట్లాడుతూ.. మహిళలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ముగ్గుల పోటీలు దోహద పడతాయని అన్నారు. ఎస్ ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ... గత 36 సంవత్సరాలుగా నటరాజ్ కళానికేతన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినంద నీయం అన్నారు. నటరాజ్ కళానికేతన్ అధ్యక్షులు చీకటి వెంకట్రాం నరసయ్య, ప్రధాన కార్యదర్శి రావుల మురళి మాట్లాడుతూ..ముగ్గుల పోటీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న మహిళలు,దాతలు,గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అతిథులు చిట్యాల ప్రసన్నలక్ష్మి, అర్వపల్లి సైదమ్మ,రామమందిరం అధ్యక్షులు వోలం సత్య నారాయణ, కళానికేతన్ ఉపాధ్యక్షులు నాగన బోయిన వేంకటేశ్వ ర్లు,కోశాధికారి కుర్న హరినాథ్, కళానికేతన్ సలహా దారులు పులిగిల్ల రాములు తో పాటు నల్ల కిరణ్ కుమార్, రేణిగుంట్ల సుధాకర్,జక్కుల కృష్ణ, వేల్పుల రేవంత్, గుల్లేపల్లి రాజేష్,మహమ్మద్ రఫీ, పాటు పలువురు మహిళా మణులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.కాగా కేసముద్రం పట్టణాన్ని పెద్దబజార్, లక్ష్మీ నగర్, మార్కెట్ బజార్, కిష్టాపురం నాలుగు విభాగాలుగా చేసి ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణయితలుగా పెద్ద బజారుకు లెంకల సంతోష్ రెడ్డి, రమేష్, మార్కెట్ బజారుకు రేణిగుంట్ల సుధాకర్ ,నల్ల రుత్విక్ సుమన్,కిష్టాపురం కు పాషా, లక్ష్మణ్, లక్ష్మీ నగర్ కు కుమార్, సుభాష్ వ్యవహరించారు. విజేతలు...పెద్ద బజార్ ప్రథమ బహుమతి విజేత నాగనబోయిన సృష్టి యాదవ్, ద్వితీయ బహుమతి బోజనపల్లి సుప్రజ, తృతీయ బహుమతి నల్ల ప్రతిభ, మార్కెట్ బజార్ లో ప్రథమ బహుమతి దాసరి మణి, ద్వితీయ బహుమతి రాపాక సుమలత, తృతీయ బహుమతి శివరాత్రి శివ లక్ష్మి, కిష్టాపురంలో ప్రథమ బహుమతి వేల్పుల తేజశ్రీ, ద్వితీయ బహుమతి భోగోజు సరిత, తృతీయ బహుమతి తీగల పద్మ ,లక్ష్మీ నగర్ లో ప్రథమ బహుమతి రేణుకుంట్ల హరిణి , ద్వితీయ బహుమతి తోట జమున, తృతీయ బహుమతి పొదిల శిరీష, గెలుపొందారు.

### సిద్దిపేట కళాకారులకు

# తెలుగు వెలుగు నంది అవార్డులు







నంగునూరు/సిద్దిపేట, జనవరి 15 (తెలంగాణ పత్రిక):తెలుగు వెలుగు నంది పురస్కారాల మహోత్సవం 2025 లో తాము పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని అవార్డు గ్రహీతలు మహమూద్ పాషా, సంతోష్ తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 11న వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్ త్యాగరాయ గాణ సభలో తమకు అవార్డులు వచ్చాయని తెలిపారు. మహమూద్ పాషా కు రచయితగా, యక్షగానంలో సంతోష్ కు పురస్కారం వచ్చిందన్నారు. తమతో పాటుగా గంగిరెద్దుల విన్యాసంలో గంగిరెద్దుల కళాకారుడు కనకయ్యకు తెలుగు వెలుగు పురస్కారం, ప్రశంసా పత్రాలు అందించారన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి వివిధ రంగాల్లో కృషి చేస్తున్న తమకు ఇప్పటికైనా గుర్తింపు రావడం, అందులో సిద్దిపేట ప్రాంత కళాకారులకు మూడు అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉ ందన్నారు. తమ ప్రతిభను గుర్తించి అవార్డులు అందించినందుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు.

### అట్రాసిటి కేసులకు

# 41 సిఆర్పిసిని వర్తింపచెయవద్దు

**చట్టం అమలులో నిర్లక్ష్యాన్ని పాటించే పోలీస్ లకు 41 సిఆర్పిసి సాకుగా మారింది**

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**



దుబ్బాక ప్రతినిధి, జనవరి15(తెలంగాణ పత్రిక):ఎస్సీ, ఎస్టీ ల ప్రత్యేక రక్షణ చట్టమైన అత్యాచారాల నిరోధక చట్టం 1989 సవరణల చట్టం 2015 కేసులలో 41 సిఆర్పిసిని వర్తింప చేయవద్దనిఎస్సీ, ఎస్టీల పై అత్యా చారాలకు, దాడుల కు పాల్పడు తున్న నిందితులకు అట్రాసిటి కేసులలో పోలీసులు స్టేషన్ బెయిల్ ఇవ్వ వదవద్దని బుధవారం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీ లపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. 41సిఆర్పిసి పేరుతో ఎస్సీ, ఎస్టీల పై దాడి చేస్తున్న నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవాల న్నారు. అనేక పోరాటాల ఫలితంగా ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సాధించుకొవడం జరిగిందని చట్టం ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక రక్షణ చట్టానికి సైతం సిఆర్పిసిని వర్తింప చేస్తుండటంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో తీవ్రమైన నిర్లక్ష్యా న్ని పాటించే పోలీసులకు 41 సిఆర్పి సి ఒక సాకుగా మారిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులో నిందితులకు 41 సిఆర్పిసి పేరుతో స్టేషన్ బెయిల్ ఇస్తుండటంతో ఎస్సీ, ఎస్టీల పై మరిన్ని దాడులు పెరుగు తున్నాయ న్నారు. గతంలో అట్రాసిటి చట్టం అంటె భయంతో ఎస్సీ, ఎస్టీల పై దాడు లు చేయడానికి వెనుకంజ వెసేవారన్నారు. కోర్టులు సైతం ముందస్తు బెయిల్ ఇవ్వని ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసులలో నిందితులకు నేడు స్టేషన్ బెయిల్ ఇస్తుండటంతో నిందితులకు భయం లేకుండా పోయిందని దీనితో మరిన్ని దాడులు పెరుగుతున్నాయ న్నారు. 41 సిఆర్పిసి పోలీసులకు వరంగా మారిందని గృహ హింస కేసులో 7 సంవత్సరాల శిక్ష పడె కేసులకు సుప్రీం కోర్టు అరెస్ట్ చేయకుండా స్టేషన్ బెయిల్ ఇవ్వవచ్చున్న ఆదేశాలను ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక రక్షణ చట్టమైన ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కేసులలో 41 సిఆర్పిసిని వర్తింపచేస్తూ, నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వడం ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక చట్టం స్ఫూర్తిని నీరు గార్చడమేనన్నారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీల పై రోజు రోజుకు పెరుగుతున్న దాడులను అరిక ట్టడానికి ప్రత్యేక టాస్కఫోర్స్ కమిటిని వేసి అత్యాచారాలను అరికట్టాలని, నిందితులకు శిక్షలు పడె విధంగా పకడ్బందిగా చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేసారు. దాడుల కుగురవు తున్న బాధితులకు న్యాయం చేసె విధంగా చట్ట ప్రకారం తక్షణ, సహాయం, నష్టపరిహారం, పునరావాసంకల్పించాలని,ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించ కపొతే జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

### లక్ష డప్పుల వేల గొంతుకల

# బహిరంగ సభను జయప్రదం చేయండి

**ఎం ఆర్ పి ఎస్ నాయకులు కొమ్ము నాగరాజు... కంటిపూడి అరుణ్ కుమార్**



కేసముద్రం ప్రతినిధి, జనవరి 15( తెలంగాణ పత్రిక)మంగళవారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో లక్ష డప్పుల వేల గొంతుకల ప్రదర్శన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉ పాధ్యక్షుడు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉ పాధ్యక్షులు మంద విక్రమ్ మాదిగ విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్. పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తారీకు హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభకు మాదిగలు ఉద్యోగస్తులు విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరుతూ ఈనెల 17వ తారీకు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ వస్తున్నారు కాబట్టి ప్రజలు డప్పు కళాకారులు మేధావులు ఈ యొక్క సన్నాహక్ సమావేశంకు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టిరాష్ట్రనాయకులు మంద సాయిబాబా ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మంద ప్రవీణ్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుమంద మహేష్ ఎంఆర్పిఎస్ మండల సీనియర్ నాయకులు మంద శ్రీనివాస్ పోలేపాక ఉప్పలయ్య.ఎమ్మార్పీఎస్ ఉద్యోగుల సంఘం మండల నాయకులు పందులశివరాజ్ ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు. పందుల అనిల్ . మంద నాగేంద్రబాబు మహేష్ తరుణ్ సిద్దు పాల్గొన్నారు.

# రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలి

**డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):గుంట భూమి ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం అన్యాయమని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని విమర్శించారు. గజ్వేల్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎకరంలోపు భూమి ఉన్న రైతులు తెలంగాణలో 24.57 లక్షల మంది ఉన్నారన్నారు. ఎకరం లొపు 5 గుంటలు 10 గుంటల వారికి రైతులుగా పరిగణిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అనర్హులుగా పరిగణిస్తే దాదాపు 24 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశమున్నది కాబట్టి ఎకరం లోపు రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేసి కోతలు లేకుండ రైతు కూలీలందరికీ 12వేలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీలో కనీసం 20 పనిదినాలు ఉండాలనే నిబంధన వలన చాలా మంది నష్టపోయే ప్రమాదమున్నదన్నారు. 60 సంవత్సరాలు నిండిన వారు ఉ పాధి పనులకు వెళ్ళకూడదనే నిబంధన ఉన్నదని, అటువంటి పేదలు ఉ పాధి పనికి కాకుండా వ్యవసాయ కూలీకి వెలుతారని, అటువంటి వారికి అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నదని, దీనిని సరిచేసి పే %శ్రీ%దలకు అందేవిధంగా చేయలన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి నియోజక వర్గంలో అత్యంత పేదలకు ఇళ్ల ఎంపికను వర్తించే విధంగా ఎంపిక పక్రియ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న మల్లయ్య, నాగరజు, రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంభు దేవాలయం క్యాలెండర్ ఆవిష్కరణ



కొండపాక, జనవరి 15, (తెలంగాణ పత్రిక):ఆరోగ్య ప్రదాత దుద్దెడ శంభు దేవుని క్యాలెండర్ను బుధవారము ఆలయ ప్రాంగణంలో ఆలయ ట్రస్టు సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీస్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతి రూపొందించిన పంచాంగం ఆధారంగా క్యాలెండర్ ను రూపొందించినట్లు వివరించారు. హైందవ సంస్కృతి సంప్రదాయాలతో కూడిన ఖచ్చితత్వం మేరకు క్యాలెండర్లో తిథి, నక్షత్రాలను పొందుపరిచినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఈనెల 24, 25, 26 తేదీలలో జరగబోయే శంభుదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేసామన్నారు. దాతల సహకారంతో ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత కనుల పండుగ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 26 చివరిదైన ఆదివారం రోజు మహా అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. అంతకుముందు నిర్వహించే పార్వతిదేవి స్వయంభువుని కళ్యాణ మహో త్సవానికి భక్తులు భారీగా తరలిరావాలని కోరారు. ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు పెద్ది కుమారస్వామి, మంచాల కృష్ణమూర్తి, అమిరిశెట్టి వెంకటేశం, మంచాల శ్రీనివాస్ చిన్న, నూనె కుమార్ యాదవ్, నర దేశరెడ్డి, బూరుగుల వెంకటరమణ, పబ్బోజు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావ్ పూలె, సావిత్రి పూలె విగ్రహ ఆవిష్కరణ

## ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున తరలి రండి, ఎన్నారై మోతె రాములు



తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం. జనవరి 15.బీసీల ఆత్మగౌరవ ప్రతీక మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి పూలె విగ్రహాన్ని చందుర్తి మండల కేంద్రం లో ప్రతిష్ఠించనున్నట్లు మండలానికి చెందిన విగ్రహ దాత మోతె రాములు పేర్కొన్నారు. జనవరి 17 వ తేదిన జరిగే విగ్రహావిష్కరణ వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరణ చేయనున్నారని తెలిపారువారు మాట్లాడుతూ శతాబ్దాల కిందటే దేశంలో కులవ్యవస్థ నిర్మూలనకోసం పోరాడి బడుగు, బలహీనులకు ఆత్మస్థై ర్యాన్ని నింపిన పోరాట యోధుడు పూలే అన్నారు. విగ్రహ ఆవిష్కరణ సభ కు, ముదిరాజ్ కులస్తులు మరియు బడుగు, బలహీన వర్గాల ప్రజానీకం, అన్ని కుల సంఘాలు, యువత,పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

# నర్సంపేట బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి



నర్సంపేట జనవరి 15( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దుగ్గొండి మండల బిక్కాజిపల్లె గ్రామంలో బండారి రమేష్,అశోక్,ప్రకాష్ గార్ల తండ్రి కీ"శే"బండారి నర్సయ్య నిన్న అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి ,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ దంజ్య నాయక్ ,క్లస్టర్ ఇంచార్జి మట్ట రాజు ,మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య ,గ్రామ పార్టీ అధ్యక్షులు కట్టమల్లు ,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు వెండి సక్కుబాయి ,మండల ఉపాధ్యక్షురాలు సుజాత ,సీనియర్ నాయకులు అనువుల రాజిరెడ్డి ,ఆవుల నరసింహ రెడ్డి ,పెండ్లి వెంకటేశ్వర్లు ,అల్లాటి ప్రభు ,అజ్మీర తిరుపతి ,కొత్తకొండ చంద్రమౌళి ,చిన్ని నర్సయ్య ,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి ,వర్కింగ్ అధ్యక్షులు ద్యాగం శివాజీ ,మండల యూత్ వర్కింగ్ అధ్యక్షులు సుకినె నాగరాజు ,తిరుపతి ,ప్రమోద్ ,నర్సింగరావు ,నల్ల రవి,భువనగిరి కమలాకర్ గ,వినయ్ ,మండల యూత్ నాయకులు మట్ట స్వామి ,అమ్మ రోహిత్ ,ఇజ్జగిరి నరేష్ ,అల్లాపురం ప్రదీప్ ,కూరతోట సురేష్ ,బుగ్గా యుగేందర్ ,కర్ణాకర్ ,గాజు శివాజీ ,గైకోటి నాగరాజు ,గోపి,కుమార్ మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల కోసం సర్వే



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):ప్రజా పాలనలోని నూతన రేషన్ కార్డుల సర్వే గురువారం నుండి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణంలో మొదలవుతున్నందున పట్టణ ప్రజలందరు సహకరించాలని కమీషనర్ గోల్కొండ నర్సయ్య తెలియజేసారు. బుధవారం సర్వేలో పాల్గొనే సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో కమీషనర్ గోల్కొండ నర్సయ్య సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసి మేనేజర్, సానిటరీ ఇన్స్పెక్టర్, సర్వే సిబ్బంది, మెప్మా ఆర్పిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నాగుముదిరాజ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం బీజేపీ సీనియర్ నాయకుడు నాగుముదిరాజ్ తమిళనాడుకు చెందిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగు ముదిరాజ్ మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన బీజేపీ క్రియాశీల కార్యకర్త బోరు బండిపై పనిచేస్తూ ఉన్న క్రమంలో బోర్ బండి నిర్వాహకులు అతన్ని గజ్వేల్ బైపాస్ వద్ద రోడ్డుపై వదిలిపెట్టారని తెలిపారు. తను తమిళనాడు వెళ్లడానికి దారి ఖర్చులకోసం గజ్వేల్ బీజేపీ కార్యాలయానికి రావడం జరిగిందని వారికి దారి ఖర్చుల నిమిత్తం బీజేపీ నాయకులు మనోహర్ యాదవ్, నాయిని సందీప్, బారు అరవింద్, సురేష్, బండారు మహేష్ కలిసి తమిళనాడు వ్యక్తికి దారి ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ వర్గల్ మండల నూతన కమిటీ ఎన్నిక



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):వర్గల్ మండల ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మైసరాములు, జిల్లా కమిటీ సభ్యులు ఆంజనేయులు, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు ఉప్పరపల్లి నాగభూషణం, జిల్లా నాయకులు నవీన్ కుమార్, శ్రీనివాస్, బుడిగే స్వామి, వర్గల్ మండల మాజీ జడ్పిటిసి పోచయ్య సమక్షంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా అవుసులపల్లి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు అంకని పోచయ్య, వెంకట్, ప్రధాన కార్యదర్శి కొమ్ము పరశురాములు, కోశాధికారి డ్యాగ స్వామి, కార్యదర్శులు కొమ్ము గణేష్, రామస్వామి, నాగరాజు, ప్రచార కార్యదర్శి గసిక వెంకట్, ఆనందం, బురుగుపల్లి నర్సింలు, అయ్యగల్ల నందకుమార్ కార్యవర్గ సభ్యులుగా అల్లాపురం స్వామి, రాగట్ల పవన్ కుమార్, భాగస్వామి, కర్రే సాయిలను ఎన్నుకునారు.

## మోడీ, అరవింద్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కోరుట్ల బిజెపి నాయకులు.

కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 15.భారతీయ జనతా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, మరియు జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మీ నారాయణ, ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేసి ఈ రోజు ప్రారంభిస్తు పసుపు రైతుల ఎన్నో సంవత్సరాల కలను నెరవేర్చిందని మరియు రెండు తెలుగు రాష్ట్రాలకు భారత దేశ పసుపు రైతులకు బంగారం పండించుకునే రోజు వచ్చిందని ఏం పి అరవింద్ , కృషి పట్టుదల వలన పసుపు రైతుల కళ నెరవేరిందని అలాగే జగిత్యాల జిల్లా కు రెండు నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, మరియు ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, చిత్రపాటలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్ ఉపాధ్యక్షులు ఆదిపెల్లి మహేష్ మ్యాకల గణేష్ బీజేవైఎం ఉలాధ్యక్షులు ధమ్మా సంతోష్ రాగంశెట్టి సాయి కృష్ణ నల్ల రాజకుమార్ పెద్దబోయిని జలందర్ భూమన్న శ్రీను శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలి

### కలెక్టర్లను ఆదేశించిన మంత్రి కొండా సురేఖ-కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలి మంత్రి సురేఖ





తెలంగాణ పత్రిక జనవరి 15 మెదక్ జిల్లా ప్రతినిధి : రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి 2025 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లు రాహుల్ రాజ్, వల్లూరు క్రాంతి, మిక్కిలినేని మను చౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల పై మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ భారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవల వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వుంటుందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పనిచేసినవారు లబ్దిదారులుగా గుర్తించబడతారని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి మార్గదర్శకాల అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఆయా జిల్లాల్లోని జాబ్ కార్డుల వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన పై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరీ 26 నాటికి లబ్దిదారుల జాబితాను వెల్లడించే విధంగా సన్నద్ధంగా వుండాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలతో సంప్రదించి లబ్దిదారులు ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు. గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు 'వన్ రేషన్ – వన్ స్టేట్' గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూర కావాలని మంత్రి కలెక్టర్లకు సూచిం చారు. కొత్తగా అమలు చేయనున్న పథకాలకు సంబంధించి ఎమ్మెల్యేలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాధానమిచ్చారు. పథకాలు అమలు నిరంతర ప్రక్రియని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు దక్కుతాయని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. నూతన పథకాల అమలుకు సంబంధించి మండల స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను తీర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నియోజకవర్గాల స్థాయిలో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి, తనను చేర్చాలని, దీంతో పథకాల అమలు తీరును తెలుసుకోవడానికి తనకు అవకాశముంటుందని మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులకు కోరారు. సర్వసన్నద్ధంగా వుండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ హెచ్చరించారు. మరో మీటింగ్ ద్వారా నూతన పథకాల అమలు పై కూలకషంగా చర్చిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల వారిగా టీములు ఏర్పాటు తో పాటు, గ్రామ సభల నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసుకున్నట్లు దానికి అనుగుణంగా ప్రభుత్వ పథకాల అమలు అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని మంత్రివర్యులకు తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా సరఫరాల అధికారి సురేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ మాణిక్యం ఈడీఎం సందీప్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అన్నారం షరీఫ్ దర్గాకు గిలాఫ్ సమర్పించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట జనవరి 15( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఈనెల 16,17వ తేదీలలో అన్నారం షరీఫ్ నందు దర్గా ఉత్సవాలు ఉన్న సందర్భంగా ముస్లిం మాత పెద్దల సమక్షంలో.నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వారి స్వగృహం నందు అన్నారం షరీఫ్ దర్గాకు గిలాఫ్ సమర్పించారు.

ఈ సందర్భంగా మత పెద్దలంతా పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు నియోజకవర్గ ప్రజలంతా అల్లా దీవెనలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎండి.పాషా,ఉమ్మడి జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి నహీముద్దీన్,పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయుడి రవీందర్ రెడ్డి,నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు బాణోత్ సరంగపాణి,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్,నెక్కొండా మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, అడ్వకేట్ కొమ్ము రమేష్,నర్సంపేట మండల మాజీ కొఆప్షన్ మెంబర్ ఎండి చాంద్ పాషా, టౌన్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.అబ్జల్ పాషా, ఖానాపురం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే. మస్తాన్, నల్లబెల్లి మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.. నన్ను సాబ్,ఎండి భోలె పాషా, నిజాం, ఖాదర్ ముస్తఫా, రాయాన్ రాజా,చాంద్ పాషా, సర్దార్, జావిద్, హరన్ రషీద్, రియాన్ రాజా తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో మన ఊరు-మన ఎమ్మెల్యే పోస్టర్ ఆవిష్కరణ

### గ్రామ స్థాయిలోనే ప్రజా సమస్యలు పరిష్కారం ఎమ్మెల్యే- బత్తుల లక్ష్మారెడ్డి

### మహాశివరాత్రి నుండి ఈశ్వర బంద్ పున: ప్రారంభం

తెలంగాణ పత్రిక,వేములపల్లి జనవరి 15:నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో గత దశాబ్దాల చరిత్ర గల శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం నందు ప్రత్యేక పూజలతో మన ఊరు–మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమ పోస్టర్స్ ను రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.మన ఊరు మన ఎమ్మెల్యే పోస్టర్ ఆవిష్కరణకు విచ్చేయుచున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే కు ఆమనగల్లు గ్రామ మాజీ,తాజా సర్పంచ్ వలంపట్ల ఝాన్సీ ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రామ ఎంట్రింగ్ నుండి రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని మహిళా కోలాటాలు డీజే పాటలతో ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే రాకతో గ్రామంలో జాతర సందడి నెలకొంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామానికి నేరుగా వచ్చి అక్కడి గ్రామస్థులు, కార్యకర్తలతో కలసి మాట్లాడే గ్రామంలోనే సమస్యలు పరిష్కారం.ప్రజా పాలన ద్వారా ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను అన్ని నేరుగా గ్రామాల్లోనే నిరుపేదలకు అందించడం జరుగుతుంది అన్నారు. ఉన్న కాంగ్రెస్ పార్టీలో కొంతమంది నాయకులు గ్రూపు రాజకీయాలకు ప్రోత్సహిస్తున్నారు వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మనం చేసే మంచి పనులను చూసే ప్రజలు గుర్తించి పది కాలాలపాటు మన వెంట ఉండేలా చూసుకోవాలి అన్నారు.గ్రామాల్లో గ్రూపు రాజకీయాలు పక్కనపెట్టి గ్రామ అభివృద్ధికి సహకరించి మిర్యాలగూడను రాష్ట్రానికే దిక్సూచిగా మార్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ స్కైలాబ్ నాయక్,శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పుట్టల సునీత–కృపయ్య వేములపల్లి మండల అధ్యక్షుడు మాలి కాంత రెడ్డి, ఆర్ రవీందర్ రెడ్డి,గడ్డం వేణుగోపాల్ రెడ్డి చిరుమర్రి కృష్ణయ్య రావు వెల్లారెడ్డి, నల్గొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోల పెద్ద సైదులు, యువ నాయకులు మెరుగు జాని, కోల సైదులు(మాజీ ఉపసర్పంచ్),మాజీ వార్డ్ నెంబర్ పటేల్ వెంకన్న,మాజీ ఎంపిటిసి వల్లంపట్ల అబ్రహం,గ్రామ శాఖ అధ్యక్షులు కోల మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మెరుగు అనిల్, మాజీ మండల యూత్ అధ్యక్షులు పెరుమళ్ళ నగేష్, ఎల్ సైదులు యాదవ్,లింగారెడ్డి వాకిటి.బిక్షం అవిరెండ్ల నవీన్ వలంపట్ల.కోటయ్య కుంచం వెంకటేష్ యాపెత్, మండల నాయకులు పిల్లల సందీప్ నాయుడు, పెరుమళ్ళ జోజి గంట నాగయ్య,పూజారి సతీష్,దేవాలయ శాఖ ఎండోమెంట్ అధికారులు,శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం చేసిన గ్రామ పార్టీ అధ్యక్షుడు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ సింగారం గ్రామంలో గూడూరు మల్లేశం అనారోగ్య కారణంగా బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి రాములు వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. మృతుడు మల్లేశం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మనో ధైర్యంతో ఉండాలని, కుటుంబానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

## మేట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏ సి బి దాడులు

### రూ 5 వేల లంచం తీసుకుంటూ ఏ సి బి కి చిక్కిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రవి.



కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 15.ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకె విష్ణు తన భూమి మార్ట్ గేజ్ కోసం ఇటీవల సబ్ రిజిస్ట్రార్ అసీఫొద్దీన్ ను సంప్రదించాడు.భూమి మార్టేజ్ చేసేందుకు 10 వేల రూపాయలు ఇవ్వాలని రవి డిమాండ్ చేయగా చివరకు రూ. 5000 ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది.ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రవికి 5000 రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని సబ్ రిజిస్టార్ అసీఫొద్దీన్, ఔట్సోర్సింగ్ ఉద్యోగి రవి తో డాక్యుమెంట్ రైటర్ రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏసీబీ అధికారులు. తెలిపారు..

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 15, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ సింగారం గ్రామంలో నత్తి మల్లేశం బుధవారం స్వర్గస్తులయ్యారు. స్వర్గస్తులైన మల్లేశం కుటుంబాన్ని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి తాను, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నర్సారెడ్డి వెంట ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏఎంసీ డైరెక్టర్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# దూసకల్ లో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

## విజేతలకు బహుమతులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

## క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులకు అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరోఫరూక్ నగర్ మండలంలోని దూసకల్ గ్రామంలో బుధవారం క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముగింపు వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసి అభినందించారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడల ప్రాముఖ్యత పెరుగుతున్నట్లు, మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీల ప్రపంచంలో రాణించేందుకు నేటి యువతకు ప్రత్యేకత అవసరమని చెప్పారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యానికి మేలు చేయడమే కాక, ప్రజలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంచుతాయని ఆయన వ్యాఖ్యానించారు.సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రామంలో క్రీడా పోటీలను నిర్వహించడం ఆదర్శనీయమని, టోర్నమెంట్ నిర్వాహకుల పనితీరును ఆయన ప్రశంసించారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, స్థానిక మాజీ



సర్పంచ్ మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు తాండ్ర వెంకట్ రెడ్డి, వీరేశం గుప్తా, నందారం అశోక్ యాదవ్, కుమార్, కావలి అశోక్, శివ తదితరులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# నిరుపేదలు వేసుకున్న గుడిసెలపై దౌర్జన్యానికి తెగబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట జనవరి 15( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట ఎన్టీఆర్ నగర్ లో దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వారి ఆధ్వర్యంలో చల్మాల గంగాధర్ కు సంబంధించిన భూమిలో ఇండ్లు లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలు 2021లో 120 మంది గుడిసెలు వేసుకున్నారు పోయిన వర్షకాలం వర్షాలు తీవ్రత ఉండటం మూలాన ఎన్టీఆర్ నగర్ ప్రజలను ప్రభుత్వం వారు సురక్షిత ప్రాంతాలు తరలించినారు ఆ క్రమంలో అక్కడ గుడిసెలు వేయబడ్డా వారందరూ సుఖము సురక్షిత ప్రాంతాలకు వెళ్ళినారు అక్కడ ఉ ఒడబడిన బైరి రాజు వేల్పుల శీను చిలువేరు కొమురయ్యలు ఆ గుడిసెల్లోకి తీసుకున్న కరెంటును పాతిక సర్వే కట్టెలను గుడిసెల మీద పారిధాలను తొలగించినారు మరి మొన్న అనగా 10/1/ 2025 నాడు నర్సంపేట ఆర్డీవో మరియు ఎమ్మార్వో మేము గుడిసెలు వేసుకున్న ప్రదేశాన్ని సందర్శించినారు అదే రోజు రాత్రి గుడిసెలోని జనం లేని సమయంలో బైరి భవాని బైరి రాజు వేల్పుల శీను వేల్పుల కన్నయ్య చిలువేరు కొమురయ్యలు ఆ ప్రాంతంలో నీళ్లు లేవు వర్షము లేదు కానే కావాలని వాగు నుండి నీళ్లు మోటార్ల సాయంతో మా గుడిసెల్లోకి మేము ఉండవలసిన ఇండ్ల ఉండకుండా నీళ్లు నింపినారు



అందులో నుంచి బియ్యము పప్పులు తినుబండ పదార్థాలు మంచాలు బట్టలు అన్ని తడిసిపోయినాయి ఇలాంటి వాళ్లపై 11 తారీఖు నాడు ఏసీపిఆఫీసులో కేసు పెట్టడం జరిగింది ఇలా దళితుల మీద దౌర్జన్యం చేస్తున్న పైన తెలిపిన ఐదుగురిని వారిపై క్రిమినల్ కేసు పెట్టాలని మా సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాపర్తి జగన్నాథం ఎండ యాకూబ్ పాషా అల్లం రాజక్క గండికోట సమ్మక్క రాపోలు వెంకన్న బాదావత్ సక్రు దామెర యెల్లబాయి మైసూర్ సరిత విజయ్ సామంతుల మౌనిక ఇరుకుల శీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రజలు అందుబాటులో ఉండాలి

## -ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన




పాలకుర్తి జనవరి 15(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం లో మండలప్రజా పరిషత్ కార్యాలయం లో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు గురించి, 16 వ తేది నుండి గ్రామాలలో పరిశీలన, చేయాలని మండల ప్రత్యేక అధికారిణి, వసంత ఆదేశించారు. రెవిన్యూ,వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామం వారిగా వెళ్లి పరిశీలన చేస్తారు, కావున గ్రామ ప్రజలు మీ గ్రామానికి వచ్చిన టీమ్ కి సహకరించాలి అని కోరారు.

# రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

## - మెప్మా సిబ్బందికి, వార్డు ఆఫీసర్లకు విధి విధానాలు వివరించిన మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 15 (తెలంగాణ పత్రిక):** రైతు భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు జారీకి ప్రభుత్వం సిద్ధంగా ఉ ందని... తగు విధివిధానాలను మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ వివరించారు. బుధవారం మెప్మా సిబ్బంది, వార్డు ఆఫీసర్లతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. రైతు భరోసా సహాయం ఎకరాకు 12 వేల చొప్పున ఇవ్వనున్నారని, భూ భారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందుతుందన్నారు. ఈనెల 26 నుండి అమలు చేయడం జరుగుతుందని.. డైరెక్ట్ గా సదరు రైతు ఖాతాల్లో




జమ చేయడం జరుగుతుందన్నారు. వార్డుల వారీగా సభలు నిర్వహించి లబ్ధిదారుల జాబితా ఎంపిక చేయాలని చెప్పారు. అదేవిధంగా ఆహార భద్రత కార్డుల జారీకి ప్రభుత్వం విధివిధానాలను సిద్ధం చేసిందన్నారు. సమగ్ర ఇంటింటా సర్వే ఆధారంగా.. ఆన్లైన్ వివరాల ప్రకారం రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి.. వార్డు సభల ద్వారా ఆమోదించిన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక్క ఆహార భద్రత కార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహార భద్రత కార్డులో సభ్యుల చేర్పులు.. తొలగింపులు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వార్డుల వారీగా సభలు నిర్వహించిన జాబితాను వివరించారు.

# సాగుబడి.. ఇప్పుడిదే ఒరవడి

వైరా :అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు చెందిన చివరి సంవత్సరం చదువుతున్న పలు జిల్లాలకు చెందిన విద్యార్థులు తమకు నిర్దేశించిన గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం(రావెప్)లో భాగంగా గ్రామాల్లోనే ఉంటూ రైతులతో మమేకవుతున్నారు. మూడేళ్లపాటు తరగతి గదుల్లో నేర్చుకున్న వ్యవసాయ పాఠాల అనుభవాలు క్షేత్రంలో ఎలా ఉ ంటాయో తెలుసుకునేందుకు పొలం బాట పట్టారు. కేవీకే శాస్త్రవేత్త జెస్సీ సునీత పర్యవేక్షణలో విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. వైరాలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల పర్యవేక్షణలో వంద రోజులపాటు పూర్తిగా గ్రామాల్లోనే ఉంటూ రైతులతో పొలం బాట పట్టి తమకు తెలిసింది నేర్పిస్తూ రైతుల నుంచి ఎన్నో అనుభవాలు నేర్చుకుంటున్నారు. వ్యవసాయ కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థినులు, విద్యార్థులు ఎంపిక చేసిన గ్రామాల్లో ఉంటున్నారు. వైరా మండలం గన్నవరం, వల్లాపురం, సోమవరం, కొణిజర్ల మండలం పల్లిపాడు, తల్లాడ మండలం కుర్నవల్లి, ముదిగొండ మండలం ముదిగొండ, వెంకటాపురం, రాఘవాపురం, మేడేపల్లి, సువర్ణాపురంలో ఒక్కో చోట ఐదుగురు విద్యార్థులుంటున్నారు. ఆయా గ్రామాల్లో చైతన్యంతమైన రైతులతో మమేకమయ్యేలా కేవీకే శాస్త్రవేత్తలు దిశానిర్దేశం చేశారు. వరి, మిరప, పత్తితోపాటు ఇతర పంటల్లో ఆది నుంచి తుది వరకు యాజమాన్య పద్ధతులను వీరు పరిశీలిస్తూ సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉంది. పంటకు పొలం సిద్ధం చేయడం, విత్తనాలు నాటి, మొలకెత్తడం, కాపు దశ, పంట చేతికొచ్చే తరుణం, ఆయా క్రమంలో వచ్చే చీడపీడలు ఇతర



ప్రతికూలతల నుంచి వాతావరణ విపత్కర పరిస్థితులను అంచనా వేసే క్రమంలో రైతులు ఏయే విధానాలు అవలంభిస్తారనే అంశాలను అంచనా వేయాల్సి ఉంటుంది. రైతుల అనుభవాలను జోడించుకుంటూ తరగతి గదుల్లో తమకు నేర్పిన విజ్ఞానాన్ని వారికి అందించాల్సి ఉంది. వంద రోజుల క్షేత్ర శిక్షణలో భాగంగా ప్రతి వారం వైరా కేవీకేలో సమీక్ష చేసి మరిన్ని వ్యవసాయ పద్ధతులు, అనుభవాలను మేళవింపు చేసి మరింత అవగాహన అందించే కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆగస్టు రెండో వారంలో మొదలైన క్షేత్ర పర్యటన ఈనెలాఖరుతో ముగియనుంది. వంద రోజుల పొలం బాట ఎంతో ఉపయోగపడింది. నాలుగేళ్ల చదువు పూర్తయ్యాక ఉన్నత చదువులు, ఉద్యోగాన్వేషణలో వ్యవసాయ సాగు అనుభవాలు ఎంతో ఉపయోగపడ్డాయి.

# నత్తనడకన..క్రమబద్ధీకరణ!

ఖమ్మం : జిల్లాలోని పంచాయతీలు, పుర, నగరపాలక సంస్థలు, స్తంభాద్రి పట్టణావృద్ధి సంస్థ పరిధిలో ఎల్ఆర్ఎస్(లేఅవుట్ క్రమబద్ధీకరణ) పథకానికి దరఖాస్తుదారుల నుంచి స్పందన నామమాత్రంగా ఉంది. సంబంధిత అధికారులు వాటిని పూర్తి చేసేందుకు మల్లగుల్లాలు పడుతున్నా.. నిర్దేశించిన లక్ష్యాలు సాధించే అవకాశం మాత్రం కన్పించడం లేదు. రోజువారీ లక్ష్యాలు నిర్దేశించడంతో సిబ్బంది స్థలాల వద్దకు పరుగెడుతున్నా ఆమేరకు దరఖాస్తుదారుల నుంచి స్పందన లేకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. జిల్లాలో ఎల్ఆర్ఎస్ పథకానికి 99,744 దరఖాస్తులు రాగా, అక్టోబరు ఆఖరు నాటికి కేవలం 11,282 దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తయ్యింది. క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసిన వారికి కష్టాలు తప్పడం లేదు. ఈ దరఖాస్తును కేటాయించిన అధికారులు స్థలాలను పరిశీలించిన అనంతరం వారికి సరైన సమాచారం ఇవ్వకపోవడం శాపంగా మారింది. ఆ తరువాత ఏం చేయాలో తెలియక దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఫీజు ఎంత చెల్లించాలి? వంటి విషయాలు తెలియక సతమతమవుతున్నారు. కొన్ని స్థలాలు వివిధ రకాల కారణాలతో నిషేధిత జాబితాలోకి వెళ్లడంతో వారికి ఏం చేయాలో అంతు చిక్కడం లేదు. ఎప్పటికప్పుడు దీనిపై ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నా వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా దరఖాస్తుల్లో కదలిక లేదనే వాదన వినిపిస్తోంది. పుర, నగరపాలక సంస్థ అధికారులతోపాటు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కలిసి స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి జియో ట్యాగింగ్ చేయాల్సి ఉంటుంది. మూడు శాఖల అధికారులు ఒకేసారి వెళ్లడం ఇబ్బందిగా మారింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న వివిధ శాఖల




సిబ్బంది, స్థల యజమాని రెవెన్యూ సిబ్బంది ఆ స్థలంపై వివాదాలు ఏమైనా ఉన్నాయా.. కేసులు ఉన్నాయా.. ప్రభుత్వానిదా.. ప్రైవేటుదా అనేది నిర్ధారిస్తారు. నీటిపారుదలశాఖ ఉ ద్యోగులు క్రమబద్ధీకరించే స్థలం చెరువులు, నీటిపారుదలశాఖ పరిధిలో ఉందా.. రహదారులు ఏమైనా ఉన్నాయా? అనే అంశాలను పరిశీలిస్తారు. స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) పరిధిలో దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసేందుకు పంచాయతీ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నాం. మూడు శాఖల అధికారులతో కలిసి సర్వే చేపట్టేందుకు సమావేశాలు జరిగాయి. ఈ నెలాఖరు నాటికి ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

# కొండంత అక్రమం! గోరంత స్వాధీనం?



కొత్తగూడెం:ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పడుతున్నాయి. ఏడాది పాటు జరిగిన పనులకు సంబంధించి నిర్వహించే సామాజిక తనిఖీలు తూతూమంత్రంగా సాగుతున్నాయి. తనిఖీ బృందాలు రూ.లక్షల్లో అవినీతి జరిగిందని నివేదికలు రూపొందిస్తుంటే.. వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు.. అవినీతి సొమ్ము రికవరీలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతూ అక్రమార్కులపై ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. సామాజిక తనిఖీలు చేపట్టడంలోనూ అవినీతిపరులకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా.. సామాజిక తనిఖీల్లో వెలికితీసే అక్రమాల విలువ కంటే సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలకే ఎక్కువ ఖర్చవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాదిలో జరిగిన ఉపాధి పనులపై గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి అక్రమాలను వెలికితీస్తారు. ఒక్కో మండలంలో ఎంతమొత్తం పక్కదారి పట్టిందో తనిఖీ బృందాలు ప్రాథమిక నివేదిక రూపొందిస్తాయి. కొన్ని మండలాల్లో ప్రాథమికంగా రూ.లక్షల్లో అవినీతి జరిగిందని గుర్తించినా రికవరీ విషయానికి వచ్చే సరికి రూ.వేలల్లో ఉండటం గమనార్హం. ఉ న్నతాధికారుల పునఃపరిశీలన తర్వాత మొత్తం విలువను పూర్తిగా తగ్గించేస్తున్నారు. కొందరు టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పెద్దమొత్తంలో అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలున్నా.. ఉన్నతాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే వాదనలు వ్యక్తమవుతున్నాయి. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ఉపాధి హామీ పథకం అక్రమాలకు అడ్డాగా మారింది. ఇటీవల జరిగిన 15వ సామాజిక తనిఖీలో పెద్దఎత్తున అవినీతి వెలుగుచూసింది. 24 గ్రామ పంచాయతీల్లో ఉపాధి, అటవీ, పంచాయతీరాజ్‌శాఖల్లో జరిగిన అవకతవకలకు సంబంధించి సిబ్బందికి రూ. 1,39,000 జరిమానా విధించటంతో పాటు రూ. 10,36,271 రికవరీ చేయాలని డీఆర్‌డీఓ శిరీష ఆదేశించారు. ఎక్కువగా డబుల్ జాబ్‌కార్డులు, బినామీ, విశ్రాంత ఉద్యోగుల పేర్లపై మస్టర్లు వేసి సొమ్ము కాజేసినట్లు గుర్తించారు. విలువ కంటే సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలకే ఎక్కువ ఖర్చవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాదిలో జరిగిన ఉ పాధి పనులపై గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి అక్రమాలను వెలికితీస్తారు. ఉపాధి హామీ పథకంలో లేబర్ పేమెంట్స్, మెటీరియల్ పేమెంట్స్ అనే రెండు రకాల నిధులుంటాయి. మెటీరియల్(కట్టడాలు, నిర్మాణాలు) కొలతల ప్రకారం ఉంటాయి. కట్టడాలు కంటికి, రికార్డుల ప్రకారం కనిపిస్తుండగా, లేబర్ పేమెంట్స్‌లో పెద్దమొత్తంలో అవకతవకలు జరిగే ఆస్కారముంది. దీనినే ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఆసరా చేసుకొని అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కూలీలు తక్కువగా హాజరైనా.. ఎక్కువగా నమోదుచేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దుర్వినియోగమైన సొమ్మును సామాజిక తనిఖీల ద్వారా స్వాధీనపరచుకుంటున్నాం. ఉపాధి హామీ నిధులు పక్కదారి పట్టించిన వారికి నోటీసులు అందిస్తున్నాం. అవినీతికి పాల్పడిన ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తున్నాం. నుంచి రావాల్సిన సొమ్ముకావటం లేదు.

# పోటీ ఏదైనా గురుకులాలదే హవా!



ఖమ్మం:క్రీడా సీజన్ ఊపందుకుంది. అండర్ 14, 17, 19 వయసులవారీగా ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా 46 క్రీడాంశాల్లో జిల్లా జట్లను సిద్ధం చేసి రాష్ట్ర పోటీలకు పంపే ప్రక్రియ జోరుగా సాగుతోంది. దశలవారీగా, అంశాలవారీగా ఎంపికల ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ఎక్కడ పోటీ నిర్వహించినా వందల సంఖ్యలో బాలబాలికలు వస్తున్నారు. బాలికల విభాగంలో 80 శాతం గురుకులాలకు చెందిన క్రీడాకారిణులే ఉంటున్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలోఅండర్-19 ఫుట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ జట్ల ఎంపికల్లో పోటీ పడేందుకు వందల సంఖ్యలో క్రీడాకారులు వచ్చారు. వీరిలో గురుకుల విద్యాలయాల నుంచి వచ్చిన క్రీడాకారులే అధికంగా ఉన్నారు. ఫుట్‌బాల్ మినహాయిస్తే ఇప్పటి వరకు జరిగిన అన్ని క్రీడాంశాల్లో వారి ప్రాతినిధ్యమే అధికంగా ఉంది. బాలికల గురుకులాల యాజమాన్యాలు చొరవ తీసుకుంటున్న క్రమంలోనే పోటీలు, ఎంపికలప్పుడు మైదానాలు కళకళలాడుతున్నాయని నిర్వాహక బాధ్యతలు చేపట్టినవారే అంగీకరిస్తున్నారు. ఎస్సీ గురుకులాల నుంచి ప్రాతినిధ్యం గణనీయంగా పెరగడం చెప్పుకోదగ్గ పరిణామం. వారిని ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల గురుకులాలు క్రీడారంగంపై దృష్టి పెడుతున్నాయి. అక్కడి పిల్లలు ఆరు నుంచి పదో తరగతి వరకు ఒకే చోట ఉంటారు. క్రమం తప్పకుండా సాధనలు చేస్తారు. వ్యక్తిగత క్రీడాంశమైనా, జట్టు అంశమైనా వారే రాణిస్తున్నారని అండర్-19 క్రీడల కార్యదర్శి మూసా కలీం అంటున్నారు. ఖమ్మం జిల్లాలో 13 ఎస్సీ గురుకులాలు ఉండగా ఇందులో పది బాలికలకు చెందినవి ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు బాలురు, నాలుగు బాలికల బడులు ఉన్నాయి.

## దళారీ వ్యవస్థకు 'ఐరిస్'తో అడ్డుకట్ట

కొత్తగూడెం: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దళారీ వ్యవస్థను కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా మొదటిసారి ఐరిస్ విధానాన్ని ఉపయోగించనున్నట్లు పౌరసరఫరాల సంస్థ అధికారులు చెబుతున్నారు. గతంలో ఆధార్ నంబర్, సంబంధిత రైతు సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ధాన్యం కొనేవారు. తాజాగా ఓటీపీతో పాటు ఐరిస్ (కనుపాపల స్కానింగ్) విధానం అమలు ద్వారా అక్రమాలకు ఆస్కారం ఉండబోదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. గతంలో రైతుల ఆధార్ నంబర్, బ్యాంకు ఖాతాను నమోదుచేస్తే వారి సెల్‌ఫోన్‌కు ఓటీపీ వచ్చేది. దానిద్వారా ధాన్యం కొనేవారు. ఈక్రమంలో రైతుల పేరిట వ్యాపారులు, దళారులు ధాన్యం విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఖమ్మం జిల్లాలో కొందరు దళారులు ఇతర ప్రాంతాల నుంచి ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి సొమ్ము చేసుకున్న ఘటనలు ఉన్నాయంటున్నారు. ఐరిస్ విధానాన్ని అమలుచేయటం ద్వారా ధాన్యం విక్రయించే రైతులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలకు రావాల్సి ఉంటుంది. ధాన్యం తూకం పూర్తయిన తర్వాత కేంద్రం నిర్వాహకులు సదరు రైతు 'ఐరిస్' తీసుకోనున్నారు. ఐరిస్ విధానం ద్వారా ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు కంటే ముందే సంబంధిత ఏఈఓలను కలిసి ఎవరి భూములు కౌలుకు తీసుకున్నారో వివరాలు నమోదు చేసుకోవాలని కౌలు రైతులకు అధికారులు సూచిస్తున్నారు.

# ప్రభుత్వం పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి

**- సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలని గూగుల్ మీట్ ద్వారా ఆదేశించిన జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ**








**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 15 (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జీ మంత్రి కొండా సురేఖ కలెక్టర్ ను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి సురేఖ సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి జనవరి 26 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు రాహుల్ రాజ్, వల్లూరు క్రాంతి, మిక్కిలినేని మను చౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల పై మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ భారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవల వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వుంటుందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పనిచేసినవారు లబ్దిదారులుగా గుర్తించబడతారని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి మార్గదర్శకాల అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఆయా జిల్లాల్లోని జాబ్ కార్డుల వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన పై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరి 26 నాటికి లబ్దిదారుల జాబితాను వెల్లడించే విధంగా సన్నద్ధంగా వుండాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలతో సంప్రదించి లబ్దిదారులు ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు. గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు 'వన్ రేషన్ %-% వన్ స్టేట్' గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూర కావాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. కొత్తగా అమలు చేయనున్న పథకాలకు సంబంధించి ఎమ్మెల్యేలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాధానమిచ్చారు. పథకాలు అమలు నిరంతర ప్రక్రియని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు దక్కుతాయని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. నూతన పథకాల అమలుకు సంబంధించి మండల స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను తీర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నియోజకవర్గాల స్థాయిలో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి, తనను చేర్చాలని, దీంతో పథకాల అమలు తీరును తెలుసుకోవడానికి తనకు అవకాశముంటుందని మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులకు కోరారు. సర్వసన్నద్ధంగా వుండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ హెచ్చరించారు. అతి త్వరలో మరో మీటింగ్ ద్వారా నూతన పథకాల అమలుపై కూలంకషంగా చర్చిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## అనధికారంగా విధులకు గైహాజరైన వైద్యాధికారులపై వేటు

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**తెలంగాణ పత్రిక, నల్లగొండ జనవరి 15**:అనధికారికంగా విధులకు గైహాజరైనందుకుగాను నల్గొండ జిల్లా, గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తాన్ని ఉద్యోగాల నుండి తొలగించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.ముందస్తు అనుమతి లేకుండా గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందరిని ఉద్యోగం నుంచి తొలగించడం , రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది.బుధవారం ఆమె గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో సహా ఎవరు విధులలో లేరు అందరూ విధులకు గైర్హాజరయ్యారు .ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ బాధ్యత లేకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం సోచనియమని కలెక్టర్ అన్నారు.కాగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెల్త్ అధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతర చోట పనిచేస్తున్నారు.కాంటాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్ శ్రీనివాస్, అటెండర్, అరుణ జ్యోతి, అటెండర్ ఎల్లమ్మ లను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం , వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని ,అందువల్లనే అందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం లేదా విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**






**తెలంగాణ పత్రిక,నల్గొండ జనవరి 15**:రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లపథకాల కింద పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికను చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, గుర్రంపోడు ఎంపీడీవో కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పై సమావేశం నిర్వహించారు.ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలని కలెక్టర్ అన్నారు .రైతు భరోసా కింద భూభారతి లోని డేటా మొత్తం మండల స్థాయిలో వ్యవసాయ అధికారి ,తహసీల్దారులకు హార్డ్ కాపీ ఇవ్వడం జరిగిందని, అలాగే వ్యవసాయేతర భూములు, పరిశ్రమలు ,లే-అవుట్లు, ఇండ్లు తదితర వివరాలన్నీ సంబంధిత శాఖల అధికారుల ద్వారా ముందే సేకరించి ఉంచడం జరిగిందని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి వీటిని పరిశీలించి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో వాటిని చదివి వినిపించి వాటిని తొలగించి, అర్హులైన వారి జాబితాను రూపొందించాలని చెప్పారు. అదే విధంగా రేషన్ కార్డుల జాబితాను గ్రామ సభలలో చదివి వినిపించాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే పది రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, అర్హత ఉన్న వారికి 26 న రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రాధాన్యత క్రమంలో గుర్తించిన లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో ఆమోదించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రెండు విడతల్లో 6000 చొప్పున 12000 ఇచ్చే విధంగా ప్రభుత్వ ఆదేశించడం జరిగిందని, జాబ్ కార్డు కలిగి ఉండి ఎలాంటి భూమి లేని ,గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధి హామీ కింద పని చేసిన కుటుంబం ఇందుకు అర్హులని తెలిపారు.ఈ నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వివాదాలకు అవకాశం ఇవ వద్దని ,పూర్తి పారదర్శకంగా గుర్తించాలని చెప్పారు.చండూరు ఆర్డీవో శ్రీదేవి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ ,ఎంపీడీవో తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పలు గ్రామాలలో మరణించిన కుటుంబాలను పరామర్శ

**- తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి**





**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**:పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వి రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గం ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన జిగజెర్ల సోమక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుమారులను పరామర్శించారు. అదేవిధంగా మేడవరపు వీర బ్రహ్మచారి మరణించగా వారికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.మరియు గోపాల గిరి గ్రామంలో ఇటీవల మరణించిన ధర్మారపు పెద్ద లక్ష్మీ భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చెర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి,రవీందర్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, దర్గయ్య పటేల్, వెంకట రెడ్డి,నరసింహారావు, ధర్మారపు మహేందర్, రామ్ రెడ్డి, ధర్మారపు నాగయ్య, అమిక్, ప్రవీణ్, యాకన్న, గజ్జి యాకన్న, బుచ్చిరెడ్డి,టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్,గోపాల గిరి గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ధర్మారం శ్రీను, యనమల శ్రీను, మహేందర్, సీనియర్ నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సోషల్ మీడియా నాయకులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా జాబితా తయారు చేయాలి

**-ఎంక్వయిరీ కి వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలిఎమ్మార్వో హరిబాబు**



**తెలంగాణ పత్రిక,నలగొండ జనవరి 15**:మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆదేశాల మేరకు జనవరి 16 నుండి 18 వరకు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బరోసా,రేషన్ కార్డులకు సంబందించిన పరిశీలన నిమిత్తం గురువారం నుండి ఆయా రెవిన్యూ గ్రామాల వారీగా టీములను ఏర్పాటు చేస్తూ షెడ్యూల్ ను విడుదల చేయడం జరిగినది. ఇట్టి వెరిఫికేషన్ కి సంబందించి అనగా 2025 జనవరి 15 నాడు రెవిన్యూ, పంచాయతీరాజ్ ,వ్యవసాయ శాఖ అధికారులతో స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేయటం జరిగినది, ఇట్టి సమావేశంలో మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాల మేరకు వివిద స్కీములకు సంబందించిన నిబందనల ప్రకారం గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన టీం లు పరిశీలన చేసి పూర్తి స్థాయిలో అర్హుల జాబితాను తయారు చేయవలసినదిగా ఆదేశించనైనది,మండల తహశీల్దారు హరిబాబు మాట్లాడుతూ గ్రామాలలో టీములు పర్యటించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఆయా పథకాలకు లబ్ధిచేజూరే విధముగా అర్హుల జాబితాను తయారు చేయాలని కోరినారు ఇట్టి విషయములో విధుల పట్ల నిర్లక్ష్యము చేసిన అధికారులపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని తహశీల్దారు హెచ్చరించారు.కావున ఆయా గ్రామాలకు సంబందించిన ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకొని అర్హులైన వారి జాబితాను తయారు చేయుటకు అధికారులకు తమ వంతు సహాయ సహకారాలు సంధించవలసినదిగా కోరారు.

## డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు ని కలిసిన నిర్మల్ జిల్లా సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 15:-** నిర్మల్ జిల్లా సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.అందుకు డీసీసీ అధ్యక్షులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను,అడ్డ శ్రీకాంత్ ,కొంతం గణేష్ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు ఓల్లెపు శివ భూపతి ఉపాధ్యక్షులు షకీల్ కోశాధికారి రియాన్



షరీఫ్ ,షేక్ రషీద్ ,బొంత చిన్న ఎల్లయ్య, భోజన్న, మారుతి, అలీమ్ ,నాజిల్ ,దండగుల రమేష్ , గంగాధర్ గంధం , షంషీర్ రాము, శ్రీను, ఎజాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- విజేతలకు బహుమతులు అందజేత**

**-డాక్టర్లు విజేందర్,ఝాన్సీ**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 15**:మిర్యాలగూడ పరిధిలోని వాటర్ ట్యాంక్ తండాలో మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.ధనవత్ రంగ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామస్థుల ఆనందానికి మరింత వన్నె తెచ్చింది.ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లోకేష్, పాల్మోనా లజి డాక్టర్ విజేందర్, చిన్నపిల్లల డాక్టర్ ఝాన్సీ హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగకు ప్రత్యేకమైన సంప్రదాయంలో భాగమైన ముగ్గుల పోటీలు యువతకు సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తుచేస్తూ,వారి సృజనాత్మకతకు ఉత్తేజాన్నిస్తాయని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో యువజన నాయకులు బాబు నాయక్ మౌళి



నవీన్ నాగేందర్ ప్రవీణ్ వాసు జాను సంతోష్ సంపత్ నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా అర్హులైన లబ్ధిదారులకు ఈనెల 26 నుండి పథకాలు అమలు

### భూమిలేని రైతు కూలీలకు భరోసా...16 నుండి 20 వరకు స్థాయిలో ఆమోదం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 15:**రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను మిర్యాలగూడ డివిజన్ లో పకడ్బందీగా అమలు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్.ఇందుకుగాను పక్కా ప్రణాళిక తో గ్రామాలకు అధికారులు పర్యవేక్షించి ఈ నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా పథకాల కు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం వంటివి పూర్తి చేయాలని చెప్పారు .ఈ పథకాల పకడ్బందీ అమలు కోసం నియోజకవర్గాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించడమే కాకుండా ,జిల్లా అధికారులు మండల స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిణ. ఈ నాలుగు ప్రాధాన్యత పథకాల అమలుకు సూచనలు ఇస్తూ ,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఈ పథకాలను అమలు చేస్తామన్నారు.రైతు భరోసా కి సంబంధించి భూభారతి పోర్టల్ నుండి పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్న వారి వివరాలన్నిటిని హార్డ్ కాపీలను మండల వ్యవసాయ అధికారికి డేటా ఇవ్వడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి ,తహసిల్దారులు బుధవారమే సంబంధిత డేటాను డౌన్లోడ్ చేసుకొని ఈనెల 16 నుండి 20 వరకు గ్రామాలలో సర్వే నంబరు వారిగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించే పనిని చేయాలని ఆదేశించారు .ఈ బృందంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేదా ఎవరైనా ఒక రెవెన్యూ అధికారి ఉండాలని , వీరు వ్యవసాయయోగ్యం కానీ భూములను కేటగిరి వారిగా నమోదు చేయాలని ,ఇందులో లే అవుట్లు, ప్లాట్లు, ఇండ్లు ,రాళ్లు రప్పలు, గుట్టలున్న భూములు, తదితర భూములను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గుర్తించి ప్రభుత్వం పంపించిన ప్రొఫార్మాలో నింపాలని ఆదేశించారు. దీనిని తహసిల్దారు, వ్యవసాయ అధికారి ధ్రువీకరించాలన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు గ్రామపంచాయతీ వారిగా గ్రామసభలు నిర్వహించి ఇలా గుర్తించిన వ్యవసాయానికి యోగ్యం కాని భూముల చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని ,అదే సమయంలో ఎప్పటికప్పుడు డేటాను ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈనెల 25న జిల్లా ఇన్చార్జి మంత్రితో అర్హుల జాబితా ఆమోదం తీసుకుని, ఈనెల 26 నుండి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 2023- 24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజులు పని చేసిన వారి జాబితా రాష్ట్రస్థాయి నుండి గ్రామసభల నిర్వహణలోపు వస్తుందని, ఆ జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించి ఆ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే పది రోజుల్లో పరిష్కరించాలని




ఆదేశించారు.నూతన రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులన్నింటిని గ్రామసభల్లో చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని, ఈనెల 26న కనీసం 10% నూతన రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుందని ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హత పొందిన ఆన్లైన్ డేటా జాబితాను రెండు రోజుల్లో సూపర్ చెక్ పూర్తి చేయాలని, అలాగే ఏదైనా గ్రామం, మండలానికి సంబంధించి బదిలాయించే దరఖాస్తులను సైతం ఈనెల 17 లోగా పూర్తి చేయాలని చెప్పారు. ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారుల జాబితాను ఆమోదించాలని,అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రితో జాబితాను ఆమోదించి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. మిర్యాలగూడ ఎమ్మార్వో హరిబాబు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఘనంగా మాయావతి 68వ. జన్మదిన వేడుకలు

**వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జనవరి. 15**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బిసి మరి గూడెం లో మాయావతి పుట్టినరోజు 68వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ. బీఎస్పీ వెంకటాపురం మండలం ఇన్చార్జి సువా. వెంకటేష్ మాయావతి పుట్టినరోజు స్వీట్లు మిఠాయిలు పంచారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు బీసీలు మైనార్టీలకు సట్ట సభల్లో తగిన ప్రాతినిధ్యం వారి ప్రయోజనాల కొరకు జాతీయ స్థాయికి పరిచయమైంది సమాజంలో 85% అభివృద్ధికి పాటుపడే నినాదంతో మొదలైంది ఉత్తరప్రదేశ్లో ప్రధానంగా షెడ్యూల్ కులాలు వెనకపడిన కులాలకు



ఆకట్టుకోగలిగింది బీసీలను ఏకం చేయడంలో రాష్ట్ర మొత్తంలో విస్తరించింది 1984లో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి డీఎస్పీ పార్టీని స్థాపించిన కాన్సిరాం ఎన్నో రాజకీయ సంఘటనలు ఎదుర్కొని అలహాబాద్ లోక్ సభ ఉప ఎన్నికల్లో విశేష ప్రచారం లభించింది అన్నారు

# యాత్రికుల బస్సుకి మంటలు కాలిబుడిదైన సామాగ్రి ఒకరి సజీవ దహనం

### మహా కుంభమేళకు వెళ్తున్న సందర్భంలో జరిగిన ఘటన
### స్థానిక ఎమ్మెల్యే బండి సంజయ్ లతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో తిరిగి ప్రయాణం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 15:-** మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ముధోల్ నియోజకవర్గం ప్రజలు సాధ్యమైనంత వరకు తీర్థయాత్రల విషయంలో ముందుంటారని చెప్పవచ్చు అలాంటిది



50 మందితో కలిసి వెళు తున్న బస్సు ఉత్తర ప్రదేశ్ లోని బృందావన్ ప్రాంతంలో అగ్ని కీలల మధ్య యాత్రికుల సామాగ్రి డబ్బు నగలు తోపాటు ఒకరి సజీవ దహనం ఘటన అత్యంత బాధాకరమైన విషయంగా చెప్పుకోవచ్చు. ఇదే విషయమై మంగళవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు నియోజకవర్గంలోని భైంసా, ముధోల్, కుబీర్ మండలాలకి చెందిన 50 మందితో బయలుదేరిన బస్సు ప్రాంతాలు రాష్ట్రాలు దాటి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చేరుకున్నప్పటికీ మరికొన్ని గంటల్లో తమ యాత్ర కి నిజమైన అర్థం దొరుకుతుందని భావించిన ఆ యాత్రికులకి మంగళవారం సాయంత్రం మరిచిపోలేని విషాద సంఘటనను మిగిల్చింది. కుబీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు సైతం అదే బస్సులో తీర్థయాత్రలకోసం బయలుదేరారు. స్థానికంగా బస్సును నిలిపి ఉంచిన తర్వాత అక్కడే ఉన్న కొన్ని ఆలయాల దర్శనాల కోసం యాత్రికులంతా వెళ్లిన సమయంలో 63 సంవత్సరాలు గల వ్యక్తి బస్సులోనే అనారోగ్య సమస్యల కారణంగా దేవదర్శనానికై వెళ్లలేదు. అదే సమయంలో బస్సులో ఒకసారిగా మంటలు చెలరేగి అందరూ చూస్తుండగానే అగ్నికీలల్లో పూర్తిగా ఖాళీ బూడిదయింది అందులోనే ఆ వ్యక్తి ఉండడం వల్ల సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. ఈ వార్త




కాస్త మిగిలిన యాత్రికుల ద్వారా వారి బంధువులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించడంతో బుధవారం తమ వారంతా ఎలా ఉన్నారో వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందుతున్నాయో అనే అయోమయంలో అప్పుడే ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పాటిల్ ఆయనతోపాటు బండి సంజయ్ మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం యాత్రికులను సురక్షితంగా తమ సొంత గ్రామాలకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరిన నేపథ్యంలో అనారోగ్య పరిస్థితులు ఉన్న వారికి మందులు ఒక్కొక్కరికి 1000 నుండి 2000 రూపాయల వరకు అందించి దారి పొడవునా ఆకలి వేసినప్పుడు తినేందుకు ఆహార పొట్లాలను అందించడంతోపాటు అన్ని విధాల అక్కడ ఉన్న ఆ జిల్లా కలెక్టర్ ఏర్పాట్లు చేశారని తెలిసింది. బుధవారం ఉదయం ఉత్తర ప్రదేశ్ కి చెందిన కలెక్టర్ నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో ఫోన్లో మాట్లాడి జరిగిన విషయాన్ని తెలిపినట్లు పోలీసులు సైతం తెలిపారు యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగం తరపున జిల్లా ఎస్పీ జానకి షర్మిల సైతం కోరారు దీంతో బుధవారం ఉదయం తిరిగి మిగిలిన యాత్రికలంతా స్వస్థలానికి చేరుకునేందుకు ఏర్పాటు చేసిన వాహనాల్లో తిరుగు ప్రయాణమయ్యారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో తమకు అండగా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే రామారావు పాటిల్ తో పాటు, రాష్ట్ర ప్రభుత్వానికి అక్కడి అధికారులకు రుణపడి ఉంటామని యాత్రికులు తెలిపినట్లు సమాచారం.

# సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా-ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన దేవోజీ భూమేష్ ఎంపీటీసీ బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ కనుమ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపిన రైతన్నలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 15:- నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో బుధవారం ముధోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్ నివాసంలో రైతులు మరియు దేవోజీ భూమేష్ ఎంపీటీసీ బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతులు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు తీస్కవెళ్లారు. ముధోల్ నుండి పొలాలకు వెళ్లే ఖర్భాల దారిలో వంతెన లేక రైతులు పంటలకు సరైన సమయంలో ఎరువులు తీసుకెళ్ల లేక యంత్రాలతో పంట కొత చేయలేక కోసిన పంట ఇంటికి రవాణా చేయలేక నష్టపోతున్నామని పేర్కొన్నారు. గతంలో వాగులో ఎన్నో ప్రమాదాలు



జరిగిన ఘటన లు చోటుచేసుకుందని వెల్లడించారు. పంట పోలలా కు వేల్లాలంటే వాగు దాటివెళ్లాల్సిందే కాబట్టి వంతెన నిర్మాణనానికి నిధులు మంజూరు చేయించాలని రైతులు ఎమ్మెల్యే ను కోరారు. దీంతో ఏమేల్యే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయిస్తాను అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవోజీ భూమేష్ ఎంపీటీసీ బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్, బీజేపీ నాయకులు తాటివార్ రమేష్,రైతులు ఉన్నారు.

# జోగన్ పల్లి ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ విజేత గౌడ్స్ యూత్ టీం

**కోరుట్ల, జనవరి 15(తెలంగాణ పత్రిక )**కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోరుట్ల పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా గౌడ్స్ నిలిచింది.టోర్నమెంట్ లో మొత్తం గ్రామం నుండి ఐదు టీం లో బరిలో దిగగా ఫైనల్ మ్యాచ్ లో అంబేద్కర్ యూత్ టీం పైన గౌడ్స్ యూత్ టీం గెలిచి విజేతగా నిలువగా,రన్నర్ అప్ గా అంబేద్కర్ యూత్ టీం గా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి,విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ యువకులు అన్నీ రంగాల్లో రాణిస్తూ, క్రీడల్లో కూడా ముందుండాలని అన్నారు. గ్రామ యువకులు మాట్లాడుతూ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కోరుట్ల పట్టణ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలు రాజ్ కుమార్,మాజీ కోరుట్ల నియోజక



వర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,మాజీ కోరుట్ల మండల యూత్ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోరుట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బిట్కూ సహదేవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం నారాయణ, ఇంద్రాల అశోక్,ఎల్పుల అంబేద్కర్,నక్క నర్సయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

### - అధికారులను సమన్వయంతో పని చేయాలని ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 15 (తెలంగాణ పత్రిక):** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా స్థాయి సన్నాహక సమావేశం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ దిశా నిర్దేశం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు జారి మరియు ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారమే అందివ్వాలని సూచించారు. ముందుగా వీటికి క్షేత్రస్థాయిలో అవసరమైన బృందాల ఏర్పాటు ప్రక్రియ... ఏ రోజుకారోజు చేసే పని ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళాలని సూచించారు. ఎంపిక చేసిన సిబ్బంది గ్రామాల్లో మరియు మున్సిపాలిటీలలో ఫిల్డ్ వెరిఫికేషన్ అత్యంత పారదర్శకంగా మరియు వేగంగా నిర్వహించాలని... ఫిల్డ్ వెరిఫికేషన్ పూర్తయిన తరువాత



లబ్దిదారుల ముసాయిదా జాబితను తయారు చెయ్యాలన్నారు. అనంతరం గ్రామాల్లో మరియు మున్సిపాలిటీ లలో ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమక్షంలో సభలు నిర్వహించి లబ్దిదారుల జాబిత మరియు ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి చర్చించాలని.యుదు పూర్తి సమాచారాన్ని కంప్యూటరీకరణ చెయ్యాలని సూచించారు. అనంతరం జిల్లా మంత్రుల సమక్షంలో ఆయా జాబితాను ఆమోదించుకుని గణతంత్ర దినోత్సవం నాడు లబ్దిదారులకు పత్రాలు పంపిణి ఉంటుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ గ్రామ స్థాయిలో బృందాలకు పర్యవేక్షణ చెయ్యాల్సిందిగా ఎంపిడిఓ మరియు తహసీల్దార్ లకు తెలిపారు. ఆయా మండలంలోని పుర్తి బాధ్యత మండల ప్రత్యేక అదికారులదేననీ.. సిబ్బందికి గాని ఇతర అధికారులకు ఎక్కడ ఎలాంటి సందేహాలు ఎదురైన వెంటనే ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుని పేరు మిస్ కాకుండా పని చేయ్యాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డిఓలు సదానందం, చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, డిసిఎస్ఓ తనూజ, డిఏఓ రాధిక, హౌసింగ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దామోదర్ రాం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పనిచేస్తున్న 11 మంది ఏ.యస్.ఐలకు, యస్.ఐ లుగా పదోన్నతి

### పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి
### పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి
### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)

**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 15:**పదోన్నతి పొందిన యస్.ఐ లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో 11 మంది ఏ.యస్.ఐలకు, యస్.ఐ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ స్టార్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు.



పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్,సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లుని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

### సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 15(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క్ ని కలిసి పూల బోకే, శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు. ఈ కార్యక్రమం లో అంతోటి పాల్ సీనియర్ కాంగ్రెస్ లీడర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు అంతోటి రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులో బీఆర్ఎస్ నేతల అరెస్ట్, విడుదలఆర్మూర్,

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 15**ఎన్నికల హామీలను అమలు చేయకుండా మోసగిస్తున్న స్థానిక బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నియోజకవర్గానికి రావద్దు అంటూ ఎవరో వేసిన పోస్టర్లకు అన్యాయంగా బాధ్యులను చేస్తూ అక్రమ కేసు పెట్టి పోలీసులు అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులు రాము, విజయ్ లను విడుదల చేశారు.



# పండగ పూట విషాదఛాయలు

### గాలిపటం ఎగురవేస్తూ దాబా పై నుండి పడి బాలుని మృతి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 15:-** నిర్మల్ జిల్లా కేంద్రంలో బుధవారం పండుగ పూట ఓ ఇంట్లో విషాదం నెలకొంది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాత కూరగాయల మార్కెట్ ప్రాంతంలో హుజీబ్ (14) బాలుడు గాలిపటం ఎగురవేస్తూ గమనించకుండా డాబాపై నుంచి కింద పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలైన బాలున్ని స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు తీవ్రంగా గాయపడిన అబ్బాయి మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 15 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** బుధవారం, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు తదితర అధికారులతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) విధివిధానాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16(రేపటి) నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

**రైతు భరోసా పథకం**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల వ్యాపులను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**కొత్త రేషన్ కార్డులు**

కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు,




దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

# జనవరి 26న నుండి ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**- మఠంపల్లి తహసిల్దార్ మంగ**



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి 15జనవరి 26** నుండి ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తాసిల్దార్ మంగ తెలిపారు .మఠంపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మార్వో మంగ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా నాలుగు పథకాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి నాలుగు అందులోకి రానున్నాయని ఒకటి ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు మండల పరిధిలో కొన్ని వేలలో దరఖాస్తులు వచ్చాయని అందులో అరులైన వారిని అనగా మొదటి విడతగా వికలాంగులకు భర్త చనిపోయిన మహిళలను ఎంపిక చేస్తారనీ ఈ ఎంపిక ఈనెల 16వ తేదీ నుంచి గ్రామపంచాయతీలో గ్రామ సభ ద్వారా ఎన్నిక చేస్తారు. ఈ ఎన్నికను గ్రామ పంచాయత్ సెక్రెటరీ ఎంపీడీవో ఆధ్వర్యంలో సెలక్షన్ ఉంటుందని రెండవది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూములు లేని రైతులకు 12000 ఇచ్చే పథకం ఈ పథకం నెల 16 తారీకు నుంచి 20 తారీకు లోపు రెవిన్యూ అధికారి మరియు అగ్రికల్చర్ సెక్షన్ ఆఫీసర్ ఇద్దరు కలిసి గ్రామాలలో తిరిగి లబ్ధిదారులను ఎన్నిక చేస్తారు. లబ్ధిదారులు ఉపాధి హామీ పథకం ద్వారా 2023 నుండి 2024 వరకు రెగ్యులర్ గా 20 రోజులు పని దినాలు చేసి ఉండాలి వారికి ఉపాధి హామీ జాబ్ కార్డు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మూడవది రైతు భరోసా ధరణిలో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తుంది ప్రభుత్వం చెప్పిన వివరాలు ప్రకారం లేఅవుట్లకి నాలా కలెక్షన్ అప్లై చేసుకున్న వాళ్ళకి మైనింగ్ భూములకి డిటిసిపి లేఅవుట్లకి రైతు భరోసా వర్తించదని చెప్పారు. ఈ రైతు భరోసా పథకం 16 తారీకునుంచి 20 తారీకు వరకు నాలుగు రోజులు గ్రామసభలు జరుగుతుంది అందులో వ్యవసాయానికి ఆమోద యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుంది .నాల్గవది కొత్త రేషన్ కార్డులు సమగ్ర ఇంటి సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డు అప్లై చేస్తున్న వాళ్లకి కొత్తగా పేరు చేర్చుకునే వాటికి కొత్త రేషన్ కార్డులు ఇస్తారు. ఈ పథకం



నెల 20 తారీకు నుంచి 24 తారీకు వరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తారు మొత్తానికి రేషన్ కార్డ్ అప్లై చేసుకున్న వాళ్లు మండలం మొత్తం మీద సుమారు 12,000 మంది వరకు ఉండొచ్చని ప్రభుత్వం అంచనా వేస్తుంది మఠంపల్లి మండలానికి 7500 మంది అప్లై చేసుకున్నారు. వీరందరికీ త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు అందరు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ మంగ, ఆర్ ఐ,ఏ డి ఏ రవి నాయక్, ఎంపీడీఓ శ్రీనివాస్ ఏ ఒ శ్రీనివాస్,ఉపాధి హామీ సిబ్బంది ఏ పి ఓ ఉమా, టెక్నీకల్ అసిస్టెంట్ లు నరసింహ, బుంగయ్య, సక్రు నాయక్, పీల్డ్ అసిస్టెంట్ లు,గ్రామ పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# మోది హై తో ముంకిన్ హై

**కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 15.** ఇందూరు రైతుల పక్షాన వారి కోరిక మేరకు పసుపుబోర్డు ప్రకటించిన మన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ ,కు వర్చువల్ గా పసుపు బోర్డు కార్యాలయంను ప్రారంభించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు ,రైతులకి ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించి మాట తప్పక మడమ తిప్పకుండా జాతీయ పసుపుబోర్డ్ ను తెచ్చిన మన ఇందూరు పార్లమెంట్ సభ్యులు, ధర్మపురి అర్వింద్ కు ప్రత్యేక ధన్యవాదాలు,అలాగే జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమితులైన పల్లె గంగారెడ్డి, కి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్.



# నూతన ఎస్ ఐ ని కలిసిన ముదిరాజ్ మండల అధ్యక్షులు

**తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం. జనవరి 15.** నూతనంగా చందుర్తి మండలం లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అంజయ్య ను, చందుర్తి మండలం ముదిరాజ్ అధ్యక్షులు తుపాకుల రవి మర్యాద పూర్వకంగా కలిసాడు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ,శాంతి భద్రతలను కాపాడుటకు మావంతు సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ న్యాయమైన, ధర్మమైన సామాజిక ఉద్యమం

**రామవరం, మాదిగ సంక్షేమ సంఘం లో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు.**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 15 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం పట్టణంలో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సంపూర్ణ మద్దతు ప్రకటించిన పలు సంఘాలు. ప్రముఖ విద్యావేత్త, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి అధ్యక్షతన రామవరం మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన “రౌండ్ టేబుల్ సమావేశం” లో పాల్గొన్న ప్రజాస్వామ్యిక, అభ్యుదయ, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోరుతూ దండోరా పేరుతో ముప్పై ఏండ్లుగా, చేస్తున్న ఉద్యమం, న్యాయమైన, ధర్మమైన, రాజ్యాంగ బద్ధ, శాంతియుత పోరాటం అని, ఇది పలు కుల సంఘాల ఏర్పాటు తో పాటు ఆయా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిందని, అంతే కాకుండా గుండెజబ్బుల పిల్లల కోసం, వికలాంగుల హక్కుల కోసం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట పునరుద్ధరణ కోసం, సమాజంలో ఉన్న పలు బహుజనుల హితం కోసం ఎన్నో పోరాటాలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలతో పాటు అందరి హృదయాలను కదిలించిందని, అందుకే అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చామని, విషయంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని ఈ ఉద్యమానికి ముగింపు పలకాలని అభిప్రాయ పడుతూ, ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో తలపెట్టిన వేల గొంతులు - లక్ష డప్పుల సాంస్కృతిక కార్యక్రమానికి మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంఘాల జాతీయ నాయకులు తూముల శ్రీనివాస్, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు, యువ న్యాయవాది బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సంకుబాపన అనుదీప్ , మైనారిటీ నాయకులు షబ్బీర్, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దూడల బుచ్చయ్య, గిరిజన సంఘం నాయకులు బాణోత్ బిక్కులాల్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు



కొయ్యడ వెంకటేశ్వర్లు, తొలి తరం దండోరా ఉద్యమ రథసారథి చాట్ల హనుమంతరావు, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మోదుగు జోగారావు, మాదిగ ఐక్య వేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్, తెలంగాణ ఉద్యమకారులు, మాదిగ కళా మండలి రాష్ట్ర కార్యదర్శి సిద్దెల హుస్సేన్, గాయకులు చర్ల నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమ నేత గూడెల్లి యాకయ్య, మాల సంఘం నాయకులు బాలకృష్ణ, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్, సలిగంటి బాబు, రామవరం పరిరక్షణ సభ్యులు ముస్తఫా, మైనార్టీ సంఘం నాయకులు షబ్బీర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డప్పు కుమార్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, సావటి స్వామి, కొత్తూరు మదనయ్య, కూరగాయల శ్రీనివాస్, చెనిగారపు కుమారస్వామి, మల్లారపు కొమరయ్య,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొప్పుల రమేష్, బొంకూరి పోశం, శనిగారపు కుమార్, చాట్ల రామారావు, పెరిక కిరణ్, ఇల్లందుల పోచయ్య, సమ్మన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజశేఖర్, హరిబాబు, మిరియాల వెంకటేశ్వర్లు, మద్దికుంట గణేష్,డప్పు కళాకారులు చర్ల కుమార్, శంకర్ ,దాసరపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాక స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేత రాజు లెవెన్ టీం

**మందమర్రి టౌన్ జనవరి 15 (తెలంగాణ పత్రిక)** విజేతలకు ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా కప్ బహుకరణ సోషల్ మీడియా వారియర్స్ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోదివంగత నేత స్వర్గీయ కాకా వెంకటస్వామి స్మారకార్థం మందమర్రి సోషల్ మీడియా వారియర్స్ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాకా స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది. జనవరి 10 వ తేదీ న పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగింది. క్రీడలను ప్రోత్సహించడంలో ముందు ఉండే గడ్డం వంశీకృష్ణ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది. క్రికెట్ టోర్నమెంట్ లో 8 టీములు పాల్గొనగ చివరికి రెండు టీములు ఫైనల్ మ్యాచ్ కి చేరుకున్నాయి. జనవరి 15 తేదీ బుధవారం రోజున నిర్వహించిన కాకా స్మారక క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో తలపడిన రాజు 11 టీం నిఖిల్ 11 టీం హోరాహోరీ పోరు సాగించారు. నిఖిల్ 11 టీం మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లకి 91 పరుగులు చేయగా రాజు 11 టీం 10 ఓవర్లలో 94 పరుగులు చేసి గెలుపొందారు. చివరికి రాజు 11 టీం విజేతగా నిలిచారు. గెలిచిన రాజు 11 టీం కి మందమర్రి ఎస్సై రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి లక్ష్మణ్ మంద తిరుమలరెడ్డి గుడ్ల రమేష్ శ్రీశైలం చేతుల మీదుగా కప్ ను బహుకరించడం జరిగింది. అందరికీ కన్సలేషన్ బహుమతులను అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులకు అభినందనలు తెలియజేశారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా ఇలాంటి క్రీడలలో పాల్గొనేలా చేశారని ఇలాంటి కార్యక్రమాలను ఇంకా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వారియర్స్ యూత్




కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శంకర్ గారు రాచర్ల గణేష్ సట్లసంతోష్ గోపిశెట్టి వీరన్న తూముల శ్రీనివాస్ రాయబారం కిరణ్ ఎర్ర రాజు మాడారపు శేఖర్ రాజేష్. జావిద్ ఇషాక్ సూరజ్ వంశీ సాత్విక్ అజయ్ అయాన్ శంకర్ శివరామకృష్ణ పసునిటి రాము. సారంగం విద్యాసాగర్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి సన్మానం

**- సన్మానించిన పిఆర్టియు ఎమ్మెల్సి అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డి**

**కుకునూరుపల్లి, జనవరి 15,(తెలంగాణ పత్రిక):** గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలో పదవి విరమణ పొందిన కర్రోళ్ల బాలమల్లయ్య అనే రిటైర్డ్ ఉపాధ్యాయున్ని బుధవారం పిఆర్టియు ఎమ్మెల్సీ అభ్యర్థి వంగా రవీందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు కూరెల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజి రెడ్డి, కిషన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పిఆర్టియు సంఘం నాయకులు, కిష్టాపూర్ గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతులు అందజేత

మల్లాపూర్ జనవరి 15 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో గ్రామస్థాయి బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 24 జట్లు పాల్గొనగా బుధవారం ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించగా గోపిడి రవి ,వీరేంద్ర చారి విజేతలుగా సిరిపూర్ వసంత్ , సాతర్ల రాజమౌళి లు రన్నరప్ గా నిలిచారు. వారికి స్థానిక ఎస్సై కే రాజు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డిలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ చిప్ప అంజి,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ,లీడర్స్ మల్లయ్య , రవీందర్, సత్యం, రాజాం , యూత్ సభ్యులు సిరిపురం వినోద్ , అందే సన్నీ , చిప్ప అంజి , కొండవత్తిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

